TGTEL/25/A0880

# నమస్తే భారత్

తెలుగు దినపత్రిక

NAMASTHE BHARAT TELUGU DAILY

మల్కాజిగిరి | సంపుటి : 01 | సంచిక : 163 | సోమవారం, మే 18, 2026, | పేజీలు - 08 | వెల : 4/-

న్యాయమిత్ర న్యూస్ దినపత్రిక

నమస్తే భారత్ తెలుగు దినపత్రిక NAMASTHE BHARAT TELUGU DAILY

మన సమాజంలో జరుగుతున్న న్యాయపరమైన, చట్టపరమైన మరియు సామాజిక సమస్యలపై సందేహాలు మరియు పరిష్కారం కొరకు ఒక నిబద్ధతతో కూడిన సంబంధిత సమస్యలకు అనుభవజ్ఞులైన న్యాయనిపుణుల సహకారంతో పరిష్కార వేధికగా నమస్తే భారత్ మరియు న్యాయమిత్ర వేదికగా నిలుస్తుంది. అలాగే ప్రభుత్వ విభాగంలో నేలకొనియున్న అన్ని సమస్యలకు పరిష్కార మార్గం చూపుతుంది. మీకు మరియు మీ చుట్టు పక్కల వారి హక్కుల ఉల్లంఘనను, మీకు జరిగిన అన్యాయం గురించి ఫిర్యాదులను మరియు వాటికీ సంబందిచిన సమాచారని, సాక్షాలతో మాకు తెలియపరచగలరు

- ఎడిటర్ డెస్క్ - 94906 17666

## ప్రధాని మోదీకి స్వీడన్ అత్యున్నత పురస్కారం..

**ఢిల్లీ :** భారత ప్రధాని నరేంద్ర మోదీకి స్వీడన్ దేశ అత్యున్నత పురస్కారం "రాయల్ ఆర్డర్ ఆఫ్ పోలార్ స్టార్, కమాండర్ గ్రాండ్ క్రాస్" తో సత్కరించింది. ఏ దేశాధినేతకైనా లభించే అత్యున్నత గౌరవాలలో ఇది ఒకటిగా పరిగణించబడుతుంది. ఇది ప్రధాని మోదీకి లభించిన 31వ అంతర్జాతీయ పురస్కారం కావడం విశేషం. దీనితో భారతదేశానికి మరో ఘనత లభించినట్లయింది.రెండు రోజుల పర్యటన నిమిత్తం ప్రధాని మోదీ ఆదివారం స్వీడన్ కు చేరుకున్నారు. ఆయన విమానం యూరోపియన్ గగనతలంలోకి ప్రవేశించగానే స్వీడిష్ వైమానిక దళానికి చెందిన జెట్ లు ఎస్కార్ట్ చేశాయి. గోథెన్ బర్గ్ విమానాశ్రయంలో మోదీకి ఆయన స్వీడిష్ కౌంటర్‌పార్ట్ ఉల్ఫ్ క్రిస్టర్సన్ స్వయంగా స్వాగతం పలికారు. ఈ ఘన స్వాగతం



ఇరు దేశాల మధ్య బలమైన బంధాన్ని ప్రతిబింబించింది. గోథెన్ బర్గ్ లో ప్రధాని క్రిస్టర్ సన్ తో మోదీ విస్తృత స్థాయి చర్చలు జరిపారు. ఈ సమావేశంలో వాణిజ్యం, సాంకేతికత, రక్షణతో పాటు ఇతర కీలక రంగాలపై దృష్టి సారించి, ఇరు దేశాల ద్వైపాక్షిక సంబంధాలను పూర్తి స్థాయిలో సమీక్షించారు. భారత్-నార్డిక్ సమ్మిట్ కోసం ప్రధాని మోదీ 2018లో స్వీడన్‌ను ఇదివరకే సందర్శించారు. అది ఇరు దేశాల సంబంధాలకు మరింత ఊతమిచ్చింది.హరిత పరివర్తన, కృత్రిమ మేధ నూతన సాంకేతికతలు, స్టార్టప్‌లు, పటిష్టమైన సరఫరా గొలుసులు, రక్షణ, అంతరిక్షం, వాతావరణ మార్పులతో పాటు ప్రజల మధ్య సంబంధాలను బలోపేతం చేసుకోవాలని ఇరువురు నాయకుల చర్చలలో ప్రధానంగా నొక్కి చెప్పారు. ఈ రంగాలలో సహకారం భారతదేశం-స్వీడన్ భాగస్వామ్యాన్ని మరింత పటిష్టం చేస్తుందని వారు అభిప్రాయపడ్డారు.ద్వైపాక్షిక వాణిజ్యాన్ని మరింత పెంచేందుకు కొత్త మార్గాలను అన్వేషించారు.

## కేరళంలో పార్టీ విస్తరణకు విజయ్ టీవీకే సన్నాహకాలు



**తిరువనంతపురం:** తొలి ఎన్నికల్లోనే తమిళనాట తిరుగులేని అదరణతో అతిపెద్ద పార్టీగా నిలిచి అధికారంలోకి వచ్చిన విజయ్ సారథ్యంలోని టీవీకే పొరుగున ఉన్న కేరళం రాజకీయ విస్తరణకు పావులు కదుపుతోంది. ఇందులో భాగంగా కేరళంలోని విజయ్ అభిమానులు పలువురు పాలక్కాడ్‌లో ఆదివారంనాడు సమావేశమయ్యారు. గత వారంలోనూ విజయ్ ఫ్యాన్స్ కొందరు కేరళంలో టీవీకే విభాగాన్ని ఏర్పాటు చేసేందుకు వయనాడ్‌లో ప్రయత్నాలు ప్రారంభించారు.టీవీకే అధ్యక్షుడు విజయ్ 2024లో పార్టీని ఏర్పాటు చేసినప్పటి నుంచి ఆయన అభిమానులు కేరళలో పార్టీ విభాగాన్ని ఏర్పాటు చేసేందుకు ప్రయత్నాలు సాగిస్తున్నారు. ఇటీవల తమిళనాడులో పార్టీ అనూహ్యంగా 108 స్థానాల్లో గెలిచి అతిపెద్ద పార్టీగా నిలవడంతో ఆ ప్రయత్నాలు మరింత ఊపందుకున్నాయి.కేరళలో 'విజయ్ మక్కల్ ఇయక్కం' బ్యానర్ కింద ఆయనకు వేలాది మంది అభిమానులు ఉన్నారు. తమిళనాడు ముఖ్యమంత్రిగా విజయ్ ప్రమాణస్వీకారం సందర్భంగా కేరళలోని పలు చోట్ల విజయ్ అభిమానులు సంబరాలు సైతం జరుపుకున్నారు.కాగా, అదివారంనాడు పాలక్కాడులో జరిగిన సమావేశంలో పాల్గొన్న వారిలో ఎక్కువ మంది యువతీయువకులే కావడం, పలువురు ఐటీ నిపుణులు సైతం ఉండటం విశేషం. 'మై టీవీకే' యాప్ ద్వారా ఇప్పటికే సభ్యత్వ నమోదు కూడా వీరు వేగంగా జరుపుతున్నట్టు చెబుతున్నారు. కేరళలో బూత్ లెవెల్ నుంచి పార్టీ కార్యక్రమాలను వ్యక్తంచేశారు.

## సర్‌పై కాంగ్రెస్, బీఆర్ఎస్ రాజకీయం చేస్తున్నాయి.. కిషన్‌రెడ్డి ధ్వజం

**హైదరాబాద్, మే 17 :** సర్ పై కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతలు రాజకీయం చేస్తున్నారని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒక్కరికి ఒక్క ఓటు ఒక్క దగ్గర మాత్రమే ఉండాలని చెప్పుకొచ్చారు. ప్రింటింగ్ ఎర్రర్ కారణంగా ఒక్కొక్కరి ఓటు పది ప్రాంతాల్లో చూపిస్తోందని తెలిపారు. ఈరోజు (ఆదివారం) హైదరాబాద్‌లోని బీజేపీ ప్రధాన కార్యాలయంలో మీడియాతో కిషన్‌రెడ్డి మాట్లాడారు. తెలంగాణలో సర్ షెడ్యూల్ వచ్చిందని ప్రస్తావించారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీని తాము తప్పుపట్టడం లేదని అన్నారు. ఓటర్ లిస్టు సరిదిద్దడంలో అందరి బాధ్యత ఉందని తెలిపారు. ఒక్కో పోలింగ్ బూత్ లెవెల్ ఆఫీసర్ ఒక్కో ఇంటికి మూడుసార్లు వెళ్తారని చెప్పారు. ఉద్యోగులపై నమ్మకం లేదు..రేవంత్‌రెడ్డికి రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులపై నమ్మకం లేదని కిషన్‌రెడ్డి అన్నారు. ముస్లింల మీటింగ్‌కి వెళ్లి.. మీరంతా ముందుకు రావాలని సీఎంగా ఉండి రేవంత్‌రెడ్డి



రెచ్చగొడుతున్నారని విమర్శించారు. సర్ చేసేది కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులేనని.. బీజేపీ కార్యకర్తలు కాదని స్పష్టం చేశారు. సర్‌లో కుట్ర జరుగుతోందని బీఆర్ఎస్ నేతలు ఎలా మాట్లాడుతున్నారని ప్రశ్నించారు. సర్‌లో ఎక్కడ కుట్ర జరుగుతుందో కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతలు చెప్పాలని నిలదీశారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ బాధ్యతారహితంగా మాట్లాడుతున్నాయని ఆగ్రహించారు. కేరళం, తమిళనాడులో బీజేపీ గెలవలేదు కాబట్టి అక్కడ సర్ బాగా జరిగిందని అంటున్నారని తెలిపారు. పశ్చిమ బెంగాల్‌లో బీజేపీ గెలిచింది కాబట్టి అక్కడ సర్ తప్పు జరిగిందని చెప్పడం విడ్డూరంగా ఉందని ఎద్దేవా చేశారు.పోలింగ్ కేంద్రాలకు వెళ్లాలి..కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతలు పోలింగ్ కేంద్రాలకు వెళ్లాలని... ఎలక్షన్ కమిషన్‌పై బురద జల్లవద్దని కిషన్‌రెడ్డి హితవు పలికారు. సర్ కాంగ్రెస్ హయాంలో కూడా జరిగిందని ప్రస్తావించారు. రోహింగ్యాలు, బంగ్లాదేశీయులు ఉంటే... ఒక్కొక్కరిని వెతికి తొలగించాలని ఉద్యోగులకు విజ్ఞప్తి చేశారు. విదేశీయులను తొలగిస్తే రాహుల్‌గాంధీకి వచ్చిన నొప్పేంటని ప్రశ్నించారు. పశ్చిమబెంగాల్‌లో సర్ జరిగినప్పుడు రాష్ట్ర ప్రభుత్వ సిబ్బంది ఉందని.. కేంద్ర సిబ్బంది కాదని తేల్చిచెప్పారు. టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ స్థాయికి తాను దిగజారనని అన్నారు.

## వారం రోజులు నిప్పుల కుంపటే..

### 10.30 నుంచి 4 గంటల్లోపు బయటికి వెళ్లొద్దన్న వాతావరణ శాఖ



**హైదరాబాద్, మే 17:** తెలంగాణలో రానున్న రోజుల్లో భారీగా భానుడి ప్రతాపం ఉంటుందని వాతావరణ శాఖ అధికారులు తీవ్ర హెచ్చరికలు చేశారు. వారం రోజుల పాటు నిప్పుల కుంపటిలా ఉంటుందని తెలిపారు. ఉష్ణోగ్రతలు 45 డిగ్రీలకు మించి నమోదవుతాయని పేర్కొన్నారు. ఉదయం 10.30 గంటల నుంచి సాయంత్రం 4 గంటల లోపు ఇళ్ల నుంచి బయటకు రావద్దని హెచ్చరించారు. ఈ నేపథ్యంలోనే పలు జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీ చేశారు. తీవ్ర ఎండల నేపథ్యంలో ఆరోగ్య శాఖ అధికారులు పలు సూచనలు చేస్తున్నారు.తెలంగాణలో వచ్చే వచ్చే వారం రోజుల పాటు ఎండలు ఠారెత్తించనున్నట్లు వాతావరణ శాఖ హెచ్చరించింది. ఈ నెల 19వ తేదీ నుంచి 24వ తేదీ వరకు రాష్ట్రంలో గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదు అయ్యే అవకాశాలు ఉన్నాయని తెలిపింది. తీవ్ర వడగాల్పులు వీచే అవకాశాలు ఉన్నాయని పేర్కొంది. సగటున 45 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు నమోదు కానున్నట్లు వెల్లడించింది. రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర వడగాలులు వీచే అవకాశాలు ఉన్నాయని వివరించింది. మధ్యాహ్నం సమయంలో భీకరమైన ఎండలు ఉంటాయని.. అత్యవసరం అయితే తప్ప ఇంటి నుంచి బయటికి రావద్దని సూచించింది. ఉదయం 10.30 గంటల నుంచి సాయంత్రం పేర్కొంటున్నారు.

### మోదీజీ.. నీట్ పేపర్ లీకేజీపై సమాధానం చెప్పండి..

## ప్రధానిని ప్రశ్నించిన రాహుల్ గాంధీ



**ఢిల్లీ :** నీట్ పేపర్ లీకేజీ విషయంలో కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ డిమాండ్ చేశారు. ఈ విషయంలో ప్రధాని మోదీ దేశ ప్రజలకు సమాధానం చెప్పాలని సూచించారు. ఎక్స్ వేదికగా ఆదివారం ఈ అంశంపై రాహుల్ మరోసారి స్పందించారు. కేంద్ర ప్రభుత్వ తీరుపై మండిపడ్డారు. మోదీ మౌనంగా ఉండటాన్ని ప్రశ్నించారు.గతంలో కూడా పేపర్ లీకైన తర్వాత కేంద్రం ఎలాంటి చర్యలు తీసుకోకపోవడాన్ని రాహుల్ ప్రశ్నించారు. "నీట్ 2024 : పేపర్ లీకైంది. పరీక్ష రద్దైంది. మంత్రి మాత్రం రాజీనామా చేయలేదు. సీబీఐ విచారణ జరిగింది. ఒక కమిటీ ఏర్పడింది. నీట్ 2026 : పేపర్ లీకైంది. పరీక్ష రద్దైంది. మంత్రి ఇప్పటికీ రాజీనామా చేయలేదు. ఎప్పట్లాగే సీబీఐ విచారణ జరుపుతోంది. ఇంకో కమిటీ ఏర్పాటైంది. మోదీజీ.. దేశం మిమ్మల్ని కొన్ని ప్రశ్నలు అడుగుతోంది. వాటికి జవాబివ్వండి. వరుసగా పేపర్ లీకేజీలు ఎందుకు జరుగుతున్నాయి..? పరీక్షపై చర్చలో మీరు ఇంకా ఎందుకు మౌనంగా ఉన్నారు..? వరుసగా పేపర్ లీకవుతున్నా సంబంధిత విద్యాశాఖ మంత్రిని ఇంకా ఎందుకు తొలగించడం లేదు" అంటూ రాహుల్ ట్వీట్ చేశారు. ధర్మేంద్ర ప్రధాన్‌ను తొలగించాలంటూ హ్యాష్?ట్యాగ్ పెట్టారు.రెండు రోజుల క్రితం కూడా నీట్ పేపర్ లీకేజీపై రాహుల్ స్పందిస్తూ.. విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌ను తొలగించాలని, లేదా దీనికి మోదీయే బాధ్యత తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## బండి సంజయ్‌ను కేబినెట్ నుంచి బర్తరఫ్ చేయాలి : కేటీఆర్


**హైదరాబాద్, మే 17:** పోక్సో చట్టం కింద బండి భగీరథ్ అరెస్ట్ అయిన నేపథ్యంలో ఈ కేసు నిష్పక్షపాతంగా విచారణ జరగాలంటే కేంద్ర మంత్రి బండి సంజయ్‌ను కేబినెట్ నుంచి బర్తరఫ్ చేయాలని ప్రధాని మోదీని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ డిమాండ్ చేశారు. ఆదివారం ఎల్ బీ నగర్‌లో నిర్వహించిన 'నా బూత్.. నా భవిష్యత్తు' కార్యక్రమంలో కేటీఆర్ మాట్లాడారు. ప్రధాని మోదీ 'బేటీ పడావో.. బేటీ బచావో' అంటున్నారన్నారు. కేవలం ఇది నినాదాలకే పరిమితమైతే న్యాయం జరగదని పేర్కొన్నారు. భారతదేశంలో మొట్టమొ దటిసారి కేంద్రమంత్రి కుమా రుడి మీద లుకౌట్ నోటీస్ ఇచ్చే పరిస్థితి వచ్చిందని చెప్పారు. బండి సంజయ్‌ను కేంద్రమంత్రి పదవి నుంచి బర్తరఫ్ చేయకపోతే ఈ కేసు విచారణ సజావుగా జరిగే పరిస్థితి లేదని ఆందోళన వ్యక్తం చేశారు. తప్పు చేసిన కొడుకుని తొమ్మిది రోజులు దాచి పెట్టారంటూ కేంద్రమంత్రి సంజయ్‌పై



ఆయన నిప్పులు చెరిగారు. సంజయ్ లాంటి వ్యక్తి పదవిలో కొనసాగడం తెలంగాణకే కాదు.. భారతదేశానికి కూడా అవమానక రవ న్నారు. కేంద్ర మంత్రి కొడుకు మైనర్ బాలికకు అన్యాయం చేశాడని విమర్శించారు. మైనర్ బాలిక తల్లిదండ్రుల్ని స్వయాన కేంద్ర మంత్రి భయభ్రాంతులకు గురిచేశారని గుర్తు చేశారు.ఈ కేసును నీరుగార్చే ప్రయత్నం చేసింది ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని కేటీఆర్ ఆరోపించారు. హనీ ట్రాప్ అని, మీడియాను మనీ ట్రాప్‌లో వేసి.. సీఎం రేవంత్, కేంద్ర మంత్రి బండి సంజయ్.. ఇద్దరూ మీడియాలో వార్తలు రానీవ్వకుండా చేశారని మండిపడ్డారు. కేంద్ర మంత్రి పదవి నుంచి సంజయ్‌ను వెంటనే బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. అలా చేయకుంటే తన మీద అఘాయిత్యం జరిగినా ముందుకు వచ్చే ధైర్యం ఏ ఆడబిడ్డ చేయదని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. అందుకే బండి సంజయ్‌ను కేంద్రమంత్రి పదవి నుంచి తొలగించి.. ఈ కేసు విచారణను నిష్పక్షపాతంగా జరిపించాలని కేంద్రానికి ఆయన స్పష్టం చేశారు.కేంద్రమంత్రి ఎన్ని రకాలుగా బెదిరింపులు, ఒత్తిళ్లు తెచ్చినా బాధిత బాలికకు తల్లి అండగా నిలబడిందన్నారు. ముఖ్యమంత్రి, కేంద్ర మంత్రి ఇద్దరూ కుమ్మక్కై ఆ అమ్మాయికి అన్యాయం చేయాలనుకున్నా.. ఆ తల్లిదండ్రులు వెనకడుగు వేయలేదని తెలిపారు. బాలిక తరఫున పోరాటం చేసిన బీఆర్ఎస్ పార్టీ మహిళా విభాగానికి ఈ సందర్భంగా కేటీఆర్ అభినందనలు తెలియజేశారు. బీఆర్ఎస్ నేత ఆర్.ఎస్.చాలా గట్టిగా కొట్లాడారని గుర్తు చేశారు.

### ఇరాన్ కు 5 షరతులు పెట్టిన అమెరికా..!

## అక్కడే అసలు ట్విస్ట్..!



**అమెరికా :-** ఇరాన్ చర్చల్లో మరో తాజా పరిణామం. ఇరాన్ ను ఎట్టి పరిస్థితుల్లోనూ అణ్వాయుధం తయారు చేయకుండా అడ్డుకోవాలని తీవ్రంగా ప్రయత్నిస్తున్న అమెరికా.. తాజాగా ఐదు షరతుల్ని విధిం చింది. ఈ షరతులకు అంగీకరిస్తేనే చర్చలు ముందుకెళ్తాయని స్పష్టం చేసింది. ఇరాన్ ఫార్స్ న్యూస్ ఏజెన్సీ నివేదిక ప్రకారం గతంలో విధించిన ఆంక్షల, విధాన నిర్ణయాల వల్ల కలిగిన నష్టాలకు ఇరాన్‌కు ఎలాంటి పరిహారం చెల్లించబోమని తేల్చిచెప్పేసింది.దీంతో పాటు చర్చలలో భాగంగా 400 కిలోగ్రాముల శుద్ధిచేసిన యురేనియాన్ని తమకు అప్పగించాలని కూడా అమెరికా ఇరాన్‌ను డిమాండ్ చేసింది. ఇరాన్ అణు కర్మాగారాలలో కేవలం ఒక సముదాయం మాత్రమే పనిచేస్తూ ఉండాలనేది మరో షరతు. ఇరాన్ స్తంభింపజేసిన విదేశీ ఆస్తులలో 25 శాతాన్ని కూడా విడుదల చేయడానికి అమెరికా నిరాకరించినట్లు తెలుస్తోంది. దీంతో పాటు చర్చలు కొనసాగి, పూర్తయితేనే వివిధ రంగాలలో ఘర్షణలు ముగుస్తాయని అమెరికా పేర్కొంది.

## పెట్రో ధరల మోతపై జగన్ కీలక నిర్ణయం..!

**అమరావతి, మే17:** ఇరాన్-అమెరికా యుద్ధం కారణంగా దేశవ్యాప్తంగా చమురు ధరలు పెరుగుతున్నాయి. ఇప్పటికే ఏపీలో ఎక్కువగా ఉన్న చమురు ధరలు మరింత మండుతున్నాయి. ఈ నేపథ్యంలో పెట్రోల్, డీజిల్ పై విధిస్తున్న అదనపు వ్యాట్ నాలుగు శాతం, రోడ్డు సెస్ రూపాయి తగ్గించేలా కూటమి ప్రభుత్వంపై ఒత్తిడి పెంచేందుకు వైసీపీ సిద్ధమవుతోంది. ఇందులో భాగంగా రేపు రాష్ట్రవ్యాప్త ఆందోళనలకు వైఎస్సార్ సీపీ పిలుపునిచ్చింది.ఇవాళ పార్టీ నేతలతో టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించిన వైసీపీ రాష్ట్ర సమన్వయకర్త సజ్జల రామకృష్ణారెడ్డి.. రాష్ట్రంలో ఎన్నడూ లేని విధంగా పెట్రోలు, డీజిల్ ధరలను పెంచడం తీవ్ర ఆందోళనకర విషయమన్నారు. ఎన్నికల ముందు టీడీపీ అధికారంలోకి వస్తే పెట్రోలు, డీజిల్ ధరలను తగ్గిస్తామని తమ ఎన్నికల మ్యానిఫెస్టోలో హామీ ఇచ్చినప్పటికీ, అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ హామీలను పూర్తిగా విస్మరించారని మండిపడ్డారు. ప్రస్తుతం దేశంలోని ఇతర రాష్ట్రాలతో పోలిస్తే ఆంధ్రప్రదేశ్‌లోనే




అధిక ధరలకు పెట్రోలు, డీజిల్ విక్రయించడం జరుగుతోందన్నారు. ఇప్పటికే అధిక ధరలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్న సమయంలో తగ్గించడానికి బదులు మరింతగా ధరలు పెంచడం ద్వారా సామాన్య ప్రజలపై ప్రభుత్వం భారీ భారం మోపుతోందన్నారు. పెట్రోలు, డీజిల్ ధరల పెంపు ప్రభావం రైతాంగం, రవాణా రంగం, చిన్న వ్యాపారులు, మధ్యతరగతి కుటుంబాలపై తీవ్రంగా పడుతోందని పేర్కొన్నారు. నిత్యావసర వస్తువుల ధరలు కూడా పెరిగి ప్రజల జీవన వ్యయం మరింత భారమవుతోందన్నారు.ఈ నేపథ్యంలో పార్టీ అధినేత వైయస్ జగన్ ఆదేశాల మేరకు పెట్రోలు, డీజిల్ ధరల పెంపును నిరసిస్తూ రేపు సోమవారం రాష్ట్రవ్యాప్తంగా అన్ని నియోజకవర్గ కేంద్రాల్లో నిరసన కార్యక్రమాలు నిర్వహించాలని పార్టీ నాయకత్వం నిర్ణయించిందన్నారు. ఆయా నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేలు, సమన్వయకర్తల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు చేపట్టి, అనంతరం జిల్లా కలెక్టర్, ఆర్డీఓ, ఎంఆర్‌ఓలకు వినతిపత్రాలు అందజేయాలని సూచించారు.

సోమవారం,
మే 18, 2026
నమస్తే భారత్
తెలుగు దినపత్రిక
NAMASTHE BHARAT TELUGU DAILY



# బండి సంజయ్ రాజీనామాకు బీఆర్ఎస్ పట్టు.. రేపు సిరిసిల్ల, వేములవాడలో ధర్నాలు..!

**రాజన్న సిరిసిల్ల, మే 17 :** పోక్సో కేసులో ఇరుక్కున్న కుమారుడిని కాపాడేందుకు ప్రయత్నరించిన కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ రాజీనామా చేయాలని బీఆర్ఎస్ పట్టుపడుతోంది. మైనర్ బాలికను మోసం చేసిన తనయుడిని దాచి పెట్టి.. పోలీసులకు ఆలస్యంగా అప్పగించిన బండి సంజయ్ మంత్రి, ఎంపీ పదవికి రాజీనామా చేయాలంటూ బీఆర్ఎస్ పార్టీ రాజన్న సిరిసిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య డిమాండ్ చేశారు.తెలంగాణ సమాచారంసంజయ్ రాజీనామా చేయాలని సోమవారం నియోజకవర్గ కేంద్రాలైన సిరిసిల్ల, వే



ములవాడలో ధర్నాలు, నిరసనలు చేపడుతామని అగయ్య పేర్కొన్నారు. సిరిసిల్ల పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో పార్టీ నేతలు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, మాజీ ప్రజాప్రతినిధులు పార్టీ శ్రేణులతో కలిసి ధర్నా చేపడుతామని ఆగయ్య వెల్లడించారు.వేములవాడలో నియోజకవర్గ ఇంఛార్జ్ చల్మెడ లక్ష్మీనర్సింహారావు ఆధ్వర్యంలో తెలంగాణ చౌక్‌లో ధర్నా నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ ధర్నాకు ఆయా నియోజకవర్గాల్లోని పార్టీ శ్రేణులు, ప్రజాప్రతినిదులు, మండలాల అధ్యక్షులు, సింగిల్ విండో చైర్మన్లు, సర్పంచులు, బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులతో పాటు మాజీ ప్రజాప్రతినిధులు, మహిళ నేతలు భారీగా హాజరై విజయవంతం చేయాలని ఆగయ్య పిలుపునిచ్చారు.

# ఈ ఫార్మసీ విధానాన్ని రద్దు చేయాలి

- కెమిస్ట్ & డ్రగ్గిస్ట్ భద్రాచలం
- భద్రాచలం లో బంద్ కరపత్రాల ఆవిష్కరణ

**నమస్తే భారత్ భద్రాచలం ఆర్ సి రిపోర్టర్ కోట దిలీప్ :** రోగులకు అవసరమైన ఔషధాలను విక్రయించే విధానంలో ఈ ఫార్మసీ విధానాన్ని రద్దు చేయాలని భద్రాచలం కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ అధ్యక్షులు పరిమి సోమశేఖర్ డిమాండ్ చేశారు శనివారం స్థానిక జీయర్ మఠంలో దేశవ్యాప్త బంద్ కరపత్రాన్ని ఆవిష్కరించి మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం ఫార్మా రంగాన్ని




ప్రభావితం చేస్తున్న పలు సమస్యలపై ఇప్పటికే విజ్ఞప్తులు చేసినా పట్టించుకోవడం లేదని ఆరోపించారు. ఈ ఫార్మసీ విక్రయాల ద్వారా ప్రజా ఆరోగ్యానికి ముప్పు ఉందన్నారు. ఆధునిక సాంకేతికతను అడ్డుపెట్టుకొని నకిలీ ప్రిస్క్రిప్షన్ ద్వారా ప్రజల ఆరోగ్యానికి తీవ్ర ముప్పు ఉందని హెచ్చరించారు. వాటిపై చర్యలు తీసుకోవాలని కోరినా స్పందించడం లేదని ఆరోపించారు.కోవిడ్ కాలంలో జారీ చేసిన తాత్కాలిక నోటిఫికేషన్‌ను ఉపసంహరించుకోవడమే కాకుండా, దేశంలో ఈ ఫార్మసీ విధానాన్ని పూర్తి గా రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్పొరేట్ల అనైతిక డిస్కౌంట్లను అరికట్టేందుకు నూతన విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు.

# కేంద్ర ప్రభుత్వం పెంచిన పెట్రోల్ డీజిల్ వంటగ్యాస్ ధరలను తగ్గించాలి




**సిపిఐ మరిపెడ మండల కార్యదర్శి మారగాని బాలకృష్ణ**

**నమస్తే భారత్ :-మరిపెడ**

కేంద్రంలో బి జెపి ప్రభుత్వం మరోసారి ప్రజలపై పెను భారా న్ని మోపింది పెట్రోల్ డీజిల్ పై మూడు రూపా యలు వంటగ్యాస్ వాణిజ్య గ్యాస్ సిలిండర్ ల పై వంద రూపాయలు తెచ్చి దేశ ప్రజల పైన వాహనదారుల పైన పెను భారాన్ని మోపడం బి జెపి నియంతృత్వ పాలనకు నిదర్శనం చెప్పవచ్చు వెంటనే పెంచిన పెట్రోల్ డీజిల్ వంట గ్యాస్ ధరల తగ్గించాలని సిపిఐ మరిపెడ మండల సమితి ఆధ్వర్యంలో మరిపెడ మండల కేంద్రంలో నిరసన ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు ఎండి అబ్దుల్ రషీద్ పట్టణ కార్యదర్శి మల్లెపాక యాకన్న అంజి నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

# అమెరికాలో రోడ్డు ప్రమాదం.. చెర్వుగట్టు యువతి మృతి..!



**నల్లగొండ జిల్లా :** అమెరికాలో జరిగిన రోడ్డు ప్రమాదంలో నల్లగొండ జిల్లాకు చెందిన యువతి మృతి చెందింది. నార్కట్ పల్లి మండలం చెర్వుగట్టు గ్రామానికి చెందిన గడుసు శ్రీనివాస్ రెడ్డి -- శోభ దంపతుల కుమార్తె గడుసు నవ్య (Gadusu Navya) ఈ ప్రమాదంలో మరణించింది. ఉన్నత చదువుల కోసం అమెరికా వెళ్లిన ఆమె.. లేక్ కంట్రీ క్రౌన్ పాయింట్ దగ్గర శనివారం అర్ధరాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో దుర్మరణం చెందింది. కుమార్తె మరణ వార్త విని తల్లిదండ్రులు గుండెలవిసేలా రోదించారు. తమ ఊరి బిడ్డ కానరాని లోకాలకు వెళ్లిందని తెలిసి చెర్వుగట్టు ప్రజలు విషాదంలో మునిగిపోయారు.ఉన్నత చదువుల కోసం అమెరికా వెళ్లిన నవ్య ఎం.ఎస్ పూర్తి చేసి ఉద్యోగ ప్రయత్నల్లో ఉంది. మంచి జాబ్ సాధించి అమ్మానాన్నకు చేదోడువాదోడుగా ఉండాలనుకున్న ఆమె కలల్ని రోడ్డు ప్రమాదం చిదిమేసింది. శ్రీనివాస్ రెడ్డి, శోభ దంపతులు ఎన్నో వ్యయప్రయాసలకు ఓర్చి కూతురును అమెరికాలో ఉన్నత చదువులకోసం పంపించారు. ఎంతో చలాకీగా ఉండే నవ్య మంచి ఉద్యోగం సాధిస్తుందని అకుకున్నారు. కానీ ఆమె రోడ్డు ప్రమాదంలో మరణించడంతో కన్నవాళ్లు తీవ్ర మనోవేదనకు గురవుతున్నారు. నవ్య మృతదేహన్ని స్వస్థలానికి తీసుకు వచ్చేందుకు సాయం చేయాలని కుటుంబ సభ్యులు మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు.

**కోమటిరెడ్డి సంతాపం**

తన అభిమాని గడుసు శశిధర్ రెడ్డి సోదరుడైన శ్రీనివాస్ రెడ్డి కుమార్తె నవ్య మృతి తనను వ్యక్తిగతంగా కలిచివేసిందని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఆవేదనకు లోనయ్యారు. బాధిత కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటానని ఆయన భరోసానిచ్చారు. నవ్య మరణం తీరని లోటని, వారి కుటుంబ సభ్యులకు మంత్రి తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు కోమటరెడ్డి.నవ్య ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుణ్ణి ప్రార్థించారు మంత్రి. కుటుంబ సభ్యుల విజ్ఞప్తి మేరకు నవ్య మృత దేహాన్ని వెంటనే స్వగ్రామానికి తెప్పించేందుకు మంత్రి రాష్ట్ర ఉన్నతాధికారులతో మాట్లాడారు. అమెరికాలోని తానా, ఆటా ప్రతినిధులతో మాట్లాడి నవ్య మృత దేహాన్ని స్వదేశానికి పంపించేందుకు సహకరించాలని కోమట్‌రెడ్డి కోరారు.

# ఢిల్లీకి ఎండ గండం.. ఇప్పటికే ఉడుకుతున్న ఢిల్లీ.. ఎండలు ఇంకా పెరుగుతాయన్న ఐఎండీ

దేశరాజధాని ఢిల్లీ ఇప్పటికే అత్యధిక ఉష్ణోగ్రతలతో అట్టుడికిపోతోంది. ఎండలు మండిపోవడంతో ప్రజలు అల్లాడిపోతున్నారు. అలాంటిది రాబోయే రోజుల్లో ఎండలు ఇంకా పెరుగుతాయని ఐఎండీ (భారత వాతావరణ శాఖ) హెచ్చరించింది. సోమవారం నుంచి ఈ వారంమంతా ఉష్ణోగ్రతలు 45 డిగ్రీలకు చేరనున్నట్లు వెల్లడించింది. అలాగే, భారీగా వడగాడ్పులు వీస్తాయని కూడా హెచ్చరించింది. దీని ప్రకారం.. ఎండలో బయటకు వెళ్లడం అసౌకర్యంగా కాదు.. ప్రమాదకరమే అని నిపుణులు అంటున్నారు.ఇప్పటికే ఢిల్లీలో 40 డిగ్రీలకు పైగా ఎండకాస్తోంది. శనివారం 40.8 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఈ వేడినే ఢిల్లీ ప్రజలు తట్టుకోలేకపోతున్నారు. అలాంటిది మరో ఐదు డిగ్రీల ఎండలు పెరగడమంటే సాధారణ విషయం కాదు. ఢిల్లీ వైపు తూర్పు నుంచి వీచే గాలుల దిశ మారడం వల్లే ఈ పరిస్థితి ఉందని నిపుణులు అంటున్నారు. ఈ గాలులు కాస్త చల్లదనాన్ని, తేమను అందిస్తాయి. కానీ, ఇప్పుడు రాజస్థాన్, పాకిస్తాన్ నుంచి వాయువ్య దిశలో వేడి గాలులు వీస్తుండటం వల్ల ఎండ, వేడి పెరుగుతోందని వాతావరణ నిపుణులు చెబుతున్నారు. ఈ గాలుల్లో ఎలాంటి తేమ ఉండదు.ఈ కారణంగా ఎండలు దాదాపు నాలుగైదు డిగ్రీలు పెరగవచ్చు. మే 23 వరకు ఇదే తరహా ఎండలు కాసే అవకాశం ఉంది.ఢిల్లీలోనే కాకుండా పంజాబ్, హరియాణా, చండీగఢ్, రాజస్థాన్, ఉత్తర ప్రదేశ్, మధ్య ప్రదేశ్, విదర్భ, చత్తీస్‌గఢ్‌లకు కూడా భారీ ఎండలు తప్పవని ఐఎండీ తెలిపింది. విదర్భలోని కొన్ని ప్రాంతాల్లో ఇప్పటికే 46 డిగ్రీల ఎండ నమోదవుతోంది. ఢిల్లీలో రాత్రి ఉష్ణోగ్రత



లు కూడా సాధారణ స్థాయికి మించి పెరిగే అవకాశం ఉంది. ఇదే సమయంలో ఢిల్లీలో వీలైనంత వరకు ఉద్యోగులకు వర్క్ ఫ్రం హోం అవకాశం కల్పించాలని సీఎం రేఖా గుప్తా.. ప్రైవేటు కంపెనీలకు సూచించారు.

# టేకులపల్లి హైస్కూల్‌లో ఘనంగా 2006 బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**నమస్తేభారత్:** టేకులపల్లి,మే 18 టేకులపల్లి మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల (హైస్కూల్)ప్రాంగణంలో ఆదివారం నాడు మధుర స్మృతుల కలయిక ఘనంగా జరిగింది. పాఠశాలకు చెందిన 2006 పదో తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం(గెట్-టుగెదర్)ఉత్సాహభరిత వాతావరణంలో నిర్వహించబడింది.అప్పట్లో ఒకే క్లాస్‌రూమ్‌లో చదువుకుని,ప్రస్తుతం వివిధ రంగాలలో స్థిరపడిన పాత స్నేహితులందరూ అప్యాయంగా పలకరించుకోవడంతో స్కూల్ ప్రాంగణంలో పండుగ శోభ సంతరించుకుంది.ఈ కార్యక్రమానికి నాడు విద్యార్థులను ప్రయోజకులుగా తీర్చిదిద్ది,విద్యాబుద్ధులు నేర్పిన పూజ్యులైన గురువులు శ్రీనివాస్, లాలు,స్వామి,నీరజ,నాగేశ్వరరావు,మాధవరావు,మరియు పూర్ణచందర్ రావు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.పూర్వ విద్యార్థులందరూ కలిసి తమ ప్రియమైన గురువులకు పాదాభివందనం చేసి,శాలువాలతో ఘనంగా సత్కరించి, జ్ఞాపికలను బహుకరించారు.ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ...తాము పాఠాలు చెప్పిన 2006 బ్యాచ్ విద్యార్థులు నేడు సమాజంలో ఉన్నత స్థానాల్లో స్థిరపడి,ఎంతో బాధ్యతాయుతంగా మెలగడం మరియు తమను గుర్తుపెట్టుకుని ఈ విధంగా సన్మానించడం ఎంతో గర్వంగాను,సంతోషంగాను ఉంది అని భావోద్వేగానికి లోనయ్యారు.సమ్మేళనంలో పాల్గొన్న విద్యార్థులు ఒకరినొకరు కౌగిలించుకుని పలకరించుకున్నారు.పరిచయాల వేదికపై ప్రతి ఒక్కరూ తమ ప్రస్తుత ఉద్యోగ,వ్యాపార మరియు కుటుంబ వివరాలను పంచుకున్నారు.చిన్ననాటి అల్లరి పనులు,క్లాస్‌రూమ్ ముచ్చట్లు,కలిసి ఆడిన ఆటలను గుర్తుచేసుకుంటూ ఇరవై ఏళ్ల నాటి పాత రోజుల్లోకి వెళ్ళిపోయారు.మధ్యాహ్నం అందరూ



కలిసి గురువులతో సహపంక్తి విందు ఆరగించారు.కార్యక్రమం ముగింపులో గ్రూప్ ఫోటోలు, సెల్ఫీలు దిగుతూ మళ్లీ కలుస్తామనే నమ్మకంతో ఒకరికొకరు వీడ్కోలు చెప్పుకున్నారు.ఈ సమ్మేళనాన్ని విజయవంతం చేసిన నిర్వాహకులకు, హాజరైన గురువులకు మరియు మిత్రులందరికీ 2006 బ్యాచ్ పూర్వ విద్యార్థుల బృందం ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపింది.


# పినపాకలో రేపు "ఫిట్ & యాక్టివ్ తెలంగాణ" 2ఖ రన్ నిర్వహణ




**నమస్తే భారత్: భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో (మూర్తి) పినపాక, మే 17:** తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన "ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక" 99 రోజుల యాక్షన్ ప్లాన్‌లో భాగంగా పినపాక మండలంలో సోమవారం ఉదయం భారీ స్థాయిలో "ఫిట్ & యాక్టివ్ తెలంగాణ" 2ఖ రన్ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎంపీడీఓ సంకీర్త్ తెలిపారు. తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ సౌజన్యంతో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమం ప్రజల్లో ఆరోగ్య చైతన్యం పెంపొందించడం, శారీరక దృఢత్వంపై అవగాహన కల్పించడం లక్ష్యంగా జరుగుతుందని పేర్కొన్నారు. ఈ 2ఖ రన్ సోమవారం ఉదయం 6 గంటలకు పినపాక ఎంపీడీఓ కార్యాలయం వద్ద ప్రారంభమై ఎడుళ్ల బయ్యారం "ఎక్స్" రోడ్డు వరకు కొనసాగనుంది. కార్యక్రమానికి "ఫిట్ & యాక్టివ్ తెలంగాణ : మారథాన్ ఓ ఫిజికల్ లిటరసీ" అనే థీమ్‌ను నిర్ణయించారు. యువతలో క్రీడాస్ఫూర్తి పెంపొందించడం, ప్రతిరోజూ వ్యాయామం చేయాలనే అలవాటు పెంచడం, ఆరోగ్యకర జీవన విధానాన్ని ప్రోత్సహించడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యమని అధికారులు తెలిపారు. మండలంలోని యువత, విద్యార్థులు, క్రీడాకారులు, ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ ఉద్యోగులు మరియు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎంపీడీఓ కోరారు. ప్రజలు ఆరోగ్యంగా ఉంటేనే సమాజం అభివృద్ధి చెందుతుందని, ప్రతి ఒక్కరూ రోజువారీ జీవితంలో శారీరక శ్రమకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. కార్యక్రమంలో ఫిజికల్ లిటరసీపై ప్రత్యేక అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు. చిన్నారులు నుంచి పెద్దల వరకు అందరూ ఆరోగ్య పరిరక్షణపై శ్రద్ధ పెట్టాల్సిన అవసరం ఉందన్నారు. ప్రభుత్వం చేపడుతున్న ఈ ప్రత్యేక కార్యక్రమానికి ప్రజల నుంచి మంచి స్పందన లభిస్తోందని అధికారులు వెల్లడించారు. మండల కేంద్రంలో భారీగా ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమం విజయవంతానికి సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తున్నారని, పాల్గొనే వారికి అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నట్లు వెల్లడించారు. పినపాక మండల ప్రజలు అధిక సంఖ్యలో హాజరై "ఫిట్ తెలంగాణ" లక్ష్య సాధనలో భాగస్వాములు కావాలని అధికారులు పిలుపునిచ్చారు.

# మంత్రి పదవికి బండి సంజయ్ వెంటనే రాజీనామా చేయాలి.. లేదంటే బర్తరఫ్ చేయాలి..!


'పోక్సో' కేసులో నిందితుడు బండి భగీరథ్ (Bandi Bageerath)ను ఎనిమిది రోజులు దాచి పెట్టిన కేంద్ర హోంశాఖ మంత్రి బండి సంజయ్(Bandi Sanjay) రాజీనామా చేయాలని BRS USA నాయకుడు శ్రీధర్ రెడ్డి డిమాండ్ చేశారు. పోక్సో కేసులో బండి భగీరథ్ పేరు రావడం, అనంతరం జరిగిన అరెస్టు లొంగుబాటు వ్యవహారం రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర చర్చనీయాంశంగా మారిందని ఆయన అన్నారు. ఈ నేపథ్యంలో అమెరికాలోని వివిధ రాష్ట్రాలకు చెందిన BRS ఖూూా కార్యకర్తలు, నాయకులు అత్యవసర ఆన్‌లైన్ సమావేశం నిర్వహించి కీలక డిమాండ్లు చేశారు.BRS USA ప్రతినిధులు మాట్లాడుతూ.. "ఒక మైనర్ బాలికకు సంబంధించిన అత్యంత సున్నితమైన కేసులో నిందితుడు రోజుల తరబడి పరారీలో ఉండటం, ఆ తర్వాత అతడు స్వయంగా లొంగిపోయాడా? లేక పోలీసులు అరెస్టు చేశారా? అన్న విషయంపై కూడా స్పష్టత లేకపోవడం ప్రజాస్వామ్య వ్యవస్థకు మంచిది కాదు" అని పేర్కొన్నారు. అలాగే, కేంద్ర హోంశాఖ సహాయ మంత్రిగా కొనసాగుతున్న బండి సంజయ్ నైతిక బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. "దేశానికి చట్టాల గురించి ఉపన్యాసాలు ఇచ్చే స్థాయిలో ఉన్న నాయకుడి కుటుంబ సభ్యుల పేరు ఇలాంటి వివాదాల్లో రావడం చాలా దురదృష్టకరం. బాధితురాలికి న్యాయం జరిగేలా, విచారణ నిష్పక్షపాతంగా సాగాలంటే బండి సంజయ్



వెంటనే తన పదవికి రాజీనామా చేయాలి. లేకుంటే ప్రధాని నరేంద్ర మోడీ ఆయన్ను వెంటనే మంత్రివర్గం నుంచి బర్తరఫ్ చేయాలి" అని BRS USA నాయకులు పేర్కొన్నారు. తెలంగాణలో మహిళల భద్రత, మైనర్ బాలికల రక్షణ అంశాల్లో రాజకీయ పార్టీలు ద్వంద్వ వైఖరి అవలంబిస్తున్నాయని వారు ఆరోపించారు. "సాధారణ ప్రజలకు సంబంధించిన కేసుల్లో పోలీసులు 24 గంటల్లో చర్యలు తీసుకుంటారు. కానీ రాజకీయ ప్రభావం ఉన్నప్పుడు విచారణలో ఎందుకు ఆలస్యం జరుగుతోంది? ఎందుకు స్పష్టత ఇవ్వడం లేదు?" అని రేవంత్ రెడ్డి సర్కార్‌ను ప్రశ్నించారు. పోక్సో కేసులో బండి భగీరథ్ అరెస్ట్‌తో తెలంగాణ రాజకీయాల్లో మరింత వేడెక్కే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఇప్పటికే కాంగ్రెస్, బీఆర్ఎస్ నాయకులు ఈ ఘటనపై బీజేపీని లక్ష్యంగా చేసుకొని విమర్శలు గుప్పిస్తుండగా, సోషల్ మీడియాలో "హైబ్రిడ్ అరెస్టు", "హైబ్రిడ్ న్యాయం" అనే వ్యాఖ్యలు పెద్ద ఎత్తున వైరలవుతున్నాయి.తెలంగాణ సమాచారం అమెరికాలోని అట్లాంటా, డల్లాస్, హ్యూస్టన్, ఆస్టిన్, చికాగో, న్యూయార్క్, లాస్ ఏంజిల్స్, ఫీనిక్స్, ఫిలడెల్ఫియా, సాన్ ఆంటోనియో, సాన్ డియాగో, బోస్టన్, వర్జీనియా, Columbus, Delaware, Connecticut, తదితర ప్రాంతాలకు చెందిన సుమారు 1,000 మందికి పైగా కార్యకర్తలు పాల్గొన్న ఆన్‌లైన్ సమావేశంలో ఈ డిమాండ్‌ను ఏకగ్రీవంగా వ్యక్తం చేసినట్లు BRS USA ప్రతినిధులు తెలిపారు. "బాధితురాలికి న్యాయం జరగాలి.

చట్టం అందరికి సమానంగా ఉండాలి. రాజకీయ ప్రభావంతో నిజాలు మసకబారకూడదు" అని సమావేశంలో పాల్గొన్న ఎన్నారై నాయకులు స్పష్టం చేశారు.

# విద్యా విజయోత్సవం ప్రతిభకు పట్టాభిషేకం మహబూబాబాద్ లో కలెక్టర్ స్నేహ శబరీష్ అధ్యక్షతన




**నమస్తే భారత్:-** మరిపెడ విద్యా వారోత్సవాల్లో భాగంగా విద్యా విజయోత్సవం ప్రతిభకు పట్టాభిషేకం సందర్భంగా ఆదివారం ఐడిఓసి మహబూబాబాద్‌లో కలెక్టర్ స్నేహ శబరీష్ అధ్యక్షతన యస్ యస్ సి టాపర్స్.ఇంటర్ టాపర్స్, స్పోర్ట్స్ టాపర్స్ కు, దివ్యాంగ విద్యార్థుల ఉత్తమ ప్రదర్శనలకు, వయోజన విద్యా ఉత్తమ వాలంటీర్లకు, ప్రతి సమ్మర్ క్యాంప్ నుండి ఉత్తమ ప్రదర్శనలకుగాను ఆయా ప్రతిభావంతులకు అవార్డ్స్ ఇవ్వడం జరిగింది. మన మరిపెడ మండలం పీఎంశ్రీ సీతారామపురం హైస్కూల్ నుండి బండారి ఉజ్వల్, షేక్ మల్సూర్, అలీ లకు, మోడల్ స్కూల్ నుండి యం. రీటా రాణి, బి. నందిత లకు, కేజీబీవీ మరిపెడ నుండి యం. హారిక, యం. అక్షయ లకు ఉత్తమ ప్రదర్శనలకు గాను సర్టిఫికెట్స్ తీసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా.ఎమ్మెల్సీ తక్కెల్లపల్లి రవీంద్ర రావు ,మున్సిపల్ చైర్ పర్సన్ మహబూబాబాద్ వార్డు కౌన్సిలర్ హైమ డియివో డిఐఈఓ తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణ రాష్ట్రంలోకి ఆలస్యంగా నైరుతి రుతుపవనాలు..!



**హైదరాబాద్, మే 17:** ఈసారి తెలంగాణ నైరుతి రుతుపవనాలు ఆలస్యంగా ప్రవేశిస్తాయని భారత వాతావరణ కేంద్రం తెలిపింది. జూన్ మొదటి వారంలో రాష్ట్రంలోకి రుతుపవనాలు వచ్చే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం అంచనా వేసింది. గత ఏడాదితో పోలిస్తే రుతపవనాల రాక 4 నుంచి 5 రోజులు ఆలస్యం కానుంది. ఈ నెల 26న కేరళ తాకనున్న రుతుపవనాలు, ఆ తర్వాత సాధారణంగా 4 నుంచి 7 రోజుల్లో తెలంగాణలోకి ప్రవేశిస్తాయని అధికారులు చెబుతున్నారు. ప్రస్తుతం నైరుతి రుతుపవనాలు అండమాన్ నికోబార్ దీవులు బంగాళాఖాతం అరేబియా సముద్రంలోని కొన్ని ప్రాంతాల్లో విస్తరించాయి. ఇవి మరింత ముందుకు సాగేందుకు పరిస్థితులు అనుకూలంగా ఉన్నా యని వాతావరణ శాఖ తెలిపింది. తెలంగాణ సమాచారంఇదిలావుంటే రాష్ట్రంలో ఎండల తీవ్రత కొనసాగుతోంది. చాలా ప్రాంతాల్లో సాధారణం కంటే 2 నుంచి 4 డిగ్రీల అధిక ఉష్ణోగ్రతలు నమో దవు తున్నాయి. శనివారం అదిలాబాద్‌లో అత్య ధికంగా 44.8 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత రికార్డయింది. ఉత్తర తెలం గాణ జిల్లాల్లో వడగాల్పులు వీచే అవకాశం ఉందని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. మరోవైపు నైరుతి బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం ప్రభావంతో ఆదివారం జోగలాంబ గద్వాల్, మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్, రంగారెడ్డి, వనపర్తి జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉందని వెల్లడించింది.

# హైకోర్టు జడ్జి జస్టిస్ మాధవీదేవిపై అనుచిత ఆరోపణలు.. చార్మినార్ పోలీసులకు ఫిర్యాదు

**హైదరాబాద్, మే 17:** బండి సాయి భగీరథ్‌పై నమోదైన పోక్సో కేసులో ముందస్తు బెయిల్ పిటిషన్ విచారణ నేపథ్యంలో న్యాయమూర్తి జస్టిస్ టీ.మా ధవీదేవిపై సోషల్‌మీడియాలో జరుగుతున్న దుష్ప్రచారంపై హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. తన కొడుకును కాపాడుకునేందుకు ఆమెను కేంద్ర మంత్రి బండి సంజయ్ ప్రలోభ పెడుతున్నారనే ఆరోపణలను కొట్టిపారేసింది. ఆ వార్తలు పూర్తిగా కల్పితమని.. అసత్య ప్రచారమని మండిపడింది. దీనిపై హైకోర్టు రిజిస్ట్రార్ బి.ఎస్. చిరంజీవి చార్మినార్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. బండి భగీరథ్‌కు ముందస్తు బెయిల్ మంజూరు చేస్తే జడ్జి మాధవి భర్తకు బార్ కౌన్సిల్ చైర్మన్ పోస్టు ఇస్తారని సోషల్‌మీడియాతో పాటు మెయిన్‌స్ట్రీమ్ మీడియాలో విస్తృతంగా ప్రచారం జరిగిందని ఫిర్యాదు లేఖలో ఆయన పేర్కొన్నారు. దీనివల్ల న్యాయవ్యవస్థపై ప్రజ లకు అపనమ్మకం ఏర్పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ మేరకు పలు సోషల్ మీడియా పోస్టులను ఆధారంగా చూపిస్తూ ఆయన లేఖ ద్వారా ఫిర్యాదు చేశారు. ఈ వ్యవ హారంపై ఐటీ యాక్ట్, బీఎన్ఎస్‌లోని సంబంధిత సెక్షన్ల కింద కేసు నమోదు చేసి విచారణ జరిపి చట్టపరమైన చర్యలు తీసుకో వాలని కోరారు. మే 15వ తేదీన హైకోర్టు రిజిస్ట్రార్ రాసిన లేఖ ఇప్పుడు రాజకీయ, న్యాయ వర్గాల్లో సంచలనంగా మారింది. ఇక.. బండి భగీరథ్ ముందస్తు బెయిల్ పిటిషన్ సందర్భంగా



కూడా ఈ దుష్ప్రచారంపై జస్టిస్ మాధవీదేవి విచారం వ్యక్తం చేశారు. కేసు విచారణను తాను కొనసాగించడంపై ఎవరికైనా చిన్నపాటి అభ్యంతరం ఉన్నా వెంటనే చెప్పాలని, విచారణ నుంచి తప్పుకో వడానికి వెనుకాడబోనని స్పష్టం చేశా రు. విచారణ ప్రారంభానికి ముందే న్యాయ మూర్తి.. ఈ కేసులో వాదనలు వినిపించడానికి వచ్చిన న్యాయవాదులను ఉద్దేశించి కీలక వ్యాఖ్యలు చేశారు. బాధితురాలి తరఫు సీనియర్ న్యాయవాది పప్పు నాగేశ్వరరావు, పిటిషనర్ తర ఫు న్యాయవాది, పబ్లిక్ ప్రాసిక్యూటర్ కూడా తమకు ఎలాంటి అభ్యంతరం లేదని తెలిపారు. 'మీలో ఎంతమంది సోషల్ మీడియాలో ఉన్నారు? అకడ జరుగుతున్న స్మియర్ క్యాంపెయిన్ (దుష్ప్రచారాన్ని) గమనించారా? అని జస్టిస్ మాధవీదేవి ప్రశ్నించారు. తనపై ఉద్దేశపూర్వకంగా ఆరోపణలు చేస్తూ, తప్పుడు ఉద్దేశాలను ఆపాదిస్తూ ప్రచారం జరగడం బా ధాకరమని వాపోయారు. 'కొందరు నన్ను ప్రభావితం చేస్తున్నారంటూ తప్పు డు ప్రచారం చేస్తు న్నారు. నాకు వ్యక్తంచేశారు.

# అటవీ సంపదను దోచుకుంటున్నారు.. ఆదివాసీలను వదిలేశారు: ప్రొఫెసర్ హరగోపాల్..

**హనుమకొండ:** భారతదేశ స్వాతంత్ర్యానికి ముందు నుంచే ఆదివాసీలు తమ హక్కుల కోసం పోరాటాలు చేస్తున్నారని పౌర హక్కుల ఉద్యమ నేత, ప్రొఫెసర్ హరగోపాల్ అన్నారు. ఆదివాసీల చరిత్ర అంతా పోరాటమయం అని చెప్పారు. అడవులను కాపాడేందుకు వారు ఇప్పటికీ పోరాటాలు చేస్తూనే ఉన్నారని ఆయన పేర్కొన్నారు. హనుమకొండలో ఆదివాసీ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో ఐక్యత సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రొఫెసర్ హరగోపాల్, తెలంగాణ ఉద్యమకారుల ఐక్య వేదిక కన్వీనర్ ప్రొఫెసర్ వెంకట నారాయణ, ఆదివాసీ హక్కుల రాష్ట్ర అధ్యక్షుడు ఉపేందర్, ఆదివాసీ సంఘాల నేతలు, కార్యకర్తలు హాజరయ్యారు. ఈ సందర్భంగా హరగోపాల్ మాట్లాడుతూ.. ఆదివాసీల పట్ల పాలకులు వివక్ష చూపుతున్నారని అన్నారు. అభివృద్ధి కంటే అణచివేతనే కొనసాగిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వారికి హామీలు ఇచ్చారే కానీ, పాలకులు ఏనాడూ వాటిని అమలు చేయలేదని ఆరోపించారు. అటవీ సంపదను దోచుకుపోతున్న వారే తప్ప, ఆదివాసీలకు భరోసా ఇచ్చే వారు లేకుండా పోతున్నారని చెప్పారు. ఖనిజ సంపదను తరలించుకుపోతున్నారే కానీ, అడవి బిడ్డల అభ్యున్నతిని విస్మరిస్తున్నారని హరగోపాల్ మండిపడ్డారు. పెట్టుబడిదారులకు పాలకులు కొమ్ముకాస్తున్నారని, ఆదివాసీలను అణచివేతకు గురిచేస్తున్నారని ఆగ్రహించారు. ఆదివా సీలందరూ ఎలాంటి స్వార్థం లేని వారని, అందుకే అడవులు అంతరించిపోకుండా



కాపాడుతున్నారని ఆయన పేర్కొన్నారు. సమస్యల పరిష్కారానికి ఆదివాసీలు అందరూ సంఘటితమై పాలకులను నిలదీయాలని ప్రొఫెసర్ హరగోపాల్ పిలుపునిచ్చారు.

# జడ్చర్లలో యువతి గొంతు కోసిన ప్రేమోన్మాది మృతి



**మహబూబ్‌నగర్ జిల్లా:** జడ్చర్ల పట్టణంలోని నిమ్మబావిగడ్డ ప్రాంతంలో యువతి గొంతు కోసి దారుణంగా హత్యచేసిన ప్రేమోన్మాది మృతిచెందాడు. స్థానికుల దాడిలో తీవ్రంగా గాయపడిన యువకుడు మహబూబ్‌నగర్ ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ఆదివారం తెల్లవారుజామున ప్రాణాలు విడిచాడు. స్థానికులు, పోలీసుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. పట్టణంలోని నిమ్మబావిగడ్డ ప్రాంతంలో నివాసముంటున్న వైష్ణవి (24) అనే యువతి జడ్చర్ల మండలం పోలేపల్లి సెజ్‌లోని ఎస్వీకేఎం పాఠశాలలో ఏడాదికాలంగా రిసెప్షనిస్ట్‌గా పనిచేస్తున్నది. రోజువారీగా శనివారం సాయంత్రం పాఠశాల డ్యూటీ ముగించుకొని ఇంటికి బయలుదేరింది. ఈ క్రమంలో గత కొంతకాలంగా ప్రేమ పేరుతో వేధిస్తున్న యువకుడు అప్పటికే వైష్ణవి ఇంటికి సమీపంలో కాపుకాసి ఒంటరిగా వెళ్తున్న వైష్ణవిని అడ్డగించి కత్తితో గొంతు కోశాడు. గొంతు, కడుపు భాగాల్లో విచక్షణా రహితంగా పొడవడంతో తీవ్ర రక్తస్రావమై వైష్ణవి అక్కడికక్కడే మృతి చెందింది. వెంటనే స్థానికులు గుర్తించి యువకుడిని పట్టుకొని దేహశుద్ధి చేశారు. స్థానికుల దాడిలో సదరు యువకుడు తీవ్రంగా గాయపడ్డాడు. సమాచారం తెలుసుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని యువకుడిని చికిత్స నిమిత్తం మహబూబ్ నగర్ ప్రభుత్వ దవాఖానకు తరలించారు.

# మొయినాబాద్ జంట హత్యల కేసు.. అప్పు తీర్చమని అడిగినందుకు..

**మొయినాబాద్, మే 17:** రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ పరిధిలో కలకలం రేపిన జంట హత్యల కేసులో షాకింగ్ నిజాలు వెలుగులోకి వచ్చాయి. కేవలం అప్పుగా తీసుకున్న డబ్బును తిరిగి చెల్లించమని ఒత్తిడి చేసినందుకు ఇద్దరు మహిళలను అత్యంత కిరాతకంగా అంతమొందించినట్లు పోలీసులు నిర్ధారించారు. నమ్మించి ప్రాణాలు తీసిన ఈ ఘోర ఉదంతం స్థానికంగా తీవ్ర సంచలనం సృష్టిస్తోంది. పోలీసుల కథనం మేరకు.. ప్రధాన నిందితురాలైన కరీమాబేగం బాధితుల వద్ద పెద్ద మొత్తంలో అప్పు తీసుకుంది. గత కొంతకాలంగా ఆ డబ్బును తిరిగి ఇవ్వాలని బాధితులు ఆమెపై ఒత్తిడి తెస్తున్నారు. దీంతో ఎలాగైనా వారిని అంతం చేయాలనుకుంది. అందుకోసం కరీమాబేగం పక్కా స్కెచ్ వేసింది. బాకీ ఉన్న డబ్బులు మొత్తం ఒకేసారి చెల్లిస్తానని నమ్మబలికి, బాధితులిద్దరినీ మొయినాబాద్‌లోని ఒక ఫామ్‌హౌస్‌కు రప్పించింది. డబ్బులు చెల్లిస్తామని నమ్మబలికిన కరీమా బేగం.. బాధితులిద్దరినీ మొయినా




బాద్‌లోని ఒక ఫామ్‌హౌస్‌కు పిలిపించింది. ఈ ఘాతుకానికి పాల్పడేందుకు కరీమాబేగం తన ఇద్దరు ప్రియులైన రెహమాన్, నయీమ్‌లను రంగంలోకి దించింది. ఫామ్‌హౌస్‌కు చేరుకున్న ఇద్దరు మహిళలపై నిందితులు ముగ్గురూ కలిసి ఒక్కసారిగా దాడి చేసి దారుణంగా హత్య చేశారు. ఎవరికీ అనుమానం రాకుండా మృతదేహాలను అక్కడే దాచిపెట్టి పరారయ్యారు. బాధితుల అదృశ్యంపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించిన పోలీసులకు కరీమా బేగం కదలికలపై అనుమానం వచ్చింది. ఈ క్రమంలోనే కరీమాబేగంతో విచారించారు.

# రూ.2.5లక్షలిస్తే కిడ్నీలు.. లక్షన్నర వసూలు.. నిమ్స్ దవాఖాన వార్డ్ బాయ్ మోసం


**హైదరాబాద్, మే 17:** నిమ్స్ దవాఖానలో కిడ్నీ బ్రోకర్ అవతా రమెత్తిన ఓ వార్డు బాయ్ ఉదంతం వెలు గుచూసింది. కిడ్నీలు ఇప్పిస్తానంటూ ఇద్దరు డయాలిసిస్ రోగులకు ఆశచూపగా, వారిలో ఒకరు రూ.1.50 లక్షల నగదు ఇచ్చారు. ఎన్నిరోజులు గడిచినా దాట వేస్తుండటంతో బాధితుడు దవాఖాన ఉన్నతాధికారులను ఆశ్రయించడంతో గుట్టు రట్టయ్యింది. వరంగల్ జిల్లాకు చెందిన మహ్మద్ సాబీర్ (43)కు రెండు మూత్రపిండాలు చెడిపోవ డంతో 2023 నుంచి డయాలసిస్ చేయిం చుకు ంటున్నాడు. అదే ఏడాది నవంబర్‌లో వీరస్వామి అనే వ్యక్తి ద్వారా వార్డుబాయ్ నాగరాజు పరిచయ మయ్యాడు. తాను నిమ్స్ రేడి యాలజీ విభాగంలో ఉద్యోగినని, నెలరోజుల్లో కిడ్నీ ట్రాన్స్‌ప్లాంట్‌కు ఏర్పాటు చేయిస్తానని నమ్మబలికాడు. మూత్రపిండాల మార్పిడి శస్త్రచికిత్స కోసం రూ.2.50 లక్షలు ఖర్చవుతుందని నమ్మించడంతో బాధితుడు వివిధ రూపాల్లో రూ.1.50 లక్షలు చెల్లించాడు. ఈ విషయాన్ని అతని సోదరుడు అమ్జద్ దృష్టికి తీసుకురాగా, మూత్రపిండాల మార్పిడి శస్త్రచికిత్సలు జీవన్‌దాన్ ద్వారానే సాధ్యమవుతుందని, ఎలాంటి రుసుము వసూలు చేయరని చెప్పడంతో ఈ విషయాన్ని వైద్యుడి దృష్టికి తీసుకెళ్లి నిర్ధారించుకోవడంతో నాగరాజు చేసిన మోసాన్ని గ్రహించాడు. తక్షణమే యాజమాన్యానికి జరిగిన మోసాన్ని లేఖ రూపంలో వివరించాడు. దీంతో యాజమాన్యం ఉన్నతస్థాయి విచారణకు ఆదేశించడంతోపాటు పంజాగుట్ట పోలీసులకు



ఫిర్యాదు చేసింది. నిందితుడు నాగరాజును అదుపులోకి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు తెలిసింది. మూడేండ్లుగా దందా? వార్డు బాయ్ నాగరాజు కేవలం సాబీర్‌నే కాకుండా మరోవ్యక్తితో సైతం కిడ్నీ విషయమై బేరసారాలాడినట్టు తెలిసింది. అందుకు సంబంధించిన వీడియో ఒకటి బయటకొచ్చింది. అందులో 'మీ ఇద్దరికీ కిడ్నీలు ఇప్పించే బాధ్యత నాదే.. నా పేరు నాగరాజు రేడియాలజీ విభాగం ఉద్యోగిని' అని చెబుతున్న వీడియోను బాధిత కుటుంబ సభ్యుల్లో ఒకరు సెల్‌ఫోన్‌లో చిత్రీకరించి అతని మోసాన్ని బట్టబయలు చేశారు. కిడ్నీల బేరసారాల ఘటనలో పెద్దల హస్తం కూడా ఉన్నట్టు ఆరోపణలు వినిపిస్తున్నాయి. గత మూడేండ్లుగా ఈ వ్యవహారం నడుస్తున్నా ఇప్పటివరకు పై అధికారుల దృష్టికి వెళ్లకపోవడంపై అనుమానాలు వ్యక్తమవు తున్నాయి. కిడ్నీలు ఇప్పిస్తామంటే ఎవరినీ నమ్మవద్దని, ఏ ఒక్కరికీ డబ్బులు ఇచ్చి మోస పోవద్దని నిమ్స్ నెఫ్రాలజీ ప్రొఫెసర్ డాక్టర్ శ్రీభూషణ్ రాజు సూచించారు. డయాలసిస్ చేసుకుంటున్న రోగులకు జీవన్‌దాన్ ద్వారా మాత్రమే ట్రాన్స్‌ప్లాంటేషన్‌కు పేర్కొన్నారు.

# మళ్లీ తెరపైకి 'ఐబొమ్మ'.. ఫిలింఛాంబర్ ఫిర్యాదుతో కలకలం

**హైదరాబాద్, మే 17 :** తెలుగు సినీ పరిశ్రమను మరోసారి కలవరపెడుతూ 'ఐ బొమ్మ' వ్యవహారం మళ్లీ తెరపైకి వచ్చింది. పైరసీ వెబ్‌సైట్ల ద్వారా కొత్త సినిమాలను అక్రమంగా విడుదల చేస్తున్నారంటూ ఫిలిం ఛాంబర్ ఈరోజు (ఆదివారం) సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. ముఖ్యంగా 'ఐ బొమ్మ', 'బప్పం టీవీ' పేర్లతో నడుస్తున్న వెబ్‌సైట్లు తాజాగా విడుదలైన పలు సినిమాలను ఆన్‌లైన్‌లో లీక్ చేస్తున్నట్లు ఆరోపణలు వచ్చాయి. ఈ నేపథ్యంలో ఫిలిం ఛాంబర్ అధికారికంగా ఫిర్యాదు చేయగా, సైబర్ క్రైమ్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. సినిమా పరిశ్రమకు భారీ నష్టం కలిగించేలా పైరసీ కార్యకలాపాలు కొనసాగుతున్నాయని సినీవర్గాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. నాకు ఎలాంటి సంబంధం




లేదు: రవిఇదిలా ఉంటే, గతంలో 'ఐ బొమ్మ' పేరుతో సంబంధం ఉన్నట్లు ప్రచారం జరిగిన ఇమంది రవి అనే వ్యక్తి స్పందించారు. ప్రస్తుతం కొత్తగా వచ్చిన 'ఐ బొమ్మ' వెబ్‌సైట్‌తో తనకు ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. తన పేరును, 'ఐ బొమ్మ' బ్రాండ్‌ను దుర్వినియోగం చేస్తూ కొందరు నేరగాళ్లు కొత్త వెబ్‌సైట్‌ను సృష్టించారని ఆరోపించారు. ఇటీవల విడుదలైన పలు తెలుగు సినిమాలు ఆన్‌లైన్‌లో లీక్ కావడంతో నిర్మాతలు, దర్శకులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. భారీ బడ్జెట్‌తో తెరకెక్కిన సినిమాలు థియేటర్లలో విడుదలైన కొద్ది గంటల్లోనే పైరసీ వెబ్‌సైట్లలో కనిపించడం వల్ల కలెక్షన్లపై ప్రభావం పడుతోందని సినీ పరిశ్రమ చెబుతోంది. పోలీసుల చర్యలు.. సైబర్ క్రైమ్ పోలీసులు ప్రస్తుతం 'ఐ బొమ్మ', 'బప్పం టీవీ' వెబ్‌సైట్ల నిర్వాహకులను గుర్తించే పనిలో ఉన్నారు. ఈ సర్వర్లు ఎక్కడ నుంచి ఆపరేట్ అవుతున్నాయి?, వెబ్‌సైట్ల వెనుక ఉన్న వ్యక్తులు ఎవరు? అనే అంశాలపై సమగ్ర దర్యాప్తు చేస్తున్నారు. సినీ పరిశ్రమ ప్రతినిధులు పైరసీని అరికట్టేందుకు కఠిన చట్టాలు అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నారు. మరోవైపు ప్రేక్షకులు కూడా థియేటర్లలో లేదా అధికారిక ఓటీటీ వేదికల్లోనే చేస్తున్నాయి.

# నల్లగొండలో ఘోరం.. కళ్లలో కారం చల్లి తల్లీకూతురి దారుణ హత్య

**ఇబ్రహీంపేట, మే 17:** నల్లగొండ జిల్లాలో అత్యంత దారుణమైన ఘటన వెలుగుచూసింది. అనుముల మండలం ఇబ్రహీంపేట గ్రామంలో గుర్తుతెలియని దుండగులు నడిరోడ్డుపై ఘోరానికి ఒడిగట్టారు. తల్లీకూతురిని అత్యంత కిరాతకంగా హతమార్చడం స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. మృతులను రుద్రాక్ష సుమలత, ఆమె కుమార్తె లావణ్యగా పోలీసులు గుర్తిం చారు. పక్కా పథకం ప్రకారం దాడి చేసిన హంతకులు.. కళ్లలో కారం చల్లి హత్య చేసినట్లు తెలిసింది. ఈ జంట హత్యల వెనుక భూతగాదాలే ప్రధాన కారణమై ఉండవచ్చని పోలీసులు అనుమానిస్తున్నారు. కొంతకాలంగా మృతుల కుటుంబానికి, మరికొందరికి మధ్య భూవివాదాలు నడుస్తున్నట్లు సమాచారం. పాత కక్షలను మనసులో పెట్టుకుని, ఒంటరిగా



దొరికిన సమయంలో దుండగులు ఈ ఘాతుకానికి పాల్పడినట్లు తెలుస్తోంది. స్థాని కుల నుంచి సమాచారం అందుకున్న పోలీ స ులు వెంటనే ఘటనా స్థలానికి చేరు కున న్నా రు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం తర లిం చారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# తెలుగు రాష్ట్రాల ప్రజలకు వాతావరణ శాఖ హెచ్చరిక




**హైదరాబాద్ :** వాతావరణ శాఖ తెలుగు రాష్ట్ర ప్రజలకు హెచ్చరికలు జారీ చేసింది . వారం రోజుల పాటు జాగ్రత్తగా ఉండాలని సూచించింది. ఈనెల 19 నుంచి 24వ తేదీ వరకు అధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకా శము ందని వెల్లడించింది. సగటు ఉష్ణోగ్రతలు 45 డిగ్రీలు దాటే ప్రమాదం ఉందని, వడగాలులు వీచే అవకాశముందని ,ఉదయం 10.30 నుంచి సా యంత్రం 4 గంటల మధ్య బయటకు వెళ్లొదని స్పష్టం చేశారు. ఎండల తీవ్రత కారణంగా ఆదివారం 16 జిల్లాలకు ఆరెంజ్ అలెర్ట్ జారీ చేశారు. సోమవారం ఏడు జిల్లాల్లో 45 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశముందని తెలిపారు .

# బండి భగీరథ్ కేసులో హైకోర్టు జడ్జిపై ట్రోలింగ్.. కేసు నమోదు

**హైదరాబాద్, మే17:** పోక్సో కేసులో కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమారుడు బండి భగీరథ్ అరెస్టయ్యారు. అతడికి ముందస్తు బెయిల్ మంజూరు చేస్తే మహిళాజడ్జి జస్టిస్ మాధవీ దేవిపై సోషల్ మీడియా వేదికగా నెటిజన్లు అనుచిత వ్యాఖ్యలు చేశారు. ఈ ఆరోపణలపై చార్మినార్ పోలీసులకు తెలంగాణ హైకోర్టు రిజిస్ట్రార్ ఫిర్యాదు చేశారు. దీనిపై కేసు నమోదు చేసి.. చార్మినార్ పోలీసులు దర్యాప్తు చేపట్టారు. పోక్సో కేసులో నిందితుడైన బండి భగీరథ్ అరెస్ట్‌కు రంగం సిద్ధమైంది. దీంతో అతడు ముందస్తు బెయిల్,




అరెస్ట్ నుంచి రక్షణ కోసం హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశాడు. వీటిని హైకోర్టు కొట్టివేసిన సంగతి తెలిసిందే. అయితే ఈ కేసు విచారణలో బండి భగీరథ్‌కి ముందస్తు బెయిల్ మంజూరు చేస్తే.. జస్టిస్ మాధవీ దేవి భర్తకు బార్ కౌన్సిల్ చైర్మన్ పోస్ట్ ఇస్తారంటూ సోషల్ మీడియాలో కామెంట్లు వెల్లువెత్తాయి. ఈ బెయిల్ పిటిషన్ విచారణ సందర్భంగా ఈ అంశాలను మహిళా జడ్జి జస్టిస్ మాధవీ దేవి స్వయంగా ప్రస్తావించినట్లు తెలుస్తోంది. దీని వల్ల న్యాయ వ్యవస్థపై ప్రజలకు అపనమ్మకం ఏర్పడుతుందని హైకోర్టు రిజిస్ట్రార్ వ్యాఖ్యానించారు. మహిళా జడ్జి జస్టిస్ మాధవీ దేవిని లక్ష్యంగా చేసుకుని సోషల్ మీడియాలో చేసిన విమర్శలను ఆధారాలతో సహా చార్మినార్ పోలీసులకు హైకోర్టు రిజిస్ట్రార్ అందజేసి ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

మరోవైపు బండి భగీరథ్ పోక్సో కేసులో బాధిత బాలిక, ఆమె తల్లిదండ్రుల ఫొటోలు, వీడియోలు వైరల్ చేసిన వారిపై పోలీసులు కేసులు నమోదు చేశారు. కొన్ని సోషల్ మీడియా చానళ్లు.. బాధిత కుటుంబ వివరాలన బహిర్గతమయయ్యేలా.. ఫొటోలు, వీడియోలు ప్రసారం చేశాయి. ఇవి వైరల్‌గా మారడంతో మేడ్చల్--మల్కాజ్‌గిరి జిల్లా బాలల సంక్షేమ కమిటీ చైర్‌పర్సన్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## అబద్ధాలు, అసత్యాలు వండివారుస్తున్న వైసీపీ నేతలు: దేవినేని ఉమా



**అమరావతి, మే17:** తాడేపల్లి ప్యాలెస్‌లో ప్రెస్ మీట్లు వదిలేసి ట్విట్టర్ బాట పట్టారంటూ వైసీపీ నేతలపై టీడీపీ సీనియర్ నేత, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు మండిపడ్డారు. ప్రజలను తప్పుదోవ పట్టించి అబద్ధాలు, అసత్యాలు వండివారుస్తున్నారని వారిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. తాడేపల్లి ప్యాలెస్, ట్విట్టర్‌లో పిచ్చి ప్రేలాపనలు కట్టిపెట్టి మీడియా ముందుకు వచ్చి మాట్లాడాలంటూ వారికి ఆయన చురకలు అంటించారు. ఆదివారం రాజధాని అమరావతిలో దేవినేని ఉమా మాట్లాడుతూ.. గత ఐదేళ్లు రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని ఐసీయులో పెట్టిందని వైసీపీపై నిప్పులు చెరిగారు. 23 నెలల్లో రాష్ట్రానికి రూ. 23 లక్షల కోట్ల పెట్టుబడులతోపాటు 24 లక్షల ఉద్యోగాల కల్పన దిశగా కూటమి ప్రభుత్వం కృషి చేసిందన్నారు. అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా డబుల్ ఇంజన్ సర్కార్ కూటమి ప్రభుత్వం పరిగెడుతోందని పేర్కొన్నారు.

ఏపీకి ప్రతిష్టాత్మక కంపెనీలు వస్తుంటే .. వాస్తవాలు ఒప్పుకునే పరిస్థితిలో వైసీపీ లేదని వ్యంగ్యంగా అన్నారు. పోలవరం, ప్రజా రాజధాని అమరావతి పనులపై విషం చిమ్ముతున్నారంటూ వైసీపీ నేతల తీరును ఈ సందర్భంగా ఆయన ఎండగట్టారు. భోగాపురానికి ఎర్రబస్సు రాదన్నారు.. నేడు ఎయిర్ బస్సులు దిగబోతున్నాయని పేర్కొన్నారు. 8.8 కోట్ల మంది పేదల ఆకలిని అన్న క్యాంటీన్లు తీర్చాయని దేవినేని ఉమా గుర్తు చేశారు. ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా వేల కిలోమీటర్ల రోడ్లు వేస్తుంటే.. ఐదేళ్లు రహదార్లపై గుంతలు పూడ్చలేని మీరు రోడ్ల గురించి మాట్లాడతారా? అంటూ వైసీపీ నేతలను మాజీ మంత్రి దేవినేని ఉమా సూటిగా ప్రశ్నించారు.

## ఏపీలో ఆ కుటుంబాలకు శుభవార్త.. ఉచిత విద్యుత్.. దరఖాస్తు వివరాలివే..

**అమరావతి, మే17:** రాష్ట్ర ప్రజలకు ఏపీ ప్రభుత్వం శుభవార్త వినిపించింది. పేద, మధ్య తరగతి బీసీ కులాలకు ఉచిత విద్యుత్ సౌకర్యం కల్పిస్తోంది. నాయీ బ్రాహ్మణులు, రజకులు, స్వర్ణకారులు, బీపీఎల్ కుటుంబాలకు ఉచిత విద్యుత్ సౌకర్యం కల్పిస్తున్నారు. ఈ నేపథ్యంలో అర్హులైనవారు అవసరమైన పత్రాలతో వెంటనే విద్యుత్ కార్యాలయాన్ని సంప్రదించి దరఖాస్తు చేసుకోవాలని శ్రీకాళహస్తి టీడీపీ ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి కోరారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రజలకు కూటమి ప్రభుత్వం మరో శుభవార్త వినిపించింది. రాష్ట్రంలోని పేద, మధ్యతరగతికి చెందిన బీసీ కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించే దిశగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కీలక నిర్ణయం తీసుకున్నారు. హెయిర్ సెలూన్లు, బార్బర్ షాపులు నిర్వహించే నాయీ బ్రాహ్మణులతో పాటుగా లాండ్రీ షాపులు నిర్వహించే రజకులకు, అలాగే స్వర్ణకారులకు, బీపీఎల్ కుటుంబాలకు ప్రతి నెలా 100 నుంచి 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ఇవ్వాలని నిర్ణయించారు. ఈ నేపథ్యంలో ఈ పథకం ద్వారా విద్యుత్ భారం తగ్గుతుందని.. చిన్న వ్యాపారాలకు ఊతం లభిస్తుందన్నారు శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి. బీసీ కుటుంబాలకు ఆర్థికంగా మేలు జరుగుతుందని.. అర్హులైన వారు వెంటనే దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఇందుకోసం ఆధార్ కార్డు, రేషన్ కార్డు, కుల ధృవీకరణ పత్రం, బ్యాంక్ అకౌంట్ పాస్‌బుక్, విద్యుత్ మీటర్ కనెక్షన్ సర్వీస్ నెంబర్, ఎస్టాబ్లిష్‌మెంట్



సర్టిఫికేట్ వంటి ధృవ పత్రాలతో తమ పరిధిలోని విద్యుత్ కార్యాలయం, లేదా ఏఈ కార్యాలయాన్ని సంప్రదించి దరఖాస్తు చేసుకోవాలని ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి సూచించారు. ప్రజల సంక్షేమమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోందని.. ప్రతి కుటుంబానికి అండగా నిలబడటం తమ బాధ్యతగా పేర్కొన్నారు. మరోవైపు ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం ప్రకారం నాయీ బ్రాహ్మణులకు నెలకు 200 యూనిట్లు, రజకులకు నెలకు 150 యూనిట్లు, స్వర్ణకారులకు నెలకు 100 యూనిట్లు, అత్యంత వెనుకబడిన వర్గాలు నెలకు 100 యూనిట్ల వరకూ ఉచితంగా విద్యుత్ అందిస్తారు. మరోవైపు అత్యంత వెనుకబడిన వర్గాల పరిధిలో దొమ్మర, దాసరి, జంగం, దమ్మలి, జోగి, ముత్యాలమ్మవాండ్లు మొదలైన 32 ఉపకులాలకు ఉచిత విద్యుత్ సౌకర్యం కల్పిస్తున్నారు. అయితే వీరికి దరఖాస్తు సమయంలో ఎస్టాబ్లిష్‌మెంట్ సర్టిఫికేట్ అవసరం లేదని అధికారులు చెప్తున్నారు. ప్రభుత్వం కల్పించిన ఈ సదవకాశాన్ని ఉపయోగించుకోవాలని కోరుతున్నారు. మరోవైపు ఏపీలో చేనేత కుటుంబాలకు కూడా ప్రభుత్వం ఉచిత విద్యుత్ సౌకర్యం కల్పిస్తోంది.

## అమరావతి కొత్త స్టీల్ బ్రిడ్జి ఒరిగిపోయిందా.. ఓహో అసలు సంగతి అదన్నమాట!

**అమరావతి, మే17:** ఏపీ రాజధాని అమరావతిలో బకింగ్ హామ్ కెనాల్‌పై నిర్మిస్తున్న స్టీల్ బ్రిడ్జి గడ్డర్లు ఒరిగిపోయాయంటూ వస్తున్న వార్తలు పూర్తిగా అవాస్తవమని అమరావతి డెవలప్‌మెంట్ కార్పొరేషన్ తెలిపింది. బ్రిడ్జి నిర్మాణం అత్యంత భద్రతా ప్రమాణాలతో కొనసాగుతోందని.. తప్పుడు ప్రచారం చేసే వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు. కాబట్టి ప్రజలెవరూ వైసీపీ ఫేక్ ప్రచారాన్ని నమ్మొద్దని అమరావతి డెవలప్‌మెంట్ కార్పొరే షన్(ఏడీసీఎల్) స్పష్టం చేసింది. ఆంధ్ర ప్రదేశ్ రాజధాని అమరావతిలో అభివృద్ధి పనులు శరవే గంగా సాగుతున్నాయి. అమరావతిని నేషనల్ హైవే 16కు కనెక్ట్ చేసేందుకు బకింగ్ హామ్ కెనాల్‌పై స్టీల్ బ్రిడ్జిని నిర్మిస్తున్నారు. ఈ బ్రిడ్జిని ఈ ఫిబ్రవరికి పూర్తిచేయాలనుకున్నా సాధ్యపడలేదు.. అయితే త్వరలోనే పూర్తి చేస్తామంటున్నారు. ఇంతలో స్టీల్ బ్రిడ్జి ఒరిగిపోయిందంటూ వార్తలొచ్చాయి. ఈ బ్రిడ్జికి సంబంధించి రెండో వంతెన మధ్యలో గడ్డర్లు ఉండాల్సిన దానికంటే ఎక్కువగా ఒంగిపో యాయని ప్రచారం జరుగుతోంది. గడ్డర్లు వంకర ఉన్నచోట్ల



తొలగించి మళ్లీ బిగించి శ్లాబు వేస్తామని చెబుతున్నారు. స్టీల్ బ్రిడ్జి గడ్డర్లు ఒరిగిపోయాయంటూ జరుగు తున్న ప్రచారంపై ఏడీసీఎల్ (అమరావతి డెవలప్ మెంట్ కార్పొరేషన్) స్పందించింది. బ్రిడ్జి ఒరిగిపోయిందంటూ వస్తున్న వార్తలు పూ ర్తిగా అవాస్తవమని క్లారిటీ ఇచ్చారు. ఈ స్టీల్ బ్రిడ్జిల నిర్మాణంలో ప్రత్యేక సాంకేతిక విధా నాలతో పొడవైన గడ్డర్లను తయారుచేసి జాయి ంట్ చేస్తారని ఏడీసీఎల్ తెలిపింది. గడ్డర్లకు సంబంధించి ఇంజినీరింగ్ ప్రమాణాలకు తగిన విధంగా చిన్న సవరణలు మాత్రమే చేపట్టినట్లు క్లారిటీ ఇచ్చారు. ఈ ప్రక్రియలో గడ్డర్లు మిల్లీమీటర్ల స్థాయిలో బేరింగ్‌లపై అమర్చాల్సి ఉంటుందన్నారు. స్టీల్ బ్రిడ్జి నిర్మాణంలో, భద్రత అంశాలకు అత్యున్నత ప్రాధాన్యం ఇస్తామన్నారు. ప్రజలు అసత్య ప్రచారాలను నమ్మవద్దన్నారు. ఏపీ ఫ్యాక్ట్ చెక్ టీమ్ కూడా ఈ అంశంపై స్పంది ంచింది. 'బకింగ్‌హామ్ కెనాల్‌పై నిర్మిస్తున్న స్టీల్ బ్రిడ్జికి సంబంధించిన గడ్డర్లు ఒరిగిపో యాయంటూ జరుగుతున్న దుష్ప్రచారాన్ని అమరావతి డెవలప్‌మెంట్ కార్పొరేషన్ తీవ్రంగా ఖండించింది. స్టీల్ బ్రిడ్జిల నిర్మాణంలో పొడవైన గడ్డర్లు జాయింట్ చేస్తారు. ఈ క్రమంలో బేరింగ్‌లపై గడ్డర్లు అనుసంధానిస్తారు. ఒక్కోసారి గడ్డర్ల జాయింట్లను విడదీసి సరిచేస్తారు. అంతే కానీ గడ్డర్లు ఒరిగిపోతున్నాయనే ప్రచారంలో ఎలాంటి నిజం లేదు. స్టీల్ బ్రిడ్జి సురక్షితం, బలంగా ఉంది. తప్పుడు ప్రచారం చేసే వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుంది' అని వివరణ ఇచ్చారు. మరోవైపు మంగళగిరి ఎయిమ్స్ సమీపంలో పర్యావరణ శాఖ కళ్ళుకప్పి కొండలను అక్రమంగా తవ్వేస్తూ, ప్రకృతి విధ్వంసానికి పాల్పడుతున్నారంటూ సోషల్ మీడియాలో చేస్తున్న ప్రచారంలో ఎలాంటి నిజం లేదని ఏపీ ఫ్యాక్ట్ చెక్ టీమ్ తెలిపింది. 'ఫోటోల్లో కనిపిస్తున్న పనులు అక్రమ తవ్వకాలు కావు. ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిని, మంగళగిరి జాతీయ రహదారిని అనుసంధానించే అత్యంత ప్రతిష్టాత్మ కమైన జు13 రోడ్డు నిర్మాణ పనులు. మంగళగిరి ఎయిమ్స్ మీదుగా అమరావతి కోర్ క్యాపిటల్‌కు వెళ్లే ఈ బృహత్తర రహదారి అడ్డుగా ఉంది.

## నారా దేవాన్ష్ యూట్యూబ్ చానల్ 'డైనో డీట్స్' ప్రారంభం.. స్పందించిన లోకేశ్



**అమరావతి, మే 17:** ఆంధ్రప్రదేశ్ విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ తనయుడు నారా దేవాన్ష్ యూట్యూబ్ చానల్ 'డైనో డీట్స్' ప్రారంభించారు. అందుకు సంబంధించిన టీజర్‌ను ఆదివారం విడుదల చేశారు. అందులో దేవాన్ష్ తండ్రి నారా లోకేశ్ భాగమయ్యారు. డైనో డీట్స్ టీజర్‌లోని యూట్యూబ్, పాడ్ కాస్ట్ ప్రత్యేకతలను దేవాన్ష్ ద్వారా మంత్రి నారా లోకేశ్ తెలుసుకున్నారు. దేవాన్ష్ సృష్టించిన ప్రాచీన ప్రపంచంలోకి నేను ఒక ప్రేక్షకుడిలా ప్రవేశించేందుకు ఆసక్తిగా ఎదురు చూస్తున్నానంటూ మంత్రి లోకేశ్ ఉద్విగ్నంగా తన భావాలను సోషల్ మీడియా ద్వారా పంచుకున్నారు. ఈ మేరకు తన ఎక్స్ ఖాతా వేదికగా నారా లోకేశ్ స్పందించారు. ఈ సందర్భంగా నారా దేవాన్ష్‌కు నారా – నందమూరి కుటుంబ సభ్యులు శుభాకాంక్షలు తెలిపారు. డైనోసార్లు, శిలాజాలు, పురాతన అవశేషాల గురించి తాను తెలుసుకున్న ఆశ్చర్యపరిచే నిజాలు, డైనోసార్ల వింతలు, విశేషాలు ఆకట్టుకునే శైలిలో, నవ్విస్తూ, ఆలోచింపజేసేలా దేవాన్ష్ అందించే పాడ్ కాస్ట్‌లు ఈ యూట్యూబ్ చానల్ ద్వారా వీక్షకులకు చేరనున్నాయి. యూట్యూబ్ చానల్ ద్వారా ప్రేక్షకుల ముందుకొచ్చిన నారా దేవాన్ష్ చదరంగంలో క్లిష్టమైన 175 పజిల్స్‌ను వేగంగా పరిష్కరించడం ద్వారా 'ఫాస్టెస్ట్ చెక్‌మేట్ సాల్వర్'గా వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో చోటు సాధించారు. '5334 ప్రాబ్లమ్స్ అండ్ గేమ్స్' పుస్తకంలోని 175 సంక్లిష్టమైన చెక్‌మేట్ పజిల్స్‌ను గతేడాది దేవాన్ష్ వేగంగా పరిష్కరించి ఈ రికార్డు సొంతం చేసుకున్న సంగతి తెలిసిందే.

## ఏపీలో పేదలకు తీపికబురు.. కొత్తగా జీ+8 టిడ్కో ఇళ్ల సముదాయాలు, వివరాలివే

**అమరావతి, మే17:** ఏపీలో టిడ్కో ఇళ్ల కోసం సరికొత్తగా ప్లాన్ చేస్తోంది. ఇకపై నగరాలు, పట్టణాలు, నగర పంచాయతీలకు దూరంగా కాకుండా దగ్గర లోనే ప్లాన్ చేస్తోంది. ఇకపై నగరాలు, పట్ట ణాలు, నగర పంచాయతీల పరిధిలోనే తక్కువ స్థలంలో జీ+8గా టిడ్కో ఇళ్ల సముదాయాలను నిర్మించనున్నారు. ఈ మేరకు ఏపీకి చెందిన అధికారులు ఆయా రాష్ట్రాలకు వెళ్లి పరిశీ లించారు. ఏపీ ప్రభుత్వానికి నివేదిక కూడా అందజేశారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం టిడ్కో ఇళ్లకు సంబంధించి కీలక నిర్ణయం తీసు కుంది. ఇకపై టిడ్కో ఇళ్లను శివారు ప్రాం తాల్లో నిర్మించకుండా పట్టణాలు, నగరాలకు దగ్గరగానే నిర్మించాలని ప్రభుత్వం భావిస్తోంది. టిడ్కో ఇళ్లను తక్కువ విస్తీర్ణంలోనే నిర్మించి ఎక్కువమందికి పంపిణీ చేసేలా కొత్తగా ప్లాన్ చేసింది. అందుకే టిడ్కో ఇళ్లను జీ+8 తరహాలో నిర్మించాలని నిర్ణయం తీసుకుంది. జీ+8 కావడంతో లిఫ్ట్ సౌకర్యం కూడా అందుబాటులోకి తీసుకురానున్నారు. ఏపీ అధికారులు తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు, ఒడిశా, మహారాష్ట్ర, రాజస్థాన్, గుజరాత్‌లో టిడ్కో ఇళ్ల నిర్మాణ తీరును పరిశీలించి ప్రభుత్వానికి రిపోర్ట్ అందించారు. ముందుగా రాజధాని ప్రాంతమైన మంగళగిరిలో జీ+8 తరహాలో ఇళ్ల నిర్మాణం చేపట్టాలని ప్రతిపాదించారు. ముందుగా పదివేల ఇళ్లను నిర్మించేలా స్థలాన్ని సేకరించ నున్నారు. వాస్తవానికి టిడ్కో ఇళ్ల నిర్మాణం కోసం నగరాలు, పట్టణాలు, నగర పంచాయతీల్లో భూములకు సంబంధించి ఇబ్బందులు ఉన్నాయి. అందుకే నగరాలు, పట్టణాలు, నగర పంచాయతీలకు దూరంగా ఎక్కువ మొత్తంలో స్థలం దొరకుతుంది.. అందుకే దూరంగా వెళ్లి



నిర్మాణాలు చేయాల్సి వస్తోంది. అయితే టిడ్కో ఇళ్లు ఊరికి దూరంగా ఉండటంతోఅక్కడ ఉపాధి దొరక్క లబ్ధిదారులు ఉండేందుకు ఇష్టపడటం లేదు. అందుకే ఏపీ ప్రభుత్వం కొత్త ఆలోచన చేసింది.. ఊరికి దూరంగా కాకుండా.. ప్రత్యామ్నాయంగా తక్కువ విస్తీర్ణంలోనే ఎక్కువ మందికి లబ్ధి కలిగేలా నిర్ణయం తీసుకున్నారు. నగర, పట్టణ ప్రాంత పరిసరాల్లోనే జీ+8 టిడ్కో ఇళ్ల సముదాయాలు నిర్మించే ఆలోచన చేస్తున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఇటీవల నిర్వహించిన సమీక్షలో అధికారులను ఆదేశించారు. దీంతో అధికారులు ఆ దిశగా అడుగులు వేస్తున్నారు.. ఇలా చేస్తే భూసేకరణకు ప్రభుత్వంపై పడే భారం కూడా తగ్గుతుందని భావిస్తున్నారు. ప్రజలకు పట్టణాలు, నగరాలకు దగ్గరలోనే నిర్మాణాలు అందుబాటులోకి వస్తే ఎక్కువమంది లబ్ధిదారులు అక్కడ ఉండేందుకు మొగ్గుచూపే అవకాశం ఉంటుందని భావిస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా కార్పొరేషన్లు, మున్సిపాలిటీలు, నగర పంచాయతీలలో సుమారు 12 లక్షల మంది అద్దె ఇళ్లల్లో నివాసం ఉంటున్నారు. రాష్ట్ర గృహనిర్మాణసంస్థ వీరి వివరాలతో టిడ్కో ఇళ్లు మంజూరైన వారి వివరాలతో పోల్చి చూశారు.. ఆరు దశల్లో తనిఖీ చేశారు.. ఈ 12 లక్షల్లో 7 లక్షల మంది అంచనా వేశారు.

## హైబ్రిడ్ మోడల్‌లో మహానాడు నిర్వహిస్తాం: పల్లా శ్రీనివాసరావు

**విశాఖపట్నం (గాజువాక), మే 17 :** మహానాడు రద్దుపై తెలుగుదేశం ఆంధ్రప్రదేశ్ అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఆదేశాలతో ఇంధన వనరులు ఆదా చేసుకునే నేపథ్యంలో భాగంగా నెల్లూరులో జరగాల్సిన మహానాడు కార్యక్రమాన్ని రద్దు చేశామని తెలిపారు. ఈరోజు (ఆదివారం) విశాఖపట్నంలో పల్లా శ్రీనివాసరావు పర్యటించి, పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. ప్రధాని మోదీ ఆలోచనతో, సీఎం చంద్రబాబు ఏకీభవిస్తూ మహానాడును రద్దు చేశారని వెల్లడించారు. కోవిడ్ లాంటి సమయంలో వర్చువల్ మహానాడును ఏర్పాటు చేశామని ప్రస్తావించారు. ఇప్పుడు మహానాడు కార్యక్రమానికి రూ.5 నుంచి రూ.10 కోట్లు ఖర్చుతో కూడుకున్న విషయమని, అలాగే దాదాపుగా పదివేల వాహనాలు మహానాడుకు చేరుకుంటాయని



చెప్పుకొచ్చారు. ఇంధన వనరులు ఆదా చేసుకోవడం కోసం ప్రతి నియోజకవర్గంలో హైబ్రిడ్ మోడల్ మహానాడు నిర్వహిస్తామని వివరి ంచారు. 1848 భారీ స్క్రీన్లు ఏర్పాటు చేసి టీడీపీ కార్యకర్తలు, అభిమానులు ప్రజలు వీక్షించే విధంగా ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యాలయం ప్రాంగణంలో పార్టీకి చెందిన 68 మంది సీనియర్ నేతలతో కూడిన బృందం మహానాడు సందర్భంగా దిశానిర్దేశం చేస్తారని పల్లా శ్రీనివాసరావు పేర్కొన్నారు.

## ఏపీఎస్ఆర్టీసీ టికెట్ ఛార్జీలు పెంపు, ప్రైవేటీకరణ అంశం.. ఆర్టీసీ ఛైర్మన్ కీలక వ్యాఖ్యలు

**అమరావతి, మే17:** ఏపీఎస్ఆర్టీసీ ప్రైవేటీకరణ పేరుతో జరు గుతున్న ప్రచారంపై ఆర్టీసీ ఛైర్మన్ కొనకళ్ల నారాయణ రావు క్లారిటీ ఇచ్చారు. తన వ్యాఖ్య ల్ని వక్రీకరించారని కొనకళ్ల తెలిపారు.. తాను విద్యుత్ బస్సుల అంశాన్ని గురించి ప్రస్తావిస్తే కొంతమంది తప్పుడు ప్రచారం చేస్తున్నా రన్నారు. విద్యుత్ బస్సుల్ని కేంద్రం ఇస్తోందని.. వాటి నిర్వహణ బాధ్యతల్ని ప్రైవేట్ సంస్థలకు వారే అప్పగిస్తున్నారన్నారు. అలాగే ఆర్టీసీ ఛా ర్జీల పెంపు అంశంపై కూడా క్లారిటీ ఇచ్చారు. ఆర్టీసీ అంశంలో తాను వ్యాఖ్యల్ని వక్రీకరిం చారన్నారు ఆంధ్రప్రదేశ్ ఆర్టీసీ ఛైర్మన్ కొకనళ్ల నారాయణరావు. కొంతమంది తన చెప్పిన మాటల్ని పూర్తిగా వినకుండా వక్రీకరి ంచడం సరికాదన్నారు. ఆర్టీసీని ప్రైవేటీకరణ చేస్తు న్నామంటూ జరుగుతున్న ప్రచారం అవాస్తవమని.. ఎవరూ ఈ ప్రచారాన్ని నమ్మొద్దని సూచి ంచారు. దేశవ్యాప్తంగా కేంద్రం కొత్తగా విద్యుత్ బస్సుల్ని అందిస్తోందని.. ఆ బస్సుల్ని ప్రైవేటీకరణ చేస్తోందన్నారు. కేంద్రం ప్రైవేట్ సంస్థల్ని విద్యుత్తు బస్సుల నిర్వహణ కోసం టెండర్లు పిలిచిన విషయాన్ని గుర్తు చేశారు. టెండర్లు దక్కించుకున్న ప్రైవేట్ సంస్థలు పెట్టుబడితో పాటుగా నిర్వహణ, డ్రైవర్లను కూడా నియమిం చుకుంటారన్నారు కొనకళ్ల నారాయణ . ఆర్టీసీ నుంచి కేవలం కండక్టర్లను మాత్రమే ఇస్తుందన్నారు. ఆర్టీసీనే విద్యుత్తు బస్సులను పూర్తిగా నిర్వహించాలని కార్మికులు డిమాండ్ చేస్తున్నారని ప్రస్తావన వచ్చిన సమయంలో తాను చేసి వ్యాఖ్యల్ని




పూర్తిగా వినకుండా ఆర్టీసీనే ప్రైవేటీకరణ చేస్తున్నారని వక్రీకరి ంచడం సరికాదని మండిపడ్డారు. కేంద్రమే ఈ విద్యుత్ బస్సులకు కావాల్సిన ఛార్జింగ్, సబ్ స్టేషన్లకు నిధులు కేటాయిస్తోందన్నారు. ఆర్టీసీలో మరిన్ని ప్రైవేటు బస్సులను ప్రవేశ పెట్టడం తప్పనిసరి అవుతోందని.. ప్రస్తుత పరిస్థితుల్లో తప్పడం లేదన్నారు కొనకళ్ల నారా యణరావు . రాష్ట్రంలో 750 విద్యుత్ బస్సులు రాబోయే రెండు నెలల్లో వినియోగంలోకి వస్తాయన్నారు. ఇంధన పొదుపుతో పాటు పర్యావరణ పరిరక్షణలో భాగంగా ఎంతో ఉపయోగంగా ఉంటాయంటున్నారు. కేంద్రం రాయితీ ఇస్తున్నా సరే ఆర్టీసీకి ఈ విద్యుత్ బస్సుల్ని కొనుగోలుచేయడం సాధ్యం కాద న్నారు. ఒక్కో బస్సు ధర ఏకంగా రూ.1.70 కోట్లు ఉందని గుర్తు చేశారు. ప్రస్తుతం రాష్ట్రంలో 10 వేల బస్సులు ఉంటే.. వాటి బదులు విద్యుత్ బస్సులు తీసుకురావాలంటే ఏకంగా రూ.15వేలకోట్ల వరకు అవుతుందని అంచనాలు ఉన్నాయన్నారు. ప్రైవేటు బస్సులతో ఆర్టీసీపై ఆర్థికభారం తప్పుతుందన్నారు కొనకళ్ల నారాయణరావు.

## బస్సు ఎక్కుతున్నట్లు నటిస్తూ దొంగల చేతివాటం.. 35 తులాల బంగారం చోరీ..

**విశాఖపట్నం, మే 17:** విశాఖలోని ప్రధాన ఆర్టీసీ కాంప్లెక్స్‌లో ఇద్దరు మహిళలు చేతివాటం ప్రదర్శించారు. ప్రయాణికుల రద్దీని ఆసరాగా చేసుకుని భారీ చోరీకి పాల్పడ్డారు. కాకినాడ వెళ్లేందుకు బస్సు ఎక్కుతున్న ఒక మహిళా ప్రయాణికురాలిని లక్ష్యంగా చేసుకున్నారు. బాధితురాలు కాకినాడ వెళ్లే బస్సు ఎక్కుతున్న సమయంలో నిందితులైన ఇద్దరు మహిళలు కూడా ప్రయాణికుల్లా నటిస్తూ ఆమె వెనుక చేరారు. బస్సు ఎక్కే క్రమంలో నెట్టుకుంటూ వెళ్తున్నట్లు నటిస్తూ, అత్యంత చాకచక్యంగా బాధితురాలి బ్యాగు జిప్ తీసి, అందులో ఉన్న 35 తులాల బంగారు ఆభరణాలను అప హరి ంచారు. నగలు చేతికి చిక్కగానే వారిద్దరూ అక్కడి నుంచి గుట్టుచప్పుడు కాకుండా పరారయ్యారు. కొంతసమయం తర్వాత బ్యాగు తెరిచి



చూసుకున్న బాధితురాలు.. అందులో నగలు లేకపోవడంతో షాక్‌కు గురైంది. వెంటనే ఆర్టీసీ కాంప్లెక్స్ అధికారులు, పోలీసులకు ఫిర్యాదు చేసింది. పోలీసులు రంగంలోకి దిగి కాంప్లెక్స్‌లోని సీసీటీవీ ఫుటేజీలను పరిశీలించగా, ఇద్దరు మహిళలు ప్రయాణికురాలి బ్యాగులోంచి నగలు దొంగిలిస్తున్న దృశ్యాలు కనిపించాయి. బాధితుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు. సీసీటీవీ విజువల్స్ ముమ్మరం చేశారు.

## కాకినాడ జిల్లాలో విషాదం.. నవవధువు ఆత్మహత్య

**కాకినాడ, మే 17 :** కాకినాడ జిల్లా కిర్లంపూడి మండలం గోనేడు గ్రామంలో విషాద ఘటన చోటుచేసుకుంది. నవవధువు సత్యంశెట్టి వెంకటలక్ష్మి(25) ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుంది. ఈ ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసు కుని దర్యాప్తు చేపట్టారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. పెద్దాపురం మండలం మర్లవ గ్రామానికి చెందిన గాది కోటేశ్వరరావుతో వెంకటలక్ష్మి వివాహం ఈ ఏడాది ఏప్రిల్ 25వ తేదీన జరిగింది. అయితే వివాహం జరిగి నెలరోజులు కూడా గడవకముందే ఆమె మృతిచెందడంతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. వెంకటలక్ష్మి ఆత్మహత్యకు భర్త, అత్తింటి వారి వేధింపులే కారణమని ఆమె కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. పెళ్లి తర్వాత నుంచి మానసికంగా వేధింపులకు గురిచేశారని వారు పేర్కొన్నారు. ఈ ఘటనపై సమాచారం అందుకున్న కిర్లంపూడి పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు



చేసిన పోలీసులు అన్ని కోణాల్లో దర్యాప్తు చేపట్టారు. ఈ ఘటనపై కుటుంబ సభ్యుల వాంగ్మూలాలను నమోదు చేస్తున్నట్లు సమాచారం. నవవధువు మృతి అలముకున్నాయి.

# 'డార్లింగ్.. నీ కోసం పేపర్ లీక్ చేస్తా'.. విద్యార్థినితో ప్రొఫెసర్ ఆడియో లీక్




**ఢిల్లీ :** నీట్ పేపర్ లీక్ వ్యవహారం ఇప్పుడు దేశం మొత్తం తీవ్ర చర్చనీయాంశంగా మారిన వేళ.. ఈ ఘటనకు సంబంధించి అనేక విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. ఈ క్రమంలోనే తాజాగా ఓ ప్రొఫెసర్.. ఒక విద్యార్థినితో మాట్లాడిన ఫోన్ కాల్ ఆడియో లీక్ అయింది. అందులో ఆ విద్యార్థిని పట్ల అసభ్యకరంగా మాట్లాడిన ఆ ప్రొఫెసర్.. డార్లింగ్.. నీ కోసం పేపర్ లీక్ చేస్తా అంటూ పేర్కొనడం గమనార్హం. దీంతో రంగంలోకి దిగిన పోలీసులు అతడిని అరెస్ట్ చేసి విచారణ జరుపు తున్నారు. దేశవ్యాప్తంగా సంచలనం రేపుతున్న నీట్ యూజీ పేపర్ లీక్ ఘటనలో దర్యాప్తు ముమ్మరం అయింది. దేశంలోని వివిధ రాష్ట్రాలకు చెందిన నిందితులను ఒక్కొక్కరుగా పోలీసులు అరెస్ట్ చేస్తున్నారు. నీట్ పేపర్ తయారీ దగ్గరి నుంచి.. లీక్ కావడం వరకు అన్ని స్థాయిల్లో అవకతవకలకు పాల్పడిన నిందితులను పట్టుకునేందుకు చర్యలు చేపట్టారు. ఈ క్రమంలోనే చిన్న చిన్న ఆధారాలను కూడా వదలకుండా.. విచారణ జరుపుతున్నారు. ఈ నేపథ్యంలోనే తాజాగా ఓ వ్యవహారం వెలుగులోకి వచ్చింది. పరీక్షలకు ముందు ఓ ప్రొఫెసర్ విద్యార్థినితో అసభ్యకరంగా మాట్లాడినట్లు ఆరోపణలు రాగా.. విచారణ చేపట్టిన పోలీసులు ఆ ప్రొఫెసర్‌ను అరెస్ట్ చేశారు. అయితే ఈ ఘటన నీట్ పేపర్ లీకేజీకి సంబంధం లేకపోయినా.. విద్యార్థినిని వేధించడం, పేపర్ లీక్ చేస్తానని చెప్పడం వంటి వాటిపై దర్యాప్తు చేస్తున్నారు.

ఉత్తర్‌ప్రదేశ్‌కు చెందిన ఒక ప్రొఫెసర్.. విద్యార్థినిపై వేధింపులకు దిగాడు. ఫోన్‌లోనే అసభ్యకరంగా మాట్లాడుతూ.. ఆమెను తీవ్ర మానసిక వేదనకు గురి చేశాడు. లఖ్‌నవూ యూనివర్సిటీకి చెందిన 40 ఏళ్ల అసిస్టెంట్ ప్రొఫెసర్ పరమ్‌జిత్ సింగ్ ఆడియో క్లిప్ వైరల్ కావడంతో.. దాని ఆధారంగా పోలీసులు ఆయనను అరెస్ట్ చేశారు. బీఎస్సీ విద్యార్థినితో మాట్లాడిన పరమ్‌జిత్ సింగ్.. ఆమెను తన వద్దకు రప్పించుకునేందుకు అన్ని రకాల ప్రయత్నాలు చేశాడు. అంతేకాకుండా డార్లింగ్.. నీకోసం పేపర్ లీక్ చేస్తా అంటూ ఫోన్ కాల్‌లోనే మాట్లాడటంతో వ్యాఖ్యలు చేశారు. అయితే ఎగ్జామ్స్‌కు ముందు తన వద్దకు రావాలని, తనను కలవాలని ఆ ప్రొఫెసర్.. విద్యార్థినిపై వేధింపులకు దిగాడు. అయితే తాను పరీక్షల కోసం బాగా చదువుకున్నానని.. సిలబస్ మొత్తం కూడా పూర్తి చేశానని ఆ విద్ష?ర్థిని సమాధానం ఇచ్చింది. అయినప్పటికీ పరమ్‌జిత్ సింగ్ నుంచి ఆమెకు వేధింపులు ఆగలేదు. దీంతో తీవ్ర మనస్తాపానికి గురైన ఆ యువతి.. లఖ్‌నవూ యూనివర్సిటీ అధికారులకు పరమ్‌జిత్ సింగ్‌పై ఫిర్యాదు చేసింది. ఈ క్రమంలోనే యూనివర్సిటీ అధికారులు ఇచ్చిన సమాచారంతో రంగంలోకి దిగిన పోలీసులు.. పరమ్‌జిత్ సింగ్‌ను అరెస్ట్ చేశారు. మరోవైపు.. ఆ విద్యార్థిని కోసం పేపర్ లీక్ చేస్తానని ప్రొఫెసర్ చెప్పిన మాటలతో అలర్ట్ అయిన లఖ్‌నవూ యూనివర్సిటీ.. ఈ మొత్తం ఘటనపై నిజానిజాలు తేల్చేందుకు నిజనిర్ధారణ కమిటీని ఏర్పాటు చేసింది. అయితే అరెస్ట్ తర్వాత స్పందించిన పరమ్‌జిత్ సింగ్.. యూనివర్సిటీ అంతర్గత రాజకీయాల్లో తనను ఇరికించి బలి పశువును చేశారని ఆరోపించారు. గత కొన్ని రోజులుగా నీట్ పేపర్ లీకేజీ వ్యవహారం దేశం మొత్తం తీవ్ర సంచలనం రేపుతున్న వేళ.. లఖ్‌నవూ యూనివర్సిటీ ప్రొఫెసర్‌పై ఇలాంటి పేపర్ లీక్ ఆరో దుమారం రేపుతోంది.

# మోదీ అప్పీల్‌తో అధికారుల విదేశీ పర్యటనలపై గోవా సర్కార్ నిషేధం



**పనజి:** ప్రజలు ఆర్థిక క్రమశిక్షణ పాటించాలంటూ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చేసిన విజ్ఞప్తిపై బీజేపీ సారథ్యంలోని గోవా ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టింది. ప్రభుత్వాధికారుల విదేశీ పర్యటనలపై నిషేధం విధించింది. ఇప్పటికే ప్రభుత్వ ఆమోదం లభించిన అన్ని విదేశీ పర్యటనలను రద్దు చేస్తున్నట్టు గోవా ముఖ్యమంత్రి ప్రమోద్ సావంత్ ప్రకటించారు. ఈమేరకు ప్రభుత్వ కార్యాలయాలకు ఆదేశాలు జారీ చేశారు. తదుపరి ఆదేశాలు ఇచ్చేంత వరకూ ఈ నిషేధం అమల్లో ఉంటుందని ప్రభుత్వ ప్రకటన పేర్కొంది. పర్యాటక ప్రాంతం కావడంతో గోవాలోని పలు శాఖల అధికారులు తరచు స్టడీ టూర్స్ కోసం విదేశాలకు వెళ్తుంటారు. విదేశీ పర్యటనలకు టూరిజం శాఖ ఎక్కువ మొత్తాన్ని వెచ్చిస్తూ ఉంటుంది. సీనియర్ అధికారులు ఎక్స్‌పోలు, ట్రావెల్ మీట్స్ కోసం విదేశాలకు వెళ్తుంటారు. వ్యక్తిగత భద్రత సగానికి తగ్గింపు ప్రధానమంత్రి పిలుపు మేరకు ప్రమోద్ సావంత్ తన భద్రతా కాన్వాయ్‌ను కూడా సగానికి సగం తగ్గించారు. ఎలక్ట్రానిక్ వాహనాల వినియోగానికి నిర్ణయం ఆదేశాలిచ్చారు.

# యూపీలో బుల్డోజర్ యాక్షన్... 240 లాయర్ ఛాంబర్ల కూల్చివేత షురూ



**లఖ్‌నవూ:** ఉత్తరప్రదేశ్‌లోని లఖ్‌నవూలో అక్రమ కట్టడాల కూల్చివేతకు యోగి ఆదిత్యనాథ్ సర్కార్ మరోసారి 'బుల్డోజర్ యాక్షన్'కు దిగింది. జిల్లా మెజిస్ట్రేట్ కార్యాలయం వెలుపల 240 లాయర్ ఛాంబర్ల కూల్చివేత పనులు అదివారంనాడు ప్రారంభం కావడంతో ఒకింత ఉద్రిక్తత చోటుచేసుకుంది. పాత హైకోర్టు కాంప్లెక్స్, సెషన్స్ కోర్టు, రిజిస్ట్రీ కార్యాలయం, డీఎం కార్యాలయం సమీపంలోని అక్రమ కట్టడాలను బుల్డోజర్లతో తొలగిస్తున్నారు.


ఛాంబర్ల అక్రమ నిర్మాణాలపై ప్రజాప్రయోజనాల వ్యాజ్యం దాఖలు కావడంతో వాటి కూల్చివేతకు హైకోర్టు ఆదేశాలిచ్చింది. అక్రమ కట్టడాలను మున్సిపల్ కార్పొరేషన్ గుర్తించి వాటిపై గత మంగళవారంనాడు నోటీసులు అంటించింది. మే 16వ తేదీలోగా ఆక్రమణదారులు ఆ కట్టడాలను తొలగించాలని ఆదేశించింది. లాయర్ల నిరసన.. స్వల్పంగా లాఠీచార్జి స్వాస్థ్య భవన్ క్రాసింగ్ వద్ద కూల్చివేత డ్రైవ్ ప్రారంభం కావడంతో లాయర్లు నిరసనకు దిగారు. కూల్చివేతలను నిలిపివేయాలంటూ బుల్డోజర్లను అడ్డుకుని బైఠాయించారు. అఖండ రామాయణ పఠనం సాగించారు. ఆందో ళనకారులను చెదరగొట్టేందుకు పోలీసులు స్వల్పంగా లాఠీచార్జి జరిపారు. అనంతరం కూల్చి వేతల ప్రక్రియ ప్రారంభమైంది. నిరసనల్లో బ్రాహ్మణులపై పోలీసులు లాఠీలు ఝుళిపించారని పలువురు లాయర్లు ఆరోపించారు. లఖ్‌నవూ సెషన్స్ కోర్టులో 27,000 మంది లాయర్లు ఉండగా, పరిమిత సంఖ్యలో మాత్రమే ఛాంబర్లు ఉన్నాయి. దీంతో రిజిస్ట్రీ కార్యాలయం మార్గంలోని ఒక డ్రైనేజీని ఆక్రమించి లాయర్లు ఛాంబర్లు నిర్మించినట్టు ఆరోపణలున్నాయి. అయితే నోటీసుల తర్వాత చాలామంది లాయర్లు తమ ఛాంబర్లను స్వచ్ఛందంగా తొలగించారు. కాగా, హైకోర్టు ఆదేశాల ప్రకారమే తాము అక్రమ కట్టడాల కూల్చివేతలు చేపట్టామని, తమకు సహకరించాల్సిందిగా లాయర్లను కోరామని, తగినంత పోలీసు బలగాలను మోహరించామని డీసీపీ (వెస్ట్) కమలేష్ దీక్షిత్ తెలిపారు.

# కాంగ్రెస్ ఆఫీస్‌లో విచిత్ర దొంగతనం.. ఛీ ఛీ అవి కూడానా.. ఐ లవ్ యూ అని రాసి వెళ్లిన దొంగలు



**ఢిల్లీ :** కాంగ్రెస్ పార్టీ ఆఫీసులో దొంగతనం జరిగింది. ఆఫీసులో ఏర్పాటు చేసిన నల్లాలకు ఉండే ట్యాప్‌లను దొంగలు ఎత్తుకెళ్లిపోయారు. అంతటితో ఆగకుండా అక్కడ ఐ లవ్ యూ అని రాసి వెళ్లారు. ఇక ఆ కాంగ్రెస్ ఆఫీసులో చోరీ జరగడం ఇది మూడోసారి కావడం గమనార్హం. పదే పదే తమ ఆఫీసులో దొంగతనం జరగడం పట్ల హస్తం పార్టీ నేతలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇంతకీ ఈ విచిత్ర దొంగతనం ఎక్కడ జరిగింది. ఆ సంగతులేంటో ఈ స్టోరీలో చూద్దాం. కొన్ని కొన్ని దొంగతనాలు చాలా వింతగా ఉంటాయి. కొండను తవ్వి ఎలుకను పట్టినట్లు.. భారీ దొంగతనానికి వచ్చి దొంగలు చిల్లర సామాన్లు ఎత్తుకుపోవడం మనం చూస్తూ ఉంటాం. ఇలాంటి దొంగతనాలు చూసినపుడు, వాటి గురించి విన్నప్పుడు అయ్యో అనడం మానేసి పొట్ట చెక్కలయ్యేలా నవ్వు వస్తుంటుంది. తాజాగా ఛత్తీస్‌గఢ్‌లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన ఓ దొంగతనం ఇప్పుడు ఇదే రకంగా మారింది. ఆఫీసులోని నల్లా ట్యాప్‌లు చోరీకి గురి కావడం ఇప్పుడు తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఛత్తీస్‌గఢ్‌లోని అంబికాపూర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆఫీసులో ఈ వింత చోరీ జరిగింది. ఆఫీసులోని బాత్రూంలలో ఏర్పాటు చేసిన 72 స్టీల్ నల్లా ట్యాప్‌లను గుర్తు తెలియని వ్యక్తులు దొంగిలించారు. అయితే ఇప్పటికే ఈ ఆఫీసులో రెండు సార్లు దొంగతనాలు జరిగాయని.. ఇప్పుడు జరగడం ముచ్చటగా మూడోసారి అని కాంగ్రెస్ పార్టీ నేతలు చెప్పారు. అయితే అంబికాపూర్ నగరంలో అత్యంత రద్దీగా ఉండే ప్రాంతమైన గాంధీ చౌక్ సమీపంలోని రాజీవ్ భవన్‌లో ఉన్న కార్యాలయంలో ఈ వరుస దొంగతనాలు జరగడంపై ఆ పార్టీ నేతలు తీవ్రంగా మండిపడుతున్నారు. ఇక ఆ నీళ్ల ట్యాప్‌లను దొంగిలించిన తర్వాత దొంగలు బయటికి వెళ్లిపోయే ముందు (ఐ లవ్ యూ అంబికాపూర్) అంటూ రాసి వెళ్లడం గమనార్హం. ఈ ఘటనపై స్పందించిన కాంగ్రెస్ నేతలు.. అంబికాపూర్‌లో శాంతి భద్రతల పరిస్థితులు ఏ విధంగా ఉన్నాయో ఈ 3 దొంగతనాలు వెల్లడిస్తున్నాయని.. అదే సమయంలో పోలీసులు, నగరంలో భద్రతా పరిస్థితులపైనా తీవ్ర విమర్శలు చేశారు. ఇక ఈ ఘటన జరిగిన తర్వాత ఆ పార్టీ ఆఫీసును పరిశీలించిన కాంగ్రెస్ నాయకుడు బాలకృష్ణ పాఠక్.. తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. డ్రగ్స్, గంజాయికి బానిసైన వ్యక్తులు లేదా సంఘ వ్యతిరేక శక్తులే ఈ చోరీలకు పాల్పడి ఉంటారని ఆయన అనుమానం వ్యక్తం చేశారు. అంబికాపూర్ నగరంలో నేరాలు రోజురోజుకూ పెరిగి పోతున్నాయని.. పోలీసులు నిర్వహిస్తున్న రాత్రి గస్తీ కేవలం పేరుకే పరిమితమైందని ఆరోపించారు. నగరంలోని రద్దీగా ఉండే ప్రాంతంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ఆఫీసుకో భద్రత లేకపోతే.. ఇక సాధారణ ప్రజల పరిస్థితి ఎలా ఉంటుందో అర్థం చేసుకోవచ్చని పేర్కొన్నారు. ఇక కాంగ్రెస్ పార్టీ నేతల ఫిర్యాదుతో ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు మొదలుపెట్టారు. వీలైనంత తొందర్లో దొంగలను పట్టుకుంటామని తెలిపారు. ఈ ఘటన ఇప్పుడు స్థానికంగా తీసింది.

# భారత్‌లో తొలిసారి పట్టుబడిన 'జీహాదీ' డ్రగ్.. యుద్ధానికి, దీనికి లింకేంటి?



**ఢిల్లీ :** అంతర్జాతీయ డ్రగ్స్ అక్రమ రవాణాపై భారత ప్రభుత్వం ఉక్కుపాదం మోపుతోంది. డ్రగ్స్ మాఫియాను అరికట్టడానికి అంతర్జాతీయ సహకారాన్ని బలోపేతం కోసం భారత్ తన వంతు ప్రయత్నాలు కొనసాగిస్తోంది. ఈ క్రమంలో ఇటీవల దేశ రాజధాని ఢిల్లీలో ఓ ప్రాంతంలో మే 11న సోదాలు నిర్వహించిన నార్కోటిక్స్ కంట్రోల్ బ్యూరో భారీ ఎత్తున డ్రగ్స్ స్వాధీనం చేసుకుంది. అక్కడ ఓ వ్యక్తిని అదుపులోకి తీసుకోగా.. అతడు ఇచ్చిన సమాచారం ఆధారంగా గుజరాత్‌లోని ముంద్రా పోర్టులో దాదాపు 200 కిలోల జిహాదీ డ్రగ్ పట్టుబడింది. దేశంలో తొలిసారి భారీ ఎత్తున జీహాదీ డ్రగ్ పట్టుబడింది. నార్కోటిక్స్ కంట్రోల్ బ్యూరో చేపట్టిన ఆపరేషన్‌లో భాగంగా వివాదాస్పద సింథటిక్ డ్రగ్ ' క్యాప్టగన్ 'ను స్వాధీనం చేసుకున్నట్టు కేంద్ర హోం మంత్రి అమిత్ షా శనివారం ప్రకటించారు. 'ఆపరేషన్ రేజ్‌పిల్'లో భాగంగా నిర్వహించిన సోదాల్లో దాదాపు రూ.182 కోట్ల విలువైన 'క్యాప్టగన్' ట్యాబ్లెట్లను గుర్తించినట్టు తెలిపారు. ఢిల్లీలోని నెబ్ సరాయ్ ప్రాంతంలో ఎన్సీబీ మే 11న ఈ ఆపరేషన్ నిర్వహించింది. ఢిల్లీలో 31.5 కిలోల క్యాప్టగన్ టాబ్లెట్లు దొరికాయని, వీటిని చపాతీ కటింగ్ మెషీన్‌లో రహస్యంగా దాచిపెట్టారని అన్నారు. జెడ్డా, సౌదీ అరేబియా గల్ఫ్ దేశాలకు ఈ డ్రగ్స్‌ను అక్రమంగా తరలించేందుకు ప్రయత్నించినట్లు అమిత్ షా తెలిపారు. అంతర్జాతీయ డ్రగ్స్ అక్రమ రవాణాతో సంబంధం ఉన్నట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న సిరియా పౌరుడ్ని అరెస్టు చేసినట్లు అధికారులు పేర్కొన్నారు. టూరిస్ట్ వీసాపై 2024 నవంబరు 11న భారత్‌కు వచ్చాడని, జనవరి 1, 2025తో గడువు ముగిసినా అక్రమంగా దేశంలో ఉన్నట్టు గుర్తించారు. అతడి ఇచ్చిన సమాచారం ఆధారంగా గుజరాత్‌లోని ముంద్రా పోర్ట్‌లో మే 14 సోదాలు నిర్వహించి, మూడు బ్యాగుల్లో దాచిన 196.2 కిలోల టాబ్లెట్లు స్వాధీనం చేసుకున్నారు. దీనిపై అధికారులు విచారణ చేపట్టినట్టు పేర్కొన్నారు.


అత్యంత చౌక ధరకు లభించే 'క్యాప్టగన్'ను 'జిహాదీ డ్రగ్', 'పేదవాడి కొకైన్'గా పిలుస్తారు. పశ్చిమాసియా దేశాలు, యుద్ధ ప్రాంతాల్లో ఈ డ్రగ్‌ను ఎక్కువగా వినియోగిస్తారు. సిరియా అంతర్యుద్ధం సమయంలో ఐసిస్ ఉగ్రవాదులు పెద్ద ఎత్తున దీనిని ఉపయోగించారు. ఈ డ్రగ్‌ను తీసుకుంటే ఎక్కువ గంటలు నిద్ర లేకుండా ఉండటం, అలసట, భయం లేకపోవడం వంటి ప్రభావాలను కలిగిస్తుంది. అందుకే దీనిని 'జిహాదీ డ్రగ్' అని అంటారు. 1960 దశకంలో దృష్టిలోపం, నార్కోలెప్సీ ఉన్న రోగులకు చికిత్సలో ఈ ఔషధాన్ని ఉపయోగించేవారు. అయితే, దీనిని ఉపయోగిస్తే ఆ మత్తు అలవాటుగా మారుతుందని చాలా దేశాలు నిషేధించాయి. కానీ ఇది అసలైంది కాదు. ప్రస్తుతం బ్లాక్ మార్కెట్‌లో మాత్రమే లభిస్తోంది. ఈ డ్రగ్‌లో రహస్యంగా యాంఫెటమైన్, మెతాంఫెటమైన్ వంటి హానికారక రసాయనాలను కలుపుతున్నారు. ఈ డ్రగ్ తీసుకున్న తర్వాత కొద్దిసేపు ఉత్సాహంగా ఉన్నప్పటికీ దీర్ఘకాలికంగా తీవ్ర మానసిక సమస్యలు, హింసాత్మక ప్రవర్తన వంటి దుష్పరిణామాలను కలిగిస్తుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఈక్వెడార్ నుంచి వచ్చిన ఒక కంటైనర్‌లో దాచి ఉంచిన 349 కిలోగ్రాముల కొకైన్‌ను ముంబయిలో ఇటీవల పట్టుబడిన నేపథ్యంలో తాజా ఘటన ప్రాధాన్యతను సంతరించుకుంది. మాదక ద్రవ్యాల అక్రమ రవాణా కోసం అంతర్జాతీయ సిండికేట్లు వాణిజ్య సరుకులను, కంటైనర్ల ద్వారా జరిగే వ్యాపార మార్గాలను వినియోగించుకుంటున్నారనడానికి ఇదో ఉదాహరణ. ఈ సిండికేట్‌కు సంబంధించిన సేకరణ మూలాలు, ఆర్థిక మరియు హవాలా సంబంధాలు, లాజిస్టిక్స్ మధ్యవర్తులు, అంతర్జాతీయ స్వీకర్తలు, మరియు విస్తృత అంతర్జాతీయ నెట్‌వర్క్‌ను గుర్తించడానికి ఎన్‌సిబి ఒక సమగ్ర దర్యాప్తును ప్రారంభించింది. మాదకద్రవ్యాల అక్రమ రవాణా మరియు దుర్వినియోగం అనే ప్రపంచ సమస్యకు సామూహిక ప్రతిస్పందనను నిర్ధారించడానికి, నిఘా సమాచార మార్పిడి, మాదకద్రవ్యాల కింగ్‌పిన్‌ల అప్పగింత, మరియు మాదకద్రవ్య ఉగ్రవాదం, డ్రగ్ కార్టెల్స్‌పై సమన్వయ చర్యల ద్వారా అంతర్జాతీయ సహకారాన్ని బలోపేతం చేయడానికి భారతదేశం కట్టుబడి ఉంది.

# దారుణం.. తాగడానికి డబ్బులు ఇవ్వలేదని యువకుడి తలలో..



**లక్నో, మే 17:** ఉత్తర్‌ప్రదేశ్‌లో దారుణ సంఘటన చోటుచేసుకుంది. మద్యం కొనుక్కోడానికి డబ్బులు ఇవ్వలేదన్న కోపంతో యువకుడిపై దాడి చేశారు అతడి మిత్రులు. అత్యంత పాశవికంగా యువకుడి తలలో మేకు కొట్టారు. తీవ్రంగా గాయపడ్డ యువకుడు ప్రస్తుతం ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. సంఘటనకు సంబంధించి పోలీసులు తెలిపిన వివరాల్లోకి వెళితే.. అలీగఢ్ జిల్లాలోని షాపూర్ కుతుబ్ గ్రామానికి చెందిన ఓ యువకుడికి మే 15వ తేదీన అతడి మిత్రులతో గొడవ జరిగింది. మిత్రులు మద్యం తాగడానికి డబ్బులు ఇవ్వమని యువకుడిని అడిగారు. ఇందుకు అతడు ఒప్పుకోలేదు. దీంతో వారు అతడితో గొడవ పెట్టుకున్నారు. విచక్షణా రహితంగా యువకుడిపై దాడి చేశారు. ఈ నేపథ్యంలోనే సుత్తె సాయంతో మేకును అతడి తలలో కొట్టారు. తీవ్రంగా గాయపడ్డ యువకుడిని కుటుంబసభ్యులు ఆస్పత్రికి తరలించారు. యువకుడి పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన వైద్యం కోసం జవహర్‌లాల్ నెహ్రూ మెడికల్ కాలేజీ ఆస్పత్రికి తీసుకెళ్లమని అక్కడి డాక్టర్లు చెప్పారు. కుటుంబసభ్యులు అతడిని జవహర్‌లాల్ నెహ్రూ మెడికల్ కాలేజీ ఆస్పత్రికి తీసుకెళ్లారు. ప్రస్తుతం అక్కడే చికిత్స పొందుతున్నాడు. సమాచారం అందుకున్న పోలీసులు ఆస్పత్రికి చేరుకున్నారు. కుటుంబసభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. ప్రస్తుతం ఈ సంఘటనకు సంబంధించిన వీడియో ఒకటి సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఆ వీడియోలో యువకుడు తలలో మేకుతో ఉన్న దృశ్యాలు ఉన్నాయి.

# కేరళం క్యాబినెట్ కూర్పు ఇదే.. సీఎం పదవి సహా కాంగ్రెస్‌కు 12 మంత్రి పదవులు



**తిరువనంతపురం:** కేరళలో కొత్త ప్రభుత్వం కొలువుతీరనుంది. కాంగ్రెస్ సారథ్యంలోని యునైటెడ్ డెమోక్రటిక్ ఫ్రంట్ ఈనెల 18వ తేదీ సోమవారంనాడు ప్రమాణస్వీకారానికి సిద్ధమవుతోంది. క్యాబినెట్ కూర్పు కోసం చర్చలు తుదిదశకు చేరుకున్నాయి. మంత్రి పదవులకు సంబంధించి భాగస్వామ్య పక్షాలు విస్తృత చర్చల అనంతరం ఒక అవగాహనకు వచ్చినట్టు యూడీఎఫ్ వర్గాలు ఆదివారంనాడు తెలిపాయి. కేరళం కొత్త ప్రభుత్వంలో ముఖ్యమంత్రి పదవితో సహా కాంగ్రెస్‌కు 12 క్యాబినెట్ బెర్తులు లభించనున్నాయి. యూడీఎఫ్ కీలక భాగస్వామి అయిన ఇండియన్ యూనియన్ ముస్లిం లీగ్ (ఐయూఎంఎల్)కు 5 మంత్రి పదవులు ఇవ్వనున్నట్టు తెలుస్తోంది. రివల్యూషనరీ సోషలిస్ట్ పార్టీ (ఆర్ఎస్‌పీ), కేరళ కాంగ్రెస్ (జోసెఫ్), కేరళ కాంగ్రెస్ (జాకోబ్), సీపీఎంలకు ఒక్కొక్క మంత్రి పదవి దక్కనున్నట్టు చెబుతున్నారు. అయితే అధికారికంగా మంత్రుల జాబితాను ప్రకటించాల్సి ఉంది. ఇటీవల జరిగిన కేరళం అసెంబ్లీ ఎన్నికల్లో 140 స్థానాలకు గాను యూడీఎఫ్ 102 సీట్లు గెలుచుకుని ఎల్డీఎఫ్ పదేళ్ల పాలనకు ఉద్వాసన పలికింది. ఎల్‌డీఎఫ్ కేవలం 35 సీట్లకు పరిమితమైంది. బీజేపీ 3 సీట్లలో విజయం సాధించింది.

# రాజధాని ఎక్స్‌ప్రెస్‌లో మంటలు.. రెండు కోచ్‌లు దగ్ధం



**తిరువనంతపురం :** నుంచి హజరత్ నిజాముద్దీన్ (ఢిల్లీ) వెళ్తున్న రాజధాని ఎక్స్‌ప్రెస్‌లో మంటలు చెలరేగాయి. ఆదివారం తెల్లవారుజామున 5 గంటల సమయంలో రాజస్థాన్‌లోని కోటా దగ్గర షార్ట్ సర్క్యూట్ కారణంగా మంటలు చెలరేగాయి. అధికారులు అప్రమత్తం కావడంతో పెద్ద ప్రమాదం తప్పింది.. రైలు నుంచి ఆ బోగీలను వేరు చేశారు. బోగీల నుంచి ప్రయాణికుల్ని ముందుగానే కిందకు దించడంతో పెద్ద ప్రమాదం తప్పింది.

మధ్యప్రదేశ్‌లో రైలు ప్రమాదం జరిగింది.. రాజధాని ఎక్స్‌ప్రెస్‌లో మంటలు కలకలం రేపాయి. త్రివేండ్రం నుంచి హజరత్ నిజాముద్దీన్ రాజధాని ఎక్స్‌ప్రెస్‌లో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. ఇవాళ తెల్లవారుజామున కోటా రైల్వే డివిజన్ పరిధిలోని రత్లాం స్టేషన్ నుంచి రైలు బయల్దేరగా.. ఆలోట్- విక్రమ్‌గఢ్ రైల్వే స్టేషన్ల మధ్యలో ఏసీ కోచ్ నుంచి భారీగా మంటలు ఎగిసిపడ్డాయి. రైలు కోచ్‌లో నుంచి మంటలు రావడాన్ని గార్డ్ గమనించి వెంటనే లోకో పైలట్‌ను అలర్ట్ చేశారు. వెంటనే రైలును అక్కడే నిలిపి వేయగా.. రైల్వే పోలీసులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకున్నారు. బోగీల్లోని ప్రయాణికుల్ని అప్రమత్తం చేసి కిందకు దించడంతో పెద్ద ప్రమాదం తప్పింది. అంతకముందు బోగీల్లో నుంచి ఒక్కసారిగా దట్టమైన పొగలు, మంటలు అంటుకోవడంతో ప్రయాణికులు భయంతో కేకలు వేశారు. రైల్వే అధికారులు వెంటనే రాజధాని ఎక్స్‌ప్రెస్ రైలు నుంచి మంటలు అంటుకున్న బోగీలను వేరు చేశారు. ఆ తర్వాత ఫైర్ సిబ్బంది అక్కడికి చేరుకుని మంటల్ని అదుపు చేశారు. ఇప్పటి వరకు ఎలాంటి ప్రాణనష్టం జరగలేదని చెబుతున్నారు. రాజధాని ఎక్స్‌ప్రెస్‌లో మంటలు చెలరేగిన ఘటన కారణంగా.. ఈ మార్గంలో వెళ్లే పలు రైళ్ల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. ఏసీ బోగీలో షార్ట్ సర్క్యూట్ కారణంగా ప్రమాదం జరిగినట్లు అనుమానిస్తున్నారు.. రైల్వే శాఖ ఈ ఘటనపై ఉన్నతస్థాయి దర్యాప్తునకు ఆదేశించింది. రైల్వే సిబ్బంది సకాలంలో స్పందించడంతో ప్రయాణికులు సురక్షితంగా బయటపడ్డారు.. పెద్ద ప్రమాదం తప్పింది. ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. రైలులో ఆన్‌బోర్డ్ గార్డు మంటలు చెలరేగుతున్న విషయాన్ని గమనించిన వెంటనే సమయస్ఫూర్తితో వ్యవహరించడంతో ప్రమాదం తప్పింది. ఆయన కొద్దిసేపు కూడా ఆలస్యం చేయకుండా మంటలంటుకున్న విషయాన్ని లోకోపైలట్‌తో పాటుగా రైల్వే అధికారులకు సమాచారం ఇచ్చారు. రైల్వే గార్డు అత్యవసరంగా రైలును నిలిపివేయడంతో పెద్ద ప్రమాదం తప్పింది. రైలు ఆగిన వెంటనే రైల్వే సిబ్బంది వేగంగా స్పందించి, మంటలు చెలరేగిన కోచ్‌ను రలు నుంచి వేరు చేశారు.

సోమవారం,
మే 18, 2026
నమస్తే భారత్ తెలుగు దినపత్రిక
NAMASTHE BHARAT TELUGU DAILY



## ఆత్రం బీంరావ్ కు సీఎం సహాయనిధి చెక్కు అందజేత బెజ్జుర్ మండల,కాంగ్రెస్ పార్టీ నాయకులు..



**కొమరంబీమ్ ఆసిఫాబాద్,:మే 17, :**కొమరం బీమ్ ఆసిఫాబాద్ జిల్లా బెజ్జూర్ మండలం పరిధిలోని డబ్బాగూడ గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబానికి చెందిన గిరిజన బిడ్డ ఆత్రం భీమ్రావు కు,ప్రభుత్వం నుండి మంజూరైన సీఎం సహాయనిధి చెక్కును ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఎమ్మెల్సీ దండేవిటల్ ఆదేశాల మేరకు బెజ్జూర్ మండల కేంద్రంలో కుటుంబ సభ్యులకు 60,000/-అరువై వేలు చెక్కును, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు కోద్ర జగ్గా గౌడ్, నాయకులు బూస శంకర్ యాదవ్, బండ వెంకటేష్,మల్లేష్, విష్ణుమూర్తి,రాందాస్, వినోద్,నందరాం, ఉత్తరయ్య, తదితరులు పాల్గొన్నారు..

## ఆన్లైన్ మందుల అమ్మకాలపై వ్యతిరేకత 20న మెడికల్ షాపుల బంద్ కు పిలుపు




**కాగజ్ నగర్ మండలం: మే 17 :**20న మెడికల్ షాపులు బంద్

ఆన్లైన్లో మందుల అమ్మకాలను వ్యతిరేకిస్తూ ఆల్ ఇండియా ఆర్గనైజేషన్ ఆఫ్ కెమిస్ట్స్ అండ్ డ్రగ్గిస్ట్స్ ఇచ్చిన బంద్ పిలుపు మేరకు ఈనెల 20న అన్ని మెడికల్ దుకాణాలు బంద్ చేయనున్నట్లు మెడికల్ అసోసియేషన్ సభ్యులు తెలిపారు. ఆదివారం జిల్లాకేంద్రంలో ఇందుకు సంబంధించిన పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, కోవిడ్ సమయంలో కేంద్రం ఇచ్చిన ఆదేశాలను రద్దు చేయాలని డిమాండ్ చేస్తున్నామని తెలిపారు. ఆన్లైన్లో నకిలీ, నాణ్యతలేని మందులు సరఫరా అవుతున్నాయని ఆరోపించారు. ప్రజల ఆరోగ్యం దృష్టిలో పెట్టుకుని ఆన్లైన్ సేవలను పూర్తిగా నిలిపివేయాలని డిమాండ్ చేస్తున్నామని అన్నారు. ఈ బంద్‌కు జిల్లా, పట్టణ రిటైల్ మెడికల్ అసోసియేషన్స్, హోల్‌సేల్ మెడికల్ అసోసియేషన్స్, మద్దతు తెలుపుతున్నట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ కెమిస్ట్స్ అండ్ డ్రగ్గిస్ట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు , కార్యదర్శి మరియు పట్టణ కెమిస్ట్ సోదరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభావంగా డాక్టర్ బి,ఆర్ అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ

### బాలాజీ అనుకోడ గ్రామంలో పూజ్య భంతే ధమ్మా సారధి చే అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ



**కొమరంబీమ్ ఆసిఫాబాద్ :మే 17 :**

కొమురంభీమ్ఆసిఫాబాద్ జిల్లా, చింతలమానేపల్లి మండలం, బాలాజీ అనుకోడ లో భారత రాజ్యాంగ నిర్మాత డా. బి ఆర్ అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ నిర్వహించారు.పూజ్య భంతే ధమ్మా సారధి నాగపూర్,అంబేద్కర్ విగ్రహ ప్రధాత మాజీ ఎంపీపీ దుబ్బుల నానయ్య,, భూమి ప్రదాత దుర్గం రుసయ్య తో కలిసి సిర్పూర్ నియోజకవర్గం శాసనసభ్యులు పాల్వాయి హరీష్, లతో అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ చేశారు.ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘము కమిటీ, భౌద్ధ సమాజ్, వివిద గ్రామాల నుండి భౌద్ధ సమాజ్ వివిధ రాజకీయాల అతీతంగా పలు పార్టీల నాయకులు, ప్రతినిధులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో అంగన్వాడి హెల్పర్ జంగిలి రమ మృతి

**-తన మరణంతో కోనాపురం గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి...**



**చెన్నారావుపేట: 17 మే**

వరంగల్ జిల్లా, చెన్నారావుపేట మండలం, కోనాపురం గ్రామంలోని అంగన్వాడి కేంద్రంలో హెల్పర్ గా విధులు నిర్వహిస్తున్న జంగిలి రామ అనారోగ్యంతో సోమవారం మృతి చెందారు.తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్న తనకు హైదరాబాదులో చికిత్స అందిస్తుండగా ఈ విషాదం జరిగినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో చిన్నారులకు, గర్భిణీ స్త్రీల ఆరోగ్య, సంక్షేమం పట్ల నిరంతరం సేవలందించి నేడు ఇలా విషాదం జరగడం పట్ల గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.మృతురాలి భర్త జంగిలి కుమారస్వామి కూడా గత 20 సంవత్సరాల క్రితమే మరణించినట్లు, వారికి ఒక కూతురు తేజ (25సం.) ఉన్నట్లు గ్రామస్తులు తెలిపారు. వెంటనే అంగన్వాడి ఉన్నత అధికారులు స్పందించి మృతురాలి కుటుంబానికి మట్టి ఖర్చులకు (దహన సంస్కారాలు) 10వేల రూపాయలు అందేలా చర్యలు చూపాలని, అలాగే ప్రభుత్వం నుండి ఆ కుటుంబానికి రావాల్సిన లబ్ధి, ఆర్థిక సహాయం అందించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## లబ్ధిదారుడికి 55,934 విలువైన చెక్ అందించిన మంత్రి



**పార్వతీపురం మన్యం జిల్లా సాలూరు మే 17 :**పాచిపెంట మండలం,పి. కొనవలస గ్రామానికి చెందినగునాపు సూర్యనారాయణ కు ముఖ్యమంత్రి సహాయ నిధి ?55,934 విలువైన చెక్ ను అందించారు.ఆర్థిక సహాయం అందినందుకు ధన్యవాదాలు తెలిపిన లబ్ధిదారులు తెలిపారు.ఆరోగ్య సమస్యల సమయంలో సీఎం సహాయనిధి ఎంతో దోహదపడిందని, ప్రజల కోసం ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని మంత్రి గుమ్మిడి సంధ్యారాణి అన్నారు.సీఎం నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ప్రతి పౌరునికి మద్దతుగా ప్రభుత్వం చర్యలు ఉంటాయని, పేదలను ఆదుకుంటామని మంత్రి సంధ్యారాణి తెలిపారు.

## మెపా వరంగల్ జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ గా ఉప్పరి నెహంత్ కుమార్ ముదిరాజ్ నియామకం

**-విద్యావంతులు, యువకులు మెపా లో భాగస్వామ్యం కావాలి: మెపా వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు పులి దేవేందర్ ముదిరాజ్..**



**చెన్నారావుపేట: 17 మే** ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ మెపా వరంగల్ జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ గా చెన్నారావుపేట మండలం, పాపయ్యపేట గ్రామానికి చెందిన ఉప్పరి నెహంత్ కుమార్ ముదిరాజ్ ను నియమిస్తూ మెపా వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు పులి దేవేందర్ ముదిరాజ్ ఆదివారం ఉత్తర్వులు జారీ చేసారు.ఈ సందర్భంగా పులి దేవేందర్ ముదిరాజ్ మాట్లాడుతూ: విద్యావంతులు, యువకులు మెపాలో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. హైదరాబాద్ కాగ్నిజెంట్ లో ఉద్యోగం చేస్తున్న నెహంత్ కుమార్ లాంటి యువత ముదిరాజ్ జాతి సేవకులుగా ముందుకు రావడం అభినందనియం అన్నారు. అనంతరం నేహంత్ కుమార్ కుమార్ ముదిరాజ్ మాట్లాడుతూ: తనకు వరంగల్ జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ నియామకం చేసిన రాష్ట్ర అధ్యక్షులు పులి దేవేందర్ ముదిరాజ్ కు,రాష్ట్ర ఉపాధ్యక్షులు పొన్నం రాజు ముదిరాజ్, రాష్ట్ర కార్యదర్శి నీరటి రాజు ముదిరాజ్, వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులు సంకెళ్ళ శ్రీధర్ ముదిరాజ్ లకు ధన్యవాదాలు తెలిపి, ముదిరాజ్ సమాజం కోసం నా వంతు కృషి చేస్తానని అన్నారు.

## టేకుచెట్ల అసలు దొంగను పట్టుకోవాలి...!

**పార్వతీపురం రూరల్ ,మే 17,**

పార్వతీపురం మండలం అడారు పాఠశాలలో టేకు చెట్లును మాయం చేసిన అసలు దొంగను పట్టుకోవాలని భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా డిసిసి అధ్యక్షులు వంగల దాలినాయుడు, జిల్లా కమిటీ ఉపాధ్యక్షులు గేదెల రామకృష్ణ, ఓబిసి చైర్మన్ సిరిసిపల్లి సాయి శ్రీనివాస్, ఏవో గంట మోహన్ రావు, జిల్లా మహిళా నాయకులు గొట్టాపు రేణుక తదితరులు టేకు చెట్లు మాయమైన అడారు పాఠశాల ప్రాంగణాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టేకు చెట్లు మాయమైన విషయాన్ని పత్రికల్లో వచ్చాక గాని స్పందించని పాఠశాల హెడ్మాస్టర్ తో పాటు, అడారు ప్రాంతంలో విధులు నిర్వహిస్తున్న అటవీశాఖ సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని కోరారు. పాఠశాల ప్రాంగణంలో 19 చెట్లు మాయమైనట్లు వినికిడి అన్నారు. ఫారెస్ట్ అధికారులు మాత్రం 14 చెట్లని చెప్పటం వెనుక మర్మం ఏంటని ప్రశ్నించారు. మిగతా ఐదు చెట్లు మాటేమిటి అని ప్రశ్నించారు. ఇదిలా ఉండగా అడారు గ్రామం నుండి సీతానగరం మండలం నిడగల్లు షామిల్లుకు టేకు చెట్లు తరలించిన వాహనాల మాటేమిటి అని ప్రశ్నించారు. వాటిని సీట్



చేసేందుకు అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదన్నారు. మాయమైన టేకు చెట్లు విలువ ఎనిమిది లక్షలేనా...? అంతకుమించి ఉంటుందా...? అని ప్రశ్నించారు. సంబంధిత అధికారులు 19 టేకు చెట్లకు సంబంధించి ప్రజలకు లెక్కలు చెప్పాలన్నారు. టేకు చెట్ల మాయం వెనుక అధికార పార్టీకి చెందిన ఓ పెద్ద ఉన్నారంటూ పత్రికల్లో వస్తున్న కథనాలు చూస్తే సంబంధిత ఫారెస్ట్, పోలీస్, రెవెన్యూ, విద్యాశాఖ అధికారులు రాజకీయ ఒత్తిళ్లకు తలోగ్గినట్లు అనుమానాలు కలుగుతున్నాయన్నారు. ఎందుకంటే మొక్కుబడిగా ముగ్గురికి ఆలస్యంగా నోటీసులు జారీ చేయటం చూస్తుంటే అనుమానాలు బలపడుతున్నాయన్నారు. పాఠశాల ఆవరణలో దొంగిలింపబడిన టేకుచెట్ల వ్యవహారంలో ఇండియన్ ఫారెస్ట్ యాక్ట్ 1927 తో పాటు రాష్ట్ర అటవీ హక్కుల చట్టం ప్రకారం దోషులను శిక్షించాలన్నారు. రాష్ట్ర అటవీ చట్టాల ప్రకారం దొంగతనానికి పాల్పడిన వారికి జైలు శిక్ష, భారీ జరిమానా విధించాలన్నారు. వాహనాలను జప్తు చేయాలన్నారు. ట్రీ రిజర్వేషన్, వాల్టా చట్టాల ప్రకారం కేసులు నమోదు చేయాలన్నారు. పోలీస్ అధికారులు స్పందించి కలప దొంగతనం అనేది కేవలం అటవీ నేరంగానే కాకుండా సాధారణ నేరంగా కూడా పరిగణించాలన్నారు. ఇండియన్ పీనల్ కోడ్ ఐపిసి సెక్షన్ 379 ప్రకారము లేదా ప్రస్తుతం బి.ఎన్.ఎస్. లోని సెక్షన్ల ప్రకారం శిక్షించాలన్నారు. చెట్లు దొంగతనం జరిగి దాదాపు 20 రోజులు కావస్తున్నా అధికారుల నత్తనడక చర్యలు చూస్తుంటే అసలు దోషులను తప్పించే ప్రయత్నంలో తాత్సారం చేస్తున్నారన్న అనుమానాలు కలుగుతున్నాయన్నారు. తక్షణమే ఆయా శాఖ అధికారులు స్పందించి టేకు చెట్ల మాయం వెనుక ఉన్న అసలు దొంగలను పట్టుకోవాలని డిమాండ్ చేశారు.

## ప్లాస్టిక్ పై భవిష్యత్తులో కఠిన చట్టాలు తేవాలి

**పార్వతీపురం మన్యం జిల్లా, సాలూరు, మే 17**

ప్లాస్టిక్ వినియోగాన్ని ఇకనుండి నేరంగా పరిగణించేలా భవిష్యత్తులో కఠిన చట్టాలు ప్రభుత్వాలు తీసుకురావాలి.. ఆ దిశగా ప్రభుత్వాలు అడుగులు వేయాలి.. ప్లాస్టిక్ రహిత సమాజమే ప్రజల ఆరోగ్య రక్షణ కు అసలైన మార్గమని శ్రీ వెంకట విద్యాగిరి పాఠశాల కరస్పాండెంట్, సామాజిక కార్యకర్త డాక్టర్ కోడూరు సాయి శ్రీనివాసరావు తన అభిప్రాయాన్ని తెలియజేశారు.. ఏదో ఒక రోజు మొక్కుబడిగా స్వచ్ఛ ఆంధ్ర, స్వర్ణాంధ్ర అని తిరిగితే సరిపోదని, నగరంలో ఉన్న అనేక స్వచ్ఛంద సంస్థలు తమ వంతుగా ముందుకు వచ్చి ప్రజలకు అవగాహన కల్పించాలని కోరారు.. ప్లాస్టిక్ వినియోగం వల్ల పర్యావరణం ప్రజా ఆరోగ్యం పై తీవ్రమైన ప్రభావం పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు ప్లాస్టిక్ కవర్ భూమిలో కలిసి పోవడానికి 16 నుంచి 20 ఏళ్లు అదేవిధంగా ప్లాస్టిక్ బాటిల్ అయితే భూముల్లో కరగడానికి 50 నుండి 60 ఏళ్ళు



పడుతుందని వివరించారు మన ఏపీలోనే 75 వేలకు పైగా కొత్త క్యాన్సర్ కేసులు నమోదయి అవుతున్నాయి ప్లాస్టిక్ వినియోగాన్ని ఇకనుండి నేరంగా పరిగణించేలా రానున్న కాలంలో కఠినమైన చట్టాలు ప్రభుత్వాలు తీసుకురావాలనే తీసుక అడుగులు వేయాలని ప్రభుత్వాన్ని కోరారు వ్యాపారులు, స్ట్రీట్ వెండర్లు వెంటనే ప్లాస్టిక్ వినియోగాన్ని నిలిపివేసి పర్యావరణహిత ప్రత్యమ్నాయాలను వినియోగించాలని విజ్ఞప్తి చేశారు.. ఈ ప్లాస్టిక్ నిర్మూలన కార్యక్రమం కేవలం ఒక రోజుకే పరిమితం చేయకుండా నెల రోజులపాటు క్షేత్రస్థాయిలో విస్తృతంగా ఎంతో అనుభవం ఉన్న సానిటరీ ఇన్స్పెక్టర్ బాలకృష్ణ నేతృత్వంలో నిరంతర పర్యవేక్షణ చేయాలని గ్రామ ,వార్డు స్థాయి వైద్య పంచాయితీ పారిశుద్ధ్య సిబ్బంది ప్రతి ఇంటికి వెళ్లి ప్లాస్టిక్ వల్ల కలిగే నష్టాలపై ప్రజలకు నిరంతరం అవగాహన కల్పించాలని కోరారు.. సాలూరు పట్టణానికి రికార్డు స్థాయిలో పూర్వవైభవాన్ని కచ్చితంగా తీసుకురావచ్చు అని తన అభిప్రాయాన్ని వెల్లబుచ్చారు.

## దుర్గా మందిరం వద్ద ఈస్ గాం ఆదివారం వారపు సంత

**మే 17 కాగజ్ నగర్** మండలం ఈస్ గాం లో నిత్యావసరాలు, కూరగాయలు కొనుగోలు చేసే కొను గోలు దారులతో సంత కిక్కిరిసిపోయింది. స్థానిక కూరగాయల సంతకు పోటెత్తిన ప్రజలు వ్యాపారులు ఆనందపడ్డారు. గ్రామీణ ప్రాంతాల్లోని వారపు సంతల జీవనం ఈరోజు ఈస్గామ్ సంతలోని ముఖ్యాంశాలు. ఈస్గామ్ మరియు దాని పరిసర ప్రాంతాల్లోని వారపు కూరగాయల సంత ప్రజలతో కిక్కిరి ి పోయింది. ఆదివారం కావడంతో, సమీప గ్రామాల ప్రజలు పెద్ద సంఖ్యలో సంతకు తరలివచ్చారు. ప్రజలు తాజా కూరగాయలు, పండ్లు మరియు నిత్యావసరాలు కొనడంలో నిమగ్నమవడంతో సంత



ప్రాంగణమంతా సందడిగా మారింది. తీవ్రమైన వేసవి ఎండ ఉన్నప్పటికీ, కొనుగోలుదారులు సాయంత్రం వేళల్లోనే తమ కొనుగోళ్లు చేయడానికి ఇష్టపడ్డారు. స్థానిక రైతులు మరియు చిన్న వ్యాపారులు తమ తాజాగా పండించిన ఉత్ప త్తులను సంతలో విక్రయించారు. ఈ వారపు సంత గ్రామీణ నివాసితులకు గొప్ప ఉపశమనం కలిగిస్తుందని, అన్ని రకాల వస వులు ఒకే చోట లభించడం వల్ల కొనుగోళ్లు సౌకర్యవ ంతంగా ఉంటాయని చాలా మంది వినియోగదారులు వ్యాఖ్యానించారు. మార్కెట్ కార్యకలాపాలు ఎలాంటి అం తరాయాలు లేకుండా సజావుగా సాగేలా చూసేందుకు, స్థానిక స మాజ నాయకులు మరియు వ్యాపారులు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

## వ్యవసాయ శాఖ పథకాల కొరకు రైతు గుర్తింపు కార్డ్ ఫార్మర్ రిజిస్ట్రీ నమోదు చేసుకోవాలి



**ఓదెల :మే 17 :** పెద్దపెల్లి జిల్లా ఓదెల మండల రైతులు తప్పకుండా వ్యవసాయ విస్తీర్ణ అధికారులు లేదా అందుబాటులోని మీ సేవ కేంద్రాల్లో రైతు గుర్తింపు కార్డ్ ఫార్మర్ రిజిస్ట్రీ కొరకు నమోదు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి భాస్కర్ ప్రకటనలో తెలిపారు. సంబంధిత రైతు వేదికల్లో వ్యవసాయ విస్తీర్ణ అధికారులు లేదా అందుబాటు లో ఉన్న మీ సేవ కేంద్రాల్లో నమోదు చేసుకోవాలన్నారు. దూర ప్రాంతాల్లో ఉన్న రైతులు సంబంధిత వ్యవసాయ విస్తీర్ణ అధికారి కి ఫోన్ కాల్ ద్వారా ఓటీపీ చెప్పి కూడా నమోదు చేసుకోవచ్చు అని తెలిపారు. నమోదు చేసుకొని రైతులకు ప్రభుత్వ పథకాలు అందటం లో ఇబ్బందులు వస్తాయి అని తెలిపారు. గడువు తేదీ ముగుస్తుంది కాబట్టి రైతులు వెంటనే నమోదు చేసుకోవాలి అని కోరారు.రెవెన్యూ గ్రామాల వారిగా ఇంకా నమోదు చేసుకోవాలని రైతుల కు వ్యవసాయ అధికారి తెలిపారు. నమోదు చేసుకొని వారు.

1) గూడెం 60 2) గుంపుల 94
3) ఇందుర్తి 404) కనగర్తీ 409
5) కొలనూర్ 5106) కోమీర 182
7) మడక 2018) నాంసానిపల్లి 172
9) ఓదెల 52410) పోత్కపల్లి 263
11) శానగోండ 176

## విద్యా వారోత్సవాల భాగంగా అభినందిస్తూ సన్మాన కార్యక్రమం




**ఓదెల :మే 17 :** పెద్దపెల్లి జిల్లా ఓదెల మండలంలోని కొలనూరు గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న విద్యా వారోత్సవాలలో భాగంగా పాఠశాలలో జరిగిన ఒక కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు నిట్టూరి ఏసు దాసు , సీనియర్ ఉపాధ్యాయులు మల్లయ్య, సీనియర్ గణిత ఉపాధ్యాయులు మందల శ్రీనివాస్ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పదవ తరగతి పబ్లిక్ పరీక్షలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన కొలిపాక అశ్విత, జోయా ఫిర్దోస్ , చీదురు అక్షయ్ విద్యార్థులను అలాగే వివిధ క్రీడాంశాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచి నేషనల్ స్థాయికి వెళ్లిన రేండ్ల శ్రావ్య,రేండ్ల సౌమ్యశ్రీలను అభినందిస్తూ సన్మానించడం జరిగింది.

అలాగే నిన్న జరిగిన డ్రాయింగ్, పాటలు, పద్యాల పోటీలలో మొదటి మూడు స్థానాలు సాధించిన కొలిపాక అశ్విత, నిత్యశ్రీ ,చిలుక కావ్యశ్రీ, చిలుక అలంకృతి, పల్లె అస్మిత విద్యార్థినీ విద్యార్థులకు బహుమతి ప్రధానం చేయడం జరిగింది.

# కోహ్లీ క్లాస్.. వెంకీ మాస్.. పంజాబ్ కింగ్స్‌కు భారీ టార్గెట్ ఫిక్స్ చేసిన ఆర్సీబీ..!



ఐపీఎల్ 2026లో పంజాబ్ కింగ్స్‌తో మ్యాచులో ఆర్సీబీ బ్యాటర్లు అదరగొట్టారు. ధర్మశాల వేదికగా జరుగుతున్న ఈ మ్యాచులో టాస్ ఓడి మొదట బ్యాటింగ్ చేసిన ఆర్సీబీ నిర్ణీత 20 ఓవర్లలో 4 వికెట్లకు 222 పరుగుల భారీ స్కోరు సాధించింది. ఓపెనర్ జాకబ్ బెథెల్ (11) త్వరగానే అవుటైనప్పటికీ.. స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ (37 బంతుల్లో 58), దేవ్‌దత్ పడిక్కల్ (25 బంతుల్లో 45) ఇన్నింగ్స్‌ను వేగంగా ముందుకు నడిపించారు. కెప్టెన్ రజత్ పటీదార్ స్థానంలో తుది జట్టులోకి వచ్చిన వెంకటేశ్ అయ్యర్ 40 బంతుల్లో 4 సిక్సర్లు, 8 ఫోర్లతో 73 పరుగులు చేసి అజేయంగా నిలిచాడు.ఐపీఎల్ 2026 పాయింట్స్ టేబుల్‌లో అగ్రస్థానమే లక్ష్యంగా పంజాబ్ కింగ్స్‌తో మ్యాచులో బరిలోకి దిగిన రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు భారీ స్కోరు చేసింది. ఓపెనర్ జాకబ్ బెథెల్ (11) మరోసారి విఫలమయ్యాడు. అయినా విరాట కోహ్లీ, వెంకటేశ్ అయ్యర్ హాఫ్ సెంచరీలతో చెలరేగడంతో ఆర్సీబీ 200లకు పైగా స్కోరు సాధించింది. ఈ మ్యాచులో టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు 4 వికెట్ల నష్టానికి 222 పరుగులు స్కోరు చేసింది.టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన ఆర్సీబీకి.. ఆదిలోనే షాక్ తగిలింది. వరుసగా అవకాశాలు అందుకుంటున్నా.. బెథెల్ మరోసారి విఫలమయ్యాడు. 7 బంతుల్లో 11 రన్స్ చేసి మరోసారి పెవిలియన్ చేరిపోయాడు అనంతరం క్రీజులోకి వచ్చిన దేవ్‌దత్ పడిక్కల్ ఎటాకింగ్ గేమ్ ఆడాడు. తొలి బంతికే సిక్స్ కొట్టి తన ఉద్దేశాన్ని చాటి చెప్పిన అతడు.. ఆ తర్వాత కూడా అదే జోరు కొనసాగించాడు. 25 బంతుల్లో 5 పరుగులు స్కోరు చేశాడు. ఇందులో 3 సిక్స్‌లు, 4 ఫోర్లు ఉన్నాయి.

ఈ సీజన్‌లో ఇంపాక్ట్ ప్లేయర్‌గా ఆర్సీబీ తరఫున ఆడుతున్న వెంకటేశ్ అయ్యర్.. ఈ మ్యాచులో నేరుగా తుది జట్టులోకి వచ్చాడు. రెగ్యులర్ కెప్టెన్ రజత్ పటీదార్ దూరం కావడంతో అయ్యర్ ప్లేయింగ్ లెవెన్‌లోకి వచ్చాడు. ఈ మ్యాచులో అసలైన ఇంపాక్ట్ చూపించాడు. గత మ్యాచులో శతక్కొట్టిన విరాట్ కోహ్లీ .. ఈ మ్యాచులో 37 బంతుల్లో 58 పరుగులు చేశాడు. భారీ షాట్ కొట్టే ప్రయత్నంలో క్యాచ్ ఔట్ అయ్యాడు. వెంకటేశ్ అయ్యర్ 40 బంతుల్లో 73 పరుగులు చేసి అజేయంగా నిలిచాడు. ఈ ఇన్నింగ్స్‌లో అతడు 4 సిక్స్‌లు, 8 ఫోర్లు కొట్టాడు. టిమ్ డేవిడ్ 12 బంతుల్లో 28 రన్స్ చేశాడు.మరోవైపు పంజాబ్ కింగ్స్ బౌలర్లలో హర్‌ప్రీత్ బ్రార్ అత్యధికంగా రెండు వికెట్లు తీశాడు. అర్షదీప్ సింగ్, యుజ్వేంద్ర చాహల్ ఒక్కో వికెట్ పడగొట్టారు. ప్రస్తుతం పాయింట్స్ టేబుల్‌లో అగ్రస్థానంలో ఉన్న ఆర్సీబీ.. ఈ మ్యాచులో గెలిస్తే.. ఐపీఎల్ 2026లో ప్లే ఆఫ్స్ చేరిన తొలి జట్టుగా నిలవనుంది. ఇప్పటికే వరుసగా 5 మ్యాచులలో ఓడిన పంజాబ్ కింగ్స్.. ఈ మ్యాచులోనూ ఓడిపోతే ప్లే ఆఫ్స్ అవకాశాలు సన్నగిల్లుతాయి.

# ఐపీఎల్ 2026లో సాయి సుదర్శన్ సూపర్ క్లాస్ షో.. 6 హాఫ్ సెంచరీలు, ఒక సెంచరీ



ఐపీఎల్ 2026లో సాయి సుదర్శన్ మరోసారి ఆరెంజ్ క్యాప్ అందుకున్నాడు. 13 ఇన్నింగ్స్‌లు ఆడిన సాయి సుదర్శన్ ఆరు హాఫ్ సెంచరీలతో పాటు ఒక సెంచరీ నమోదు చేసి 554 పరుగులతో టాప్ ప్లేస్‌లో కొనసాగుతున్నాడు. ఐపీఎల్ హిస్టరీలో కోహ్లి తర్వాత అలాంటి స్థిరమైన ప్లేయర్ ఎవరైనా ఉన్నారంటే అది సాయి సుదర్శనే. 2024లో 527, 2025లో 759 పరుగులు చేసిన సాయి సుదర్శన్ ఈ ఏడాది ఇప్పటికే 554 పరుగులు పూర్తి చేసుకున్నాడు.గుజరాత్ టైటాన్స్ యువ ఓపెనర్ సాయి సుదర్శన్ ఐపీఎల్ 2026లో తన సూపర్ క్లాస్ బ్యాటింగ్‌ను మరోసారి పరిచయం చేశాడు. భారీ భారీ షాట్లతో విధ్వంసం సృష్టించకపోయినా.. క్లాస్ షాట్స్‌తో ప్రత్యర్థులకు చెమటలు పట్టించొచ్చని సాయి సుదర్శన్ నిరూపించాడు. ఈ ఏడాది ఐపీఎల్‌లో 13 ఇన్నింగ్స్‌లు ఆడిన సాయి సుదర్శన్ ఆరు హాఫ్ సెంచరీలతో పాటు ఒక సెంచరీ చేసి ఆరెంజ్ క్యాప్ సొంతం చేసుకున్నాడు.ఐపీఎల్‌లో స్థిరమైన బ్యాటర్ ఎవరైనా ఉన్నారంటే అది సాయి సుదర్శనే. వరుసగా మూడేళ్ల పాటు 500కు పైగా పరుగులు చేసి ఆరెంజ్ క్యాప్ సొంతం చేసుకుని రికార్డు సృష్టించాడు. 2022లో ఐపీఎల్ ఎంట్రీ ఇచ్చిన సాయి సుదర్శన్ 2023లో 8 ఇన్నింగ్స్‌లలోనూ 362 పరుగులు చేసి గుజరాత్ పర్మినెంట్ ఓపెనర్‌గా మారిపోయాడు. 2024లో 527, 2025లో 759 పరుగులు చేసిన సాయి సుదర్శన్.. ఈ ఏడాది ఇప్పటికే 554 పరుగులతో టాప్ ప్లేస్‌లో నిలిచాడు.

ఐపీఎల్ 2026లో ఇప్పటి వరకు 13 ఇన్నింగ్స్‌లు ఆడిన సాయి సుదర్శన్ ఆరు హాఫ్ సెంచరీలు, ఒక సెంచరీ నమోదు చేశాడు. కోల్‌కతా నైట్ రైడర్స్‌పై 28 బంతుల్లో 53, సన్‌రైజర్స్‌పై 44 బంతుల్లో 61, రాజస్థాన్ రాయల్స్‌పై 36 బంతుల్లో 55, పంజాబ్ కింగ్స్‌పై 41 బంతుల్లో 57, సీఎస్కేపై 46 బంతుల్లో 87 పరుగులు, ఆర్సీబీపై 58 బంతుల్లో 100, రాజస్థాన్ రాయల్స్‌పై 44 బంతుల్లో 73 పరుగులు చేశాడు.ఈ సీజన్‌లో ఎక్కువ పరుగులు చేసిన ఆటగాళ్ల జాబితాలో సాయి సుదర్శన్ టాప్ ప్లేస్‌లో నిలిచాడు.

13 మ్యాచ్‌లలో 157.83 స్ట్రయిక్ రేట్, 46.17 యావరేజ్‌తో 554 పరుగులు చేశాడు. సాయి సుదర్శన్ మొదటి స్థానంలో ఉండగా.. రెండో స్థానంలో 552 పరుగులతో శుభ్‌మన్ గిల్ కొనసాగుతున్నాడు. గుజరాత్ టైటాన్స్ ఓపెనర్లు మొదటి రెండు స్థానాల్లో ఉండటం విశేషం. మూడో స్థానంలో సన్‌రైజర్స్ హైదరాబాద్ డేంజరస్ బ్యాటర్ హెన్రిచ్ క్లాసెన్ 508 పరుగులతో ఉన్నాడు. ఈ ఏడాది 500 పరుగులు దాటిన ఆటగాళ్లు కూడా ఈ ముగ్గురే కావడం విశేషం.

# ఐపీఎల్‌లోనే హై ఓల్టేజ్ మ్యాచ్.. ఆర్సీబీ గెలిస్తే ప్లే ఆఫ్స్‌కి, పంజాబ్ ఓడితే ఇంటికే!



ఐపీఎల్ 2026లో భాగంగా పంజాబ్ కింగ్స్ – రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్లు తొలిసారి తలపడుతున్నాయి. ధర్మశాల వేదికగా జరిగే ఈ మ్యాచ్ ఇరు జట్లకు చాలా కీలకంగా మారనుంది. ఈ మ్యాచ్‌లో పంజాబ్ కింగ్స్ ఓడిపోతే ప్లే ఆఫ్స్ రేసు నుంచి తప్పుకునే అవకాశం ఉండగా.. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు గెలిస్తే ప్లే ఆఫ్స్‌లో అడుగుపెట్టే తొలి జట్టుగా నిలవనుంది. దాంతో ఈ మ్యాచ్ రసవత్తరంగా సాగే అవకాశం ఉంది. డిఫెండింగ్ ఛాంపియన్ రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు.. ఐపీఎల్ 2025 రన్నరప్ పంజాబ్ కింగ్స్ ఈ సీజన్‌లో తొలిసారి తలపడను న్నాయి. ఐపీఎల్ 2026లో ఇరు జట్ల మధ్య ఒకే ఒక మ్యాచ్ ఉండటం.. అది కూడా ప్లే ఆఫ్స్‌కు దగ్గరవుతున్న సమయంలో ఉండటంతో హై ఓల్టేజ్ గ్యారెంటీ అని క్రికెట్ నిపుణులు అంటున్నారు. ఈ మ్యాచ్ ఇరు జట్లకు కీలకం కావడంతో నువ్వా – నేనా అన్నట్టు సాగడం ఖాయంలా కనిపిస్తోంది.

ఐపీఎల్ 2026లో భాగంగా 61వ మ్యాచ్‌లో పంజాబ్ కింగ్స్ – రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్లు తలపడుతున్నాయి. ధర్మశాల వేదికగా జరిగే ఈ మ్యాచ్ మధ్యాహ్నం 3:30 గంటలకు ప్రారంభం కానుంది. ఈ మ్యాచ్ లైవ్‌ను స్టార్ స్పోర్ట్స్, జియో హాట్ స్టార్ వేదికగా వీక్షించొచ్చు.వరుసగా ఐదు మ్యాచ్‌లు ఓడిన పంజాబ్ కింగ్స్‌కు ఈ మ్యాచ్ చావో రేవో అన్నట్టు మారింది. ఐపీఎల్ 2026 ప్లే ఆఫ్స్ బరిలో నిలవాలంటే పంజాబ్ కింగ్స్ ఈ మ్యాచ్‌లో కచ్చితంగా గెలిచి తీరాల్సిందే. ఈ సీజన్ ఆరంభంలో తొలి ఏడు మ్యాచ్‌లలో ఒక్క ఓటమి కూడా ఎదురుకోని పంజాబ్ కింగ్స్.. ఆ తర్వాత జరిగిన ఐదు మ్యాచ్‌లలో వరుసగా ఓడిపోయింది. పాయింట్ల పట్టికలో నాలుగో స్థానంలో కొనసాగుతోంది. 12 మ్యాచ్‌లలో 13 పాయింట్లు సాధించిన పంజాబ్ ప్లే ఆఫ్స్‌లో అడుగుపెట్టాలంటే ఆఖరి రెండు మ్యాచ్‌లలో గెలిచి తీరాల్సిన పరిస్థితి వచ్చింది.

ఇక డిఫెండింగ్ ఛాంపియన్ రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు సేఫ్ జోన్‌లోనే ఉంది. 12 మ్యాచ్‌లలో 8 గెలిచి 16 పాయింట్లతో టేబుల్ టాపర్‌గా కొనసాగుతోంది. ధర్మశాల వేదికగా పంజాబ్‌తో జరిగే ఈ మ్యాచ్‌లో ఆర్సీబీ విజయం సాధిస్తే ప్లే ఆఫ్స్‌లో అడుగుపెట్టడమే కాకుండా, టాప్ 2 ప్లేస్‌ని కూడా ఫిక్స్ చేసుకోనుంది. దాంతో ఈ మ్యాచ్ ఇరు జట్లకు చాలా కీలకంగా మారింది.పంజాబ్ కింగ్స్ జట్టు అంచనా(ప్రియాన్ష్ ఆర్య, ప్రభ్‌సిమ్రాన్ సింగ్, కూపర్ కానలీ, శ్రేయాస్ అయ్యర్ (కెప్టెన్), సూర్యాన్ష్ షెడ్గే, శశాంక్ సింగ్, అజ్మతుల్లా ఒమర్జాయి, మార్కో యాన్సన్, హర్‌ప్రీత్ బ్రార్, లాకీ ఫెర్గ్యూసన్, అర్ష్‌దీప్ సింగ్, యుజ్వేంద్ర చాహల్.రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్టు అంచనాజేకబ్ బెతెల్, విరాట్ కోహ్లీ, దేవదత్ పడిక్కల్, రజత్ పటిదార్ (కెప్టెన్), టిమ్ డేవిడ్, జితేశ్ శర్మ, వెంకటేశ్ అయ్యర్, కృనాల్ పాండ్యా, భువనేశ్వర్ కుమార్, రసిక్ సలామ్ దార్, జేకబ్ డఫ్ఫీ, జోష్ హేజిల్‌వుడ్.

# ఫ్యాన్స్‌కి బ్యాడ్ న్యూస్.. ఫిల్ సాల్ట్ ఇప్పుడల్లా టీమ్‌లోకి రానట్టే



రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ఓపెనర్ ఫిల్ సాల్ట్ జట్టుతో కలవడం ఇంకాస్త ఆలస్యం అయ్యేలా ఉంది. గాయం కారణంగా స్వదేశానికి వెళ్లిన ఫిల్ సాల్ట్ ఇప్పటి వరకు భారత్‌కు తిరిగి రాలేదు. ప్రస్తుతం ఉన్న సమాచారం ప్రకారం ప్లే ఆఫ్స్ సమయానికి ఫిల్ సాల్ట్ ఆర్సీబీ జట్టుతో కలిసే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఈ సీజన్‌లో తొలి ఆరు మ్యాచ్‌లు ఆడిన ఫిల్ సాల్ట్ రెండు హాఫ్ సెంచరీలతో 202 పరుగులు నమోదు చేశాడు.ఐపీఎల్ 2026లో దూసుకుపోతున్న రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ఫ్యాన్స్‌కు ఒక బ్యాడ్ న్యూస్. గాయం కారణంగా జట్టుకు దూరమైన ఫిల్ సాల్ట్ ఇప్పుడల్లా జట్టులోకి వచ్చే అవకాశం లేదని తెలుస్తోంది. తొలి ఆరు మ్యాచ్‌లు ఆడిన ఫిల్ సాల్ట్ ఆర్సీబీ విజయాల్లో ఎంతటి ప్రభావం చూయించాడో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ఫిల్ సాల్ట్ గాయంతో దూరమైన ఆర్సీబీ గెలిచినప్పటికీ ఓపెనింగ్ పార్ట్‌నర్‌షిప్ చెప్పుకోదగ్గ స్థాయిలో లేదు.గాయం కారణంగా స్వదేశానికి వెళ్లిన ఫిల్ సాల్ట్ ఇంకా భారత్‌కు తిరిగిరాలేదు. ఇంగ్లండ్‌లోనే ఉంటూ తమ ఫ్రాంఛైజీ ఆర్సీబీకి సపోర్ట్ చేస్తున్నాడు. ఆర్సీబీ మ్యాచ్ గెలిచిన ప్రతిసారీ ట్వీట్ చేస్తూనే ఉన్నాడు. ముంబై ఇండియన్స్‌పై కృనాల్ పాండ్యా స్పెషల్ ఇన్నింగ్స్ తర్వాత ఆర్సీబీ జట్టు క్లచ్ కృనాల్ అంటూ చేసిన ఓ మీమ్ పోస్ట్ తెగ వైరల్ అయింది.ఇప్పుడున్న పరిస్థితుల్లో ఆర్సీబీ దాదాపు ప్లే ఆఫ్స్‌లో అడుగుపెట్టినట్టే. 16 పాయింట్లతో టేబుల్ టాపర్‌గా ఉన్న ఆర్సీబీ ఇంకో విజయం సాధిస్తే 18 పాయింట్లతో ప్లే ఆఫ్స్‌లో అధికారికంగా అడుగుపెడుతోంది. అంతేకాకుండా టాప్ 2 ప్లేస్ కూడా ఫిక్స్ చేసుకోవచ్చు. ఇంకో రెండు మ్యాచ్‌లలో ఒకటి గెలిస్తే ఆర్సీబీ ప్లే ఆఫ్స్‌కి వెళ్లిపోతుంది.

ఫిల్ సాల్ట్ ఇలాంటి పరిస్థితుల్లో జట్టుతో కలిసినా పెద్ద ఉపయోగం ఉండదు. దాంతో సాల్ట్ సేవలు ప్లే ఆఫ్స్‌లో వినియో గించుకోవాలని ఆర్సీబీ మేనేజ్‌మెంట్ కూడా ఫిక్స్ అయినట్టు ఉంది. అందుకే ఎప్పుడో భారత్‌కు తిరిగి రావాల్సిన సాల్ట్ ఇప్పటి వరకు రాలేదు. ఇక లీగ్ స్టేజ్‌లో రెండు మ్యాచ్‌లే ఉండటంతో ప్లే ఆఫ్స్‌కి అందుబాటులోకి వచ్చే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది.ఫిల్ సాల్ట్ స్థానంలో ఓపెనర్‌గా ప్లేయింగ్ 11లోకి వచ్చిన జేకబ్ బెతెల్ మాత్రం ఆశించిన స్థాయిలో ఆడటం లేదు. ఆరు మ్యాచ్‌లు ఆడిన జేకబ్ బెతెల్ 70 బంతులు ఎదుర్కొని కేవలం 85 పరుగులు మాత్రమే చేశాడు. ఓపెనర్‌గా బెతెల్ దారుణంగా విఫలమయ్యాడు. సాల్ట్ మాత్రం తొలి ఆరు మ్యాచ్‌లలో రెండు హాఫ్ సెంచరీలు చేసి 202 పరుగులు నమోదు చేశాడు.

# సపోర్ట్‌గా సీఎస్కే ఫ్యాన్స్.. పంజాబ్ ఓడితేనే చెన్నైకి ప్లే ఆఫ్స్ ఛాన్స్‌లు!



ఐపీఎల్ మొదలవ్వగానే ఆర్సీబీ – సీఎస్కే ఫ్యాన్స్ బద్ధ శత్రువులుగా మారడం మనం చూస్తూనే ఉంటున్నాము. కానీ తొలిసారి ఆర్సీబీకి సపోర్ట్‌గా సీఎస్కే ఫ్యాన్స్ ఉంటున్నారు. పంజాబ్ కింగ్స్‌తో జరిగే మ్యాచ్‌లో ఆర్సీబీ గెలవాలని సీఎస్కే అభిమానులు కోరుకుంటున్నారు. ఎందుకంటే ఈ మ్యాచ్‌లో ఆర్సీబీ గెలిస్తే సీఎస్కేకు ప్లే ఆఫ్స్‌కు వచ్చే ఛాన్స్‌లు ఎక్కువగా ఉంటాయి. ఒకవేళ పంజాబ్ కింగ్స్ గెలిస్తే సీఎస్కేతో పాటు రాజస్థాన్, కోల్‌కతా, ఢిల్లీ ఆశలు ఆవిరయ్యే అవకాశం ఉంది.ఐపీఎల్‌లో సీఎస్కే – ఆర్సీబీ రైవల్రీ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ఐపీఎల్ హిస్టరీలో ఈ రెండు జట్ల మధ్య మ్యాచ్ అంటేనే ఓ మినీ యుద్ధంలా సాగుతుంది. ఈ రెండు జట్ల ఫ్యాన్స్ సోషల్ మీడియాలో ట్రోల్స్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ఆర్సీబీ కానీ, సీఎస్కే కానీ మ్యాచ్ ఓడిపోతే ఆ తర్వాత రోజు నెట్టింట రచ్చ రచ్చే. అలాంటిది ఇప్పుడు ఆర్సీబీ గెలవాలని సీఎస్కే ఫ్యాన్స్ కోరుకుం టున్నారు.చెన్నై సూపర్ కింగ్స్ అభిమానులు ఆర్సీబీ గెలవాలని ఎందుకు కోరుకుంటున్నారో తెలుసా? ఐపీఎల్ 2026లో భాగంగా ధర్మశాల వేదికగా పంజాబ్ కింగ్స్ – రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు మ్యాచ్ జరుగుతోంది. ఈ మ్యాచ్‌లో ఆర్సీబీ గెలవాలని సీఎస్కే ఫ్యాన్స్ కోరుకుంటున్నారు. దానికి ప్రధాన కారణం, ఈ మ్యాచ్‌లో పంజాబ్ ఓడిపోతే సీఎస్కేకి ప్లే ఆఫ్స్ ఛాన్స్‌లు పెరుగుతాయి. ఒకవేళ పంజాబ్ గెలిస్తే సీఎస్కే ప్లే ఆఫ్స్‌కు వెళ్లడం దాదాపు కష్టమే. ఈ కారణంతోనే సీఎస్కే ఫ్యాన్స్ ఆర్సీబీ గెలవాలని కోరుకుంటున్నారు.పంజాబ్ కింగ్స్ – రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ఫలితం కోసం ఆరు జట్లు ఎదురు చూస్తున్నాయి. ఈ మ్యాచ్‌లో పంజాబ్ ఓడిపోతే ప్లే ఆఫ్స్‌కు వెళ్లడం దాదాపు కష్టమనే చెప్పొచ్చు. ఒకవేళ రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్టు గెలిస్తే ప్లే ఆఫ్స్‌లో అధికారికంగా అడుగుపెట్టడమే కాకుండా.. టాప్ 2లో నిలవనుంది.ఈ మ్యాచ్‌లో ఆర్సీబీ విజయం సాధిస్తే నాలుగు జట్లకు ఫేవర్ జరగనుంది. చెన్నై సూపర్ కింగ్స్, రాజస్థాన్ రాయల్స్, కోల్‌కతా నైట్ రైడర్స్, ఢిల్లీ క్యాపిటల్స్‌కు ప్లే ఆఫ్స్ ఛాన్స్‌లు ఇంకా సజీవంగా ఉండనున్నాయి. ప్లే ఆఫ్స్‌లో అడుగుపెట్టనుంది.

# ఐపీఎల్ సూపర్ సండేలో ధమాకా మ్యాచ్‌లు.. డబుల్ హెడ్డర్‌లో అసలైన పోరు!



ఐపీఎల్ 2026లో ఈ ఆదివారం డబుల్ హెడ్డర్ జరగనుంది. ఈ డబుల్ హెడ్డర్‌లో పంజాబ్ కింగ్స్ – రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్లు ఒక మ్యాచ్‌లో తలపడనుండగా.. మరో మ్యాచ్‌లో ఢిల్లీ క్యాపిటల్స్ రాజస్థాన్ రాయల్స్ జట్లు పోటీపడనున్నాయి. మధ్యాహ్నం 3:30 గంటలకు ప్రారంభమయ్యే మ్యాచ్ ధరశాల వేదికగా జరగనుండగా.. రాత్రి జరిగే మ్యాచ్ ఢిల్లీలో జరగనుంది. ఈ మ్యాచ్ లైవ్‌ను స్టార్ స్పోర్ట్స్, జియో హాట్ స్టార్ వేదికగా వీక్షించొచ్చు.ఐపీఎల్ 2026 సండే డబుల్ హెడ్డర్‌లో అసలు సిసలు మ్యాచ్‌లు జరగనున్నాయి. ఐపీఎల్‌లో 60 మ్యాచ్‌లు పూర్తవడం.. ఆఖరి లీగ్ వీక్ కావడంతో ప్రతి మ్యాచ్ కీలకమే. ప్రతీ జట్టూ ప్లే ఆఫ్స్ కోసమే పరుగెడుతుండటంతో ఈ సూపర్ సండే చాలా స్పెషల్‌గా మారనుంది. ఐపీఎల్ 2025 ఫైనల్ టీమ్స్‌తో పాటు ప్లే ఆఫ్స్ కోసం పోరాడుతున్న మరో రెండు జట్లు కూడా తలపడుతున్నాయి.డబుల్ హెడ్డర్ కావడంతో మధ్యాహ్నం ఒక మ్యాచ్, రాత్రి మరో మ్యాచ్ జరగనుంది. మధ్యాహ్నం జరిగే మ్యాచ్‌లో డిఫెండింగ్ ఛాంపియన్ రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు పంజాబ్ కింగ్స్ జట్లు తలపడనున్నాయి. ఇక రాత్రి జరిగే మ్యాచ్‌లో ఢిల్లీ క్యాపిటల్స్ – రాజస్థాన్ రాయల్స్ మధ్య పోరు జరగనుంది. ఈ మ్యాచ్ లైవ్‌ను స్టార్ స్పోర్ట్స్, జియో హాట్ స్టార్ వేదికగా వీక్షించనుంది.పంజాబ్ కింగ్స్ – రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు మధ్య మధ్యాహ్నం 3:30 గంటలకు మ్యాచ్ ప్రారంభం కానుంది. ధర్మశాల వేదికగా జరిగే ఈ మ్యాచ్ ఇరు జట్లకు కీలకంగా మారనుంది. ఈ మ్యాచ్‌లో ఆర్సీబీ విజయం సాధిస్తే ప్లే ఆఫ్స్‌లో అడుగుపెట్టే మొదటి జట్టుగా మారనుండగా.. పంజాబ్ కింగ్స్ ఓడిపోతే ఐపీఎల్ ప్లే ఆఫ్స్ రేసు నుంచి దాదాపు తప్పుకునే పరిస్థితికి వస్తుంది. దాంతో ఈ మ్యాచ్ ఇరు జట్లకు చాలా కీలకంగా మారనుంది. పాయింట్ల పట్టికలో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్టు 16 పాయింట్లతో టేబుల్ టాపర్‌గా నిలవగా, పంజాబ్ కింగ్స్ వరుసగా ఐదు మ్యాచ్‌లలో ఓడిపోయి 13 పాయింట్లతో నాలుగో స్థానానికి పడిపోయింది. ఆర్సీబీ తన చివరి రెండు మ్యాచ్‌లలో ఒకటి గెలిచినా ప్లే ఆఫ్స్‌కు వెళ్లనుండగా, పంజాబ్ మాత్రం చివరి రెండు మ్యాచ్‌లలో గెలిచి తీరాల్సిన పరిస్తితి .ఢిల్లీ క్యాపిటల్స్ – రాజస్థాన్ రాయల్స్ మధ్య రాత్రి 7:30 గంటలకు మ్యాచ్ జరగనుంది. పంజాబ్ కింగ్స్‌ను ఓడించి మంచి జోష్‌లో ఢిల్లీ క్యాపిటల్స్ ఉండగా.. చాలా రోజుల తర్వాత ఎంట్రీ ఇస్తూ రాజస్థాన్ కొత్త ఉత్సాహంతో కనిపిస్తోంది. రాజస్థాన్ ఈ మ్యాచ్‌లో గెలిచి పాయింట్ల పట్టికలో మూడో స్థానానికి ఎగబాకాలని చూస్తుండగా.. ఎలాగైనా విజయం సాధించి ప్లే ఆఫ్స్ సినారియోను టైట్ చేయాలని ఢిల్లీ చూస్తోంది.

# ఆఖరి 6 మ్యాచ్‌లు 5 విజయాలు.. ప్లే ఆఫ్స్ టీమ్స్‌కు షాక్ ఇచ్చిన కేకేఆర్



కోల్‌కతా నైట్ రైడర్స్ ఐపీఎల్ 2026లో మంచి కమ్ బ్యాక్ ఇచ్చింది. వరుసగా ఆరు మ్యాచ్‌లలో కనీసం ఒక్క విజయం కూడా సాధించని కేకేఆర్.. చివరి ఆరు మ్యాచ్‌లలో ఐదు గెలిచి, ఇప్పుడు ప్లే ఆఫ్స్ వైపు అడుగులు వేస్తోంది. పాయింట్ల పట్టికలో 11 పాయింట్లతో ఉన్న కేకేఆర్.. చివరి రెండు మ్యాచ్‌లలో విజయం సాధిస్తే 15 పాయింట్లకు చేరుకుంటుంది. ప్లే ఆఫ్స్ టఫ్ ఫైట్ నడిస్తే కేకేఆర్‌కు అవకాశం వస్తుంది.ఐపీఎల్ 2026లో ఒక్క విజయం.. ఒక్కటంటే ఒక్క విజయం కోసం కోల్‌కతా నైట్ రైడర్స్ ఎంతగానో ఎదురు చూసింది. మొదటి ఆరు మ్యాచ్‌లలో కనీసం ఒక్కటి కూడా గెలవలేదు. ఈ ఏడాది చాలా స్ట్రాంగ్‌గా కనిపించిన కేకేఆర్.. గ్రౌండ్‌లో మాత్రం తేలిపోయింది. సీజన్ ముగిసేలోపు ఒక్క మ్యాచ్ అయినా గెలుస్తారా? అంటూ నెట్టింట ట్రోలింగ్ కూడా చేశారు. కానీ.. కేకేఆర్ కమ్ బ్యాక్‌కి ప్లే ఆఫ్స్ వెళ్లాల్సిన టీమ్స్ గిలగిలలాడిపోయాయి.

ముంబై ఇండియన్స్‌తో జరిగిన తొలి మ్యాచ్‌లో ఓడిన కోల్‌కతా నైట్ రైడర్స్ వరుసగా సన్‌రైజర్స్ హైదరాబాద్, లక్నో సూపర్ జెయింట్స్, గుజరాత్ టైటాన్స్ మీద ఓడిపోగా.. పంజాబ్ కింగ్స్‌తో జరగాల్సిన మ్యాచ్ మాత్రం వర్షం కారణంగా రద్దయింది. అంటే తొలి ఆరు మ్యాచ్‌లలో ఐదు ఓడిపోయింది, ఇంకో మ్యాచ్‌లో ఫలితం తేలలేదు. పాయింట్ల పట్టికలో పదో స్థానానికి పడిపోయి, ఎన్నో విమర్శలు ఎదుర్కొంది.ఫామ్‌లో ఉన్న రాజస్థాన్‌పై థ్రిల్లింగ్ విక్టరీ అందుకున్న కేకేఆర్, ఆ రోజు నుంచి వెనుదిరిగి చూసుకోలేదు. రాజస్థాన్‌పై గెలిచిన తర్వాత డ్రెస్సింగ్ రూమ్ మొత్తం ఏడ్చేసింది. 2024 ఐపీఎల్ టైటిల్ అందుకున్న తర్వాత కూడా అంత ఎమోషనల్ కాలేదని వరుణ్ చక్రవర్తి చెప్పాడు. ఇక అప్పటి నుంచి మొదలు వరుసగా విజయాలు సాధిస్తూనే ఉంది.లక్నోసూపర్ జెయింట్స్‌పై సూపర్ ఓవర్‌లో గెలిచిన కేకేఆర్, సన్‌రైజర్స్‌ని ఉప్పల్ స్టేడియంలో చిత్తు చేసింది. ఢిల్లీని ఓడించి ప్లే ఆఫ్స్ రేసు నుంచే బయటకు పంపించేసింది.

# 2026కి ఒక్క టీమ్ కూడా క్వాలిఫై కాలేదు.. ఇక మిగిలింది ఒక్క వారమే, 60 మ్యాచ్‌లు పూర్తయినా ఏంటిదీ..!



ఈ ఐపీఎల్‌లో లీగ్ మ్యాచ్‌లు ముగియడానికి ఒక వారం రోజులు మాత్రమే మిగిలుండగా.. ఇప్పటి వరకు ప్లే ఆఫ్స్‌కు ఒక్క జట్టు కూడా అర్హత సాధించలేదు. గుజరాత్ ప్లే ఆఫ్స్‌కు అర్హత సాధిస్తుంది అనుకునే సమయంలో కేకేఆర్ ట్విస్ట్ ఇచ్చింది. దాంతో గుజరాత్‌కి కూడా ఆఖరి మ్యాచ్ చావో రేవో అన్న పరిస్థితి. టాప్ 4లో ఉన్న జట్లతో పాటు కేకేఆర్ వరకూ ఇప్పుడు అన్ని జట్లు ప్లే ఆఫ్స్ వైపు అడుగులు వేస్తున్నాయి.ఐపీఎల్ 2026లో ఇప్పటి వరకు 60 మ్యాచ్‌లు పూర్తయ్యాయి. ఒక్కో టీమ్ 12 మ్యాచ్‌లు ఆడేసింది.. అంటే ఆల్‌మోస్ట్ లీగ్ స్టేజ్ పూర్తయింది. ఇంకో వారం రోజులు మాత్రమే ఉన్నాయి.. కానీ, ఇప్పటి వరకు ఏ ఒక్క జట్టు కూడా ప్లే ఆఫ్స్‌కు క్వాలిఫై కాలేదు. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, గుజరాత్ టైటాన్స్ ప్లే ఆఫ్స్‌కి కావాల్సిన పాయింట్లు సాధించినా, అధికారికంగా అర్హత సాధించలేదు.ఈడెన్ గార్డెన్స్ వేదికగా జరిగిన కోల్‌కతా నైట్ రైడర్స్ – గుజరాత్ టైటాన్స్ మ్యాచ్ తర్వాత ప్లే ఆఫ్స్ సినారియో ఇంకాస్త క్లిష్టంగా మారింది. ఇప్పుడున్న పరిస్థితుల్లో ఏ జట్టు ఇంటికి వెళుతుందో, ఏ జట్టు ప్లే ఆఫ్స్‌కి వెళ్తుందో ఎవరికీ అర్థం కావడం లేదు. గుజరాత్ టైటాన్స్ 16 పాయింట్లతో కేకేఆర్‌పై ఆడి ఓటమి పాలయింది. దాంతో సీఎస్కేతో జరిగే ఆఖరి మ్యాచ్ గిల్ సేనకు చావో రేవో అన్నట్టు తయారయింది.ఇప్పుడున్న పరిస్థితుల్లో ఏ జట్టయితే మొదట 18 పాయింట్లు సాధిస్తుందో ఆ జట్టు ప్లే ఆఫ్స్‌కు అర్హత సాధించడంతో పాటు, టాప్ 2 పొజిషన్స్‌లో కచ్చితంగా నిలుస్తుంది. గుజరాత్ టైటాన్స్‌కు కేవలం ఒక్క మ్యాచే మిగిలుండగా.. ప్రస్తుతం టాప్ 4లో ఉన్న జట్లకు ఇంకో రెండు మ్యాచ్‌ల అవకాశం ఉంది.పాయింట్ల పట్టికను ఒకసారి పరిశీలిస్తే రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు 12 మ్యాచ్‌లలో 8 గెలిచి 16 పాయింట్లతో టేబుల్ టాపర్‌గా కొనసాగుతోంది. ఆర్సీబీ మిగిలిన రెండు మ్యాచ్‌లలో ఒకటి గెలిస్తే ప్లే ఆఫ్స్‌కి అర్హత సాధించడంతో పాటు టాప్ 2లో కచ్చితంగా నిలుస్తుంది. గుజరాత్ టైటాన్స్ 13 మ్యాచ్‌లలో 16 పాయింట్లతో ఉంది. ప్లే ఆఫ్స్‌లో బెర్త్ కన్ఫార్మ్ చేసుకోవాలంటే సీఎస్కేతో జరిగే ఆఖరి మ్యాచ్‌లో కచ్చితంగా గెలవాల్సిందే.సన్‌రైజర్స్ హైదరాబాద్ 12 మ్యాచ్‌లలో 14 పాయింట్లతో ఉంది.


# టాలీవుడ్‌లో సరికొత్త మైథలాజికల్ థ్రిల్లర్.. మే 29న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానున్న శ్రద్ధాదాస్ ‘త్రికాల’!

భారతీయ సనాతన ధర్మంలో దాగి ఉన్న ఆధ్యాత్మిక రహస్యాలు, విస్మయం కలిగించే అంశాల నేపథ్యంలో తెరకెక్కిన సరికొత్త మైథలాజికల్ ఫిక్షనల్ థ్రిల్లర్ ‘త్రికాల’. గ్లామరస్ బ్యూటీ శ్రద్ధాదాస్ ప్రధాన పాత్రలో నటిస్తున్న ఈ ప్రతిష్టాత్మక చిత్రం మే 29న ప్రపంచవ్యాప్తంగా అత్యంత భారీ స్థాయిలో విడుదలకు సిద్ధమైంది. చాగంటి ప్రొడక్షన్ ్స్రా సమర్పణలో ఈ సినిమా వరల్డ్‌వైడ్‌గా గ్రాండ్‌గా రిలీజ్ కాబోతోంది. ఇప్పటికే విడుదలైన ట్రైలర్, ప్రచార చిత్రాలు, పాటలు సినిమాపై అంచనాలను ఆకాశానికి చేర్చాయి. వైవిధ్యభరితమైన కథాంశంతో పాటు హై-క్వాలిటీ విజువల్ ఎఫెక్ట్స్ ఈ చిత్రానికి ప్రధాన ఆకర్షణగా నిలవనున్నాయి. ఆకట్టుకుంటున్న ‘త్రికాల’ కథాంశంప్రపంచం మొత్తం చీకటి మయమై, సందిగ్ధంలో పడినప్పుడు.. ఆ చీకటిని చీల్చుకుంటూ వెలుగుగా అవతరించే ఒక దివ్య శక్తి చుట్టూ ‘త్రికాల’ కథ తిరుగుతుంది. మన సనాతన ధర్మంలోని కొన్ని ఆసక్తికరమైన నిజాల్లను, ఆధునిక థ్రిల్లింగ్ ఎలిమెంట్స్‌తో మిళితం చేసి దర్శకుడు మణి తెల్లగూటి ఈ చిత్రాన్ని అద్భుతంగా తెరకెక్కించారు. ఇటీవల కాలంలో భక్తి, మైథాలజీ బ్యాక్‌డ్రాప్‌లో వస్తు న్న సినిమాలకు ప్రేక్షకులు బ్రహ్మరథం పడుతుండటంతో ‘త్రికాల’ విజయంపై చిత్ర యూనిట్ ధీమాగా ఉంది. భారీ తారాగణం పవర్‌ఫుల్ పాత్రలు ఈ సినిమాలో శ్రద్ధాదాస్ మునుపెన్నడూ చూడని సరికొత్త లుక్‌లో, కీలకమైన పాత్రలో కనిపించనున్నారు. ‘మాస్టర్’ ఫేమ్ మహేంద్రన్ యాక్షన్ సీక్వెన్స్‌లు ఈ సినిమాకు ప్రత్యేక హైలైట్‌గా నిలవనున్నాయి. అలాగే పవర్‌ఫుల్ విలనిజంతో మెప్పించే నటుడు అజయ్, సీనియర్ నటి ఆమని కీలక పాత్రల్లో నటించారు. సాహితి అవంచ, ప్రభాకర్, అంబటి అర్జున్, రౌడీ రోహిణి తదితరులు తమ నటనతో సినిమాను మరింత రక్తికట్టించారు. దర్శకనిర్మాతల నమ్మకం ఈ సందర్భంగా దర్శకుడు మణి తెల్లగూటి మాట్లాడుతూ... భారతీయ సంస్కృతి, ఆధ్యాత్మిక రహస్యాలను థ్రిల్లింగ్ స్క్రీన్‌ప్లేతో ఆవిష్కరించాం. ఇప్పటికే విడుదలైన ట్రైలర్, సాంగ్స్‌కు అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది. ప్రేక్షకులకు ‘త్రికాల’ సరికొత్త విజువల్ ఎక్స్‌పీరియన్స్‌ను, థియేటర్లలో సరికొత్త అనుభూతిని ఇస్తుందనే నమ్మకం మాకుంది”




అని తెలిపారు. నిర్మాతలు రాధిక--శ్రీనివాస్ మాట్లాడుతూ... సరికొత్త కాన్సెప్ట్, అద్భుతమైన మైథలాజికల్ టచ్‌తో రూపొందిన ‘త్రికాల’ అన్ని వర్గాల ప్రేక్షకులను ఆకట్టుకుంటుంది. సినిమా ఔట్‌పుట్ అద్భుతంగా వచ్చింది. మా సినిమా నచ్చడంతో చాగంటి ప్రొడక్షన్ ్స్రా వారు ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల చేస్తున్నారు అని హర్షం వ్యక్తం చేశారు. ‘అర్జున్ రెడ్డి’, ‘యానిమల్’, ‘స్పిరిట్’ వంటి బ్లాక్‌బస్టర్ చిత్రాలకు సెన్సేషనల్ మ్యూజిక్ అందించిన హర్షవర్ధన్ రామేశ్వర్ ఈ చిత్రానికి సంగీతాన్ని సమకూర్చారు. ఆయన అందించిన పాటలు ఇప్పటికే చార్ట్‌బస్టర్స్‌గా నిలిచాయి. అలాగే షాజిత్ హుమాయున్ అందించిన బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ సినిమాను మరో లెవెల్‌కు తీసుకెళ్తుందని చిత్రబృందం నమ్మకంగా ఉంది. ‘త్రికాల’ క్రేజ్ కేవలం సౌత్ ఇండియాకే పరిమితం కాలేదు. ఈ చిత్రానికి నార్త్ ఇండియాలో కూడా ఊహించని స్థాయిలో భారీ బిజినెస్ జరిగింది. హిందీ శాటిలైట్ హక్కులతో పాటు, డబ్బింగ్ రైట్స్ కూడా భారీ ఫ్యాన్సీ రేటుకు అమ్ముడుపోవడం విశేషం.

# ‘ధురందర్: ది రివెంజ్’ నుంచి ‘వారిజవాన్’ ఫుల్ వీడియో సాంగ్ విడుదల!




బాలీవుడ్ స్టార్ హీరో రణవీర్ సింగ్ ప్రధాన పాత్రలో దర్శకుడు ఆదిత్య ధర్ తెరకెక్కించిన బ్లాక్ బస్టర్ చిత్రం ‘ధురందర్: ది రివెంజ్’ థియేటర్లలో సూపర్ హిట్ అందుకున్న ఈ చిత్రం తాజాగా ఓటీటీలలో కూడా అదు గుపెట్టింది. అయితే ఈ సినిమా ఒకవైపు ఓటీటీలలో సెన్సేషన్ సృష్టిస్తుండగా, తాజాగా ఈ సినిమాలోని మోస్ట్ అవేటెడ్ సాంగ్ ‘వారిజవాన్’ 8ఖ ఫుల్ వీడియో సాంగ్‌ను మేకర్స్ విడుదల చేశారు. ఈ చిత్రానికి శషాస్వత్ సచ్‌దేవ్ అదిరిపోయే సంగీతాన్ని అందించారు. పంజాబీ మరియు ఇంటెన్స్ ఎలక్ట్రానిక్ డాన్స్ మ్యూజిక్ ఫ్యూజన్‌తో కూడిన ఈ ఎనర్జిటిక్ ట్రాక్‌ను జ్యోతి నూరన్, రెబెల్ తమ పవర్‌ఫుల్ వాయిస్‌తో అద్భుతంగా ఆలపించారు. ఈ పాటకు జాస్మిన్ శాండ్లాస్, రెబెల్ క్యాచీ లిరిక్స్ అందించారు. తాజాగా విడుదలైన ఈ 8ఖ అల్ట్రా హెచ్‌డీ వీడియో సాంగ్‌లో రణవీర్ సింగ్ స్క్రీన్ ప్రెజెన్స్, అదిరిపోయే మాస్ వైబ్స్ మరియు ఎనర్జీ ప్రేక్షకులను, అభిమానులను ఎంతగానో ఆకట్టుకుంటున్నాయి. జియో స్టూడియోస్ మరియు బి62 స్టూడియోస్ సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ భారీ యాక్షన్ చిత్రంలో రణవీర్ సింగ్‌తో పాటు సంజయ్ దత్, ఆర్. మాధవన్, అర్జున్ రాంపాల్, సారా అర్జున్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు.

# ఐదుగురు పిల్లలను దత్తత తీసుకొని చదివిస్తానన్న మంచు మనోజ్



టాలీవుడ్ యాక్టర్లలో ఓ వైపు సినిమాలతో వినోదం అందిస్తూనే.. మరోవైపు సామాజిక సేవలో తనవంతు బాధ్యతగా ముందుండే వారిలో టాప్‌లో ఉంటాడు మంచు మనోజ్. ఈ టాలెంటెడ్ యాక్టర్ సామాజిక సేవలో భాగంగా సరికొత్త ముందడుగు వేసి ఎంతోమందికి స్ఫూర్తిగా నిలుస్తున్నాడు. మంచు మనోజ్, అతని సతీమణి భూమా మౌనిక రెడ్డి ఐక్య ధైర్య సేన సమితి పేరిట కొత్త ట్రస్ట్ ప్రారంభించారు. ఈ నేపథ్యంలో తొలి అడుగుగా ఐదుగురు పిల్లలను దత్తత తీసుకొని, వారిని చదివిస్తానని చెప్పాడు మంచు మనోజ్.ఈ సందర్భంగా మంచు మనోజ్ మాట్లాడుతూ.. ఎప్పటి నుంచో మేం సేవా కార్యక్రమాలంటే ముందుంటాం.. 10 మందికి ఎప్పుడు ఏ అవసరమున్నా ముందుం టాం.. నేను కానీ నా సతీమణి మౌనిక కానీ మా చిన్నప్పటి నుంచి మా పెద్దల నుంచి 10 మంది కోసం నిలబడటం బలంగా నేర్చుకున్నం. ఇప్పటివరకు ఎన్నో కార్యక్రమాలు చేశాం. కానీ అదంతా ఒక ఆర్గనైజేషన్ కింద ఒక ట్రస్ట్‌కింద ఫాం చేసి మా ఐడియాలజీ పది మందికి సేవ చేయాలని ముందుకొచ్చే వారికి ఒక మంచి ప్లాట్‌ఫాం కావాలని ఈ రోజు ఐక్య ధైర్య సేనే సమితి మొదలుపెట్టడం జరిగిందన్నాడు. ఇది మౌనికా ఐడియా. ఎప్పుడూ దీన్ని ప్రజల్లోకి తీసుకెళ్లి యూనిటీగా ప్లాన్ చేద్దామని దీన్ని ముందుకు తీసుకొ స్తున్నాం. ఈ రోజు బ్లడ్ డొనేషన్, అలాగే మేం ఐదుగురు పిల్లలను దత్తత తీసుకొని వాళ్లను చదివిద్దాం అనుకు ంటున్నాం. అది ఇక్కడితో ఆగదు.. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లో ప్రతీ జిల్లాలో, ప్రతీ టౌన్, ఊరిలో, ఏరియాలో ఈ రోజు నుంచి మొదలు పెడుతున్నాం. మాకు జీవితంలో ఏదైనా గెలుపు ఉందంటే ఈ ఆర్గనైజేషన్, ఈ ట్రస్ట్ ఎన్నో లక్షలమందికి, కోట్ల మందికి ఉపయోగపడిన రోజు జీవితంలో మేంసక్సెస్ అయినట్టు.. అప్పటివరకు కాదన్నాడు మంచు మనోజ్.


# ‘ధురంధర్’2 అరాచకం... విదేశాల్లో రికార్డు క్రేజ్,పాక్‌లో సర్వర్స్ కూడా క్రాష్ అయ్యాయా?

బాలీవుడ్ స్టార్ హీరో రణ్‌వీర్ సింగ్, దర్శకుడు ఆదిత్య ధర్ కాంబినేషన్‌లో వచ్చిన ధురంధర్ సినిమా గురించి ప్రస్తుతం సోషల్ మీడియాలో భారీ చర్చ నడుస్తోంది. ఈ సినిమా విడుదలైన తర్వాత ప్రేక్షకుల నుంచి మంచి స్పందన లభించిందనే ప్రచారంతో పాటు, ఓటీటీ విడుదల తర్వాత కూడా అంతర్జాతీయ స్థాయిలో భారీ ఆదరణ దక్కుతోందని వార్తలు వైరల్ అవుతున్నాయి. ముఖ్యంగా ధురంధర్ 2: ది రివెంజ్ థియేటర్లలో విడుదలైన తర్వాత బాక్సాఫీస్ వద్ద భారీ వసూళ్లు సాధించిందనే ప్రచారం సినీ వర్గాల్లో వినిపిస్తోంది. కలెక్షన్ల పరంగా పలు రికార్డులను బద్దలు కొట్టిందని, అనేక ప్రాంతాల్లో మంచి విజయాన్ని అందుకుందని అభిమానులు సోషల్ మీడియాలో పోస్టులు చేస్తున్నారు.
ఇక ఇటీవల ఈ సినిమా ఓటీటీకలోకి అందుబాటులోకి వచ్చిన తర్వాత విదేశీ ప్రేక్షకుల నుంచి కూడా విశేష స్పందన వస్తోందని ప్రచారం సాగుతోంది. ముఖ్యంగా కొన్ని దేశాల్లో ఈ సినిమాపై భారీ ఆసక్తి కనిపించిందని, ప్రేక్షకులు పెద్ద సంఖ్యలో వీక్షిస్తున్నారనే వార్తలు చక్కర్లు కొడుతున్నాయి. ఈ సినిమాకు సంబంధించిన చర్చల్లో మరో ఆసక్తికర అంశం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఇటీవల ఈ చిత్రాన్ని ఓటీటీ వేదికపై ఇతర దేశాల్లో స్ట్రీమింగ్‌కు అందుబాటులోకి తీసుకు రాగా, ఈ జాబితాలో పాకిస్థాన్ కూడా ఉండటంతో అక్కడి ప్రేక్షకుల స్పందనపై ప్రత్యేక చర్చ మొదలైంది. సాధారణంగా దేశభక్తి నేపథ్యంలో తెరకెక్కే చిత్రాల్లో భారత్-పాకిస్థాన్ అంశాలు ప్రధానంగా కనిపిస్తుంటాయి. ఈ సినిమా సిరీస్‌లో కూడా అలాంటి అంశాలు ఉన్నప్పటికీ, పాకిస్థాన్ ప్రేక్షకుల నుంచి మంచి ఆదరణ లభిస్తోందని సోషల్ మీడియాలో పోస్టులు వైరల్ అవుతున్నాయి.
అంతేకాకుండా, సినిమా చూడటానికి ఒకేసారి పెద్ద సంఖ్యలో ప్రేక్షకులు ఆసక్తి చూపడంతో భారీ ట్రాఫిక్ నమోదైందని, దీనివల్ల కొన్ని సాంకేతిక సమస్యలు తలెత్తాయనే ప్రచారం కూడా సాగుతోంది. అయితే ఈ అంశాలపై



సంబంధిత ఓటీటీ సంస్థ నుంచి ఎలాంటి అధికారిక ధృవీకరణ వెలువడలేదు. మరోవైపు, స్థానిక చిత్రాలతో పోల్చినా ఈ సినిమాపై ప్రేక్షకుల ఆసక్తి ఎక్కువగా కనిపిస్తోందని సోషల్ మీడియాలో చర్చ నడుస్తోంది. సరిహద్దులు వేరైన, మంచి కంటెంట్‌కు ప్రేక్షకుల ఆదరణ ఎక్కడైనా ఒకేలా ఉంటుందని పలువురు అభిప్రాయపడుతున్నారు. ప్రస్తుతం ఈ అంశం సినీ అభిమానుల్లో ఆసక్తికర చర్చగా మారింది.సినిమా కంటెంట్, యాక్షన్ సన్నివేశాలు, నటీనటుల ప్రదర్శనపై ప్రేక్షకులు ప్రశంసలు కురిపిస్తున్నారని సోషల్ మీడియాలో పోస్టులు కనిపిస్తున్నాయి.

# ‘పెద్ది’ ట్రైలర్‌కు కౌంట్‌డౌన్ ప్రారంభం.. స్పెషల్ అప్‌డేట్ ఇచ్చిన రామ్ చరణ్



మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ హీరోగా, యంగ్ బ్యూటీ జాన్వీ కపూర్ హీరోయిన్‌గా నటిస్తున్న భారీ పాన్ ఇండియా చిత్రం పెద్దిపై అంచనాలు రోజురోజుకీ పెరుగుతున్నాయి. దర్శకుడు బుచ్చిబాబు సన తెరకెక్కిస్తున్న ఈ స్పోర్ట్స్ డ్రామా చిత్రం ఇప్పటికే ప్రేక్షకుల్లో ప్రత్యేక ఆసక్తిని సృష్టించింది. విడుదలైన పోస్టర్లు, గ్లింప్స్, పాటలు సినిమాపై భారీ హైప్ తీసుకొచ్చాయి. ఇప్పుడు అభిమానులు అత్యంత ఆసక్తిగా ఎదురుచూస్తున్న అంశం పెద్ది ట్రైలర్. ఈ ట్రైలర్ విడుదల కోసం సినీ అభిమానులు ఎంతో ఆత్రతగా ఎదురుచూస్తున్న సమయంలో చిత్రబృందం మరో భారీ అప్డేట్ ఇచ్చింది. ఇప్పటికే ముంబైలో ట్రైలర్ లాంచ్ ఈవెంట్ నిర్వహించనున్నట్లు ప్రకటించిన మేకర్స్, తాజాగా ఈ ఈవెంట్‌కు సంబంధించిన మరిన్ని వివరాలు వెల్లడించారు. ఈ సందర్భంగా రామ్ చరణ్ స్వయంగా ఓ ప్రత్యేక గ్లింప్స్ ద్వారా అభిమానుల్లో మరింత ఉత్సాహం నింపారు. “ఇప్పటివరకు మీరు పాటలు, గ్లింప్స్ చూశారు.. ఇక ఇప్పుడు అసలు బ్లాస్ట్ చూడబోతున్నారు” అంటూ అభిమానుల్లో ఆసక్తిని పెంచేలా రామ్ చరణ్ సందేశం ఇచ్చారు. ఈ మాటలతో సోషల్ మీడియాలో పెద్ది ట్రైలర్‌పై చర్చలు మరింత పెరిగి పోయాయి. ముంబైలోని జియో వరల్డ్ డ్రైవ్ వేదికగా ఈ గ్రాండ్ ట్రైలర్ లాంచ్ ఈవెంట్ జరగనుంది. మధ్యాహ్నం 3 గంటల నుంచి కార్యక్రమం ప్రారంభం కానున్నట్లు సమాచారం. భారీ స్థాయిలో అభిమానులు, సినీ ప్రముఖులు పాల్గొనే అవకాశమున్న ఈ ఈవెంట్‌పై ఇప్పుడు ప్రత్యేక ఆసక్తి నెలకొంది.
స్పోర్ట్స్ నేపథ్యంలో తెరకెక్కుతున్న ఈ సినిమాలో రామ్ చరణ్ పాత్ర చాలా పవర్‌ఫుల్‌గా ఉండబోతుందని సినీ వర్గాల్లో టాక్ వినిపిస్తోంది. ఇప్పటికే విడుదలైన గ్లింప్స్‌లో గ్రామీణ నేపథ్యంలో కనిపించిన చరణ్ లుక్ అభిమానులను ఆకట్టుకుంది. ఇక ఈ చిత్రానికి ఆస్కార్ విజేత సంగీత దర్శకుడు ఏఆర్ రెహమాన్ సంగీతం అందిస్తున్నారు. ఆయన అందించిన పాటలకు ఇప్పటికే మంచి స్పందన లభించింది. అలాగే బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ కూడా సినిమాకు ప్రత్యేక బలంగా నిలుస్తుందని చిత్రబృందం భావిస్తోంది. భారీ బడ్జెట్‌తో రూపొందుతున్న ఈ చిత్రాన్ని వృద్ధి సినిమాస్ నిర్మిస్తోంది. పాన్ ఇండియా స్థాయిలో రూపొందుతున్న పెద్ది జూన్ 4న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది. ట్రైలర్ విడుదలతో సినిమా కనిపిస్తోంది.

# సీఎం విజయ్ నిర్ణయంపై నటుడు విశాల్ అసంతృప్తి.. ఆ మూడు డిమాండ్లు నెరవేర్చాలంటూ విజ్ఞప్తి!

తమిళనాడు నూతన ముఖ్యమంత్రి జోసెఫ్ విజయ్ తన కేబినెట్ మంత్రులకు శాఖలను కేటాయించడాన్ని స్వాగతిస్తూనే, సినిమాటోగ్రఫీ శాఖ కేటాయింపుపై ప్రముఖ నటుడు, నిర్మాత విశాల్ ఘాటు వ్యాఖ్యలు చేశారు. చలనచిత్ర సాంకేతికత మరియు సినిమాటోగ్రాఫ్ చట్టం మంత్రిగా రాజ్‌మోహన్‌ను నియమించడం పట్ల ఆయన కొంత అసంతృప్తిని వ్యక్తం చేశారు. గత 30 ఏళ్లుగా చిత్ర పరిశ్రమలో క్షేత్రస్థాయి నుంచి ఉంటూ, పరిశ్రమ కష్టసుఖాలు తెలిసిన సీఎం విజయ్ కాకుండా... సినిమా రంగంపై కనీస అవగాహన మరియు అనుభవం లేని వ్యక్తికి ఈ శాఖను కేటాయించడం పట్ల విశాల్ ఆందోళన వ్యక్తం చేశారు. ప్రస్తుతం తీవ్ర సంక్షోభంలో ఉన్న చిత్ర పరిశ్రమ, ముఖ్యంగా నిర్మాతలు తమ సమస్యలను మరియు సంస్కరణలను ఎవరికి చెప్పుకోవాలో తెలియని అయోమయంలో ఉన్నారని ఆయన పేర్కొన్నారు. ఇది ఎవరినీ తక్కువ చేసి మాట్లాడటం కాదని, కేవలం



పరిశ్రమ బాగు కోసమే తన అభిప్రాయాన్ని పంచుకు ంటు న్నానని స్పష్టం చేశారు. గత 9 ఏళ్లుగా పరిష్కారం కాని పలు కీలక డిమాండ్లను సీఎం విజయ్ దృష్టికి తీసుకెళ్తూ విశాల్ మూడు ముఖ్యమైన విజ్ఞప్తులు పంచు కున్నాడు. 1. ప్రభుత్వ టికెటింగ్ విండోను తీసుకురావాలి ప్రస్తుతం ఆన్‌లైన్ టికెట్ బుకింగ్స్ కోసం ప్రేక్షకులు అదనంగా రూ. 30 వరకు చెల్లించాల్సి వస్తోంది. ప్రభుత్వం తరఫునే ఒక అధికారిక టికెటింగ్ పోర్టల్‌ను ప్రవేశపెడితే, అది ప్రభుత్వానికి ఆదాయాన్ని తెచ్చిపెట్టడమే కాకుండా, సామాన్య ప్రేక్షకులకు కూడా భారీ ఉపశమనం కలిగిస్తుందని విశాల్ కోరారు. 2. లోకల్ బాడీ టాక్స్ (స్థానిక సంస్థల పన్ను) రద్దు చేయాలిదేశవ్యాప్తంగా “ఒకే దేశం, ఒకే పన్ను” విధానం అమలులో ఉన్నప్పటికీ, మన రాష్ట్రంలో మాత్రం సినిమా టికెట్లపై అదనంగా లోకల్ బాడీ టాక్స్ విధిస్తున్నారని విశాల్ గుర్తుచేశారు. దేశంలో రెండు రకాల పన్నులు వసూలు చేస్తున్న ఏకైక రాష్ట్రం మనదేనని, ఈ పన్నును తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. 3. చిన్న సినిమాలకు సబ్సిడీని పెంచాలిప్రస్తుతం చిన్న సినిమాలకు ఇస్తున్న సబ్సిడీ మొత్తం చాలా తక్కువగా ఉందని, దానిని మరింత పెంచి, ప్రతి ఏటా చిన్న చిత్రాల నిర్మాణానికి ప్రభుత్వం అండగా నిలవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ విజ్ఞప్తులను గత 9 ఏళ్లుగా ప్రతినిధుల ద్వారా పంపుతూనే ఉన్నాం. సినిమా రంగం నుంచి వచ్చిన మన ముఖ్యమంత్రి విజయ్ మాత్రమే ఈ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపి, చిత్ర పరిశ్రమకు ఒక కొత్త ఆశాకిరణంలా నిలవగలరని ఆశిస్తున్నాను.

# వెంకటేశ్ త్రివిక్రమ్ సినిమాలో స్పెషల్ సర్‌ప్రైజ్ .. పాత హిట్ పాటకు రీమిక్స్ ప్లాన్!

టాలీవుడ్‌లో ప్రేక్షకులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న క్రేజీ కాంబినేషన్లలో హీరో వెంకటేష్- దర్శకుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ కాంబినేషన్ కూడా ఒకటి. ఈ ఇద్దరి కలయికలో తెరకెక్కుతున్న తాజా చిత్రంపై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. కుటుంబ కథా నేపథ్యంతో రూపొందుతున్న ఈ చిత్రంలో వినోదంతో పాటు భావోద్వేగాలు, యాక్షన్ అంశాలు కూడా ప్రధాన ఆకర్షణగా ఉండనున్నట్లు సినీ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. తాజా సమాచారం ప్రకారం, ఈ సినిమాలో ప్రేక్షకులకు ప్రత్యేకమైన సర్‌ప్రైజ్ ఇవ్వడానికి చిత్రబృందం సిద్ధమవుతున్నట్లు




తెలుస్తోంది. వెంకటేశ్ గతంలో నటించిన ఓ హిట్ సినిమాలోని పాపులర్ పాటను కొత్తగా రీమిక్స్ చేసి ఈ సినిమాలో ఉపయోగించే ఆలోచనలో ఉన్నట్లు టాక్ వినిపిస్తోంది. అయితే ఏ పాటను ఎంపిక చేశారన్న విషయంపై ఇప్పటివరకు అధికారిక ప్రకటన వెలువడలేదు. సాధారణంగా త్రివిక్రమ్ తన సినిమాల్లో సంగీతం, సంభాషణలు, వినోదం విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటారు. ముఖ్యంగా పాత క్లాసిక్ అంశాలను కొత్త తరానికి తగ్గట్టుగా అందించడంలో ఆయనకు ప్రత్యేక శైలి ఉంది. దీంతో వెంకటేశ్ పాత సినిమా పాటను కొత్తగా ఎలా చూపిస్తారనే ఆసక్తి అభిమానుల్లో పెరుగుతోంది. ఇక ఈ సినిమా కేవలం కుటుంబ కథతో మాత్రమే కాకుండా పూర్తి స్థాయి వినోదాత్మక చిత్రంగా రూపొందనున్నట్లు తెలుస్తోంది. యాక్షన్ సన్నివేశాలతో పాటు ప్రేక్షకులను నవ్వించే కామెడీ ట్రాక్ కూడా కీలకంగా ఉండబోతున్నట్లు సమాచారం.

# ‘ది రాజా సాబ్’ వ్యాఖ్యలపై దుమారం.. ప్రభాస్ అభిమానులకు క్షమాపణ చెప్పిన సప్తగిరి

టాలీవుడ్‌లో సెలబ్రిటీల వ్యాఖ్యలు కొన్నిసార్లు అనుకోని వివాదాలకు దారితీస్తుంటాయి. తాజాగా ప్రముఖ హాస్యనటుడు సప్తగిరి చేసిన వ్యాఖ్యలు సోషల్ మీడియాలో పెద్ద చర్చకు దారి తీశాయి. రెబల్ స్టార్ ప్రభాస్ హీరోగా, దర్శకుడుమారుతి తెరకెక్కిస్తున్న ది రాజా సాబ్ సినిమాను ఉద్దేశించి మాట్లాడిన వ్యాఖ్యలు అభిమానుల్లో చర్చలకు కారణమయ్యాయి. తన తాజా చిత్రం పురుష ప్రమోషన్లలో భాగంగా ఇటీవల మీడియాతో మాట్లాడిన సప్తగిరి, ఈ మధ్యకాలంలో తాను చేసిన కొన్ని చిన్న బడ్జెట్ చిత్రాల గురించి ప్రస్తావించారు. ఆ




సందర్భంలో కొన్ని సినిమాల పేర్లు చెబుతూ మాట్లాడిన ఆయన, పొరపాటున ది రాజా సాబ్ పేరును కూడా అదే జాబితాలో ప్రస్తావించాడు. ఆ వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్ కావడంతో ప్రభాస్ అభిమానులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. పాన్ ఇండియా స్థాయిలో తెరకెక్కుతున్న చిత్రాన్ని చిన్న సినిమాగా ఎలా పేర్కొంటారని సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున స్పందనలు వచ్చాయి .వివాదం మరింత పెద్దది కావడంతో దర్శకుడు మారుతి స్వయంగా రంగంలోకి దిగినట్లు సమాచారం. ఆయన సప్తగిరితో మాట్లాడి విషయం తీవ్రతను వివరించినట్లు తెలుస్తోంది. అనంతరం తన వ్యాఖ్యలపై స్పందించిన సప్తగిరి, అది పూర్తిగా అనుకోకుండా జరిగిన పొరపాటు మాత్రమేనని స్పష్టం చేశారు. తాజా ఇంటర్వ్యూలో సాబ్ పేరు వచ్చేసింది.

Printed by SREE SESHA SAI ENTERPRISES Published by KANDADI MAHENDER REDDY on behalf of KANDADI MAHENDER REDDY, printed at MEDCHAL MALKAJGIRI and published at Flat no.101, Ushodaya Towers, IDA Jeedimetla, Quthbullapur editor KANDADI MAHENDER REDDY, RNI NO ; TGTEL/25/A0880, CONTACT : 94906 17666, 9490617567